7-7Pg1exHMNWJQE.qxdo/p:7-7Pg1exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
7-7-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 156 పేజీలు: 12 వెల: 6.50

బుద్ధుని బోధనలతోనే సన్మార్గం: దలైలామా

హాత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు 5లో



## బర్మింగ్‌హామ్‌లో భారత్ రికార్డు విక్టరీ

### 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్ జట్టు ఓటమి

**బర్మింగ్‌హామ్, జూలై 6:** బర్మింగ్‌హమ్‌లో భారత జట్టు రికార్డు సృష్టించింది. బజ్ బాల్ ఆటతో ప్రత్యర్థుల భరతం పట్టే ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (269, 161) విధ్వంసక బ్యాటింగ్‌కు.. ఆకాశ్ దీప్(6/99) అద్భుత బౌలింగ్ తోడవ్వగా చరిత్రలో నిలిపోయే విక్టరీ సాధించింది. ఆల్‌రౌండ్ షోతో ఆతిథ్య జట్టును వణికించిన టీమిండియా రెండో ఇన్నింగ్స్‌లో స్టోక్స్ బృందంపై 336 పరుగులతో చిరస్మరణీయ విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శుభ్‌మన్‌గిల్ నిలిచాడు. ఐదు టెస్టుల అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో బోణీ కొట్టింది. లీడ్స్‌లో అనూహ్య ఓటమినుంచి తేరుకున్న భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో దెబ్బతిన్న సింహంలా >>2


# త్వరలో నిరుద్యోగ భృతి

20 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం

డిసెంబరుకు పోలవరం డయాఫ్రంవాల్ పూర్తి

మెగా డిఎస్సీకింద 16,500 ఉద్యోగాలు: సిఎం చంద్రబాబు

## నెలకు రూ. 3 వేలు చెల్లింపు!



**విజయవాడ,జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్దానం మేరకు నిరుద్యోగులకు నెలవారి భృతిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి పూర్వరంగం సిద్ధమైందన్నారు. మార్గదర్శకాలు, నిబంధనలను రూపొందించామన్నారు. నిరుద్యోగ భృతికి దరఖాస్తు పెట్టిన వారికి అర్హతలను అనుసరించి ఎంపిక చేస్తామన్నారు. తన వ్యక్తిగత కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాలు, నిరుద్యోగ భృతి తదితర అంశాలపై జరిగిన సమావేశంలో సిఎం చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మరో 20లక్షల ఉద్యోగాలను కల్పిస్తామనే వాగ్దానం దిశలో ఇప్పటికే దగ్గరదగ్గర అయిదు లక్షల మంది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చామని సిఎం చంద్రబాబుఅన్నారు. ఉద్యోగాలు లభించేంత వరకు నిరుద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతికి శ్రీకారం చుడతామని ప్రకటించారు యువతకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం. మెగా డిఎస్సీ కింద 16,500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. కొంత మంది మెగా డిఎస్సీకి అనేక అడ్డంకులు సృష్టించారు. నెలలోగా ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. నిరుద్యోగ భృతి ఇచ్చి కుటుంబ పెద్దగా అండగా ఉంటాను.

2029 నాటికి పేదరికం లేని సమాజం చూడాలనేదే నా లక్ష్యం. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత మళ్లీ దేవుడు నాకే ఇచ్చాడు. 2027 నాటికి పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. డిసెంబర్ నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. పేదలను ఆదుకునేందుకు పేదల సేవల పి4 కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు, పింఛన్లు సరిగా ఇవ్వలేదని ఇంకా వ్యవస్థలన్నీ పడకేశాయని ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని >>2

## లోక్ అదాలత్‌కు భారీ స్పందన

### రాష్ట్రవ్యాప్తంగా 78,168 కేసుల పరిష్కారం

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు భారీ స్పందన లభించింది. శనివారం ఒక్క రోజే 78,168 పైగా కేసులు పరిష్కారమయ్యాయి. రూ.65 కోట్ల పరిహారం చెల్లింపునకు అవార్డులు జారీ చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరీ, హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఆర్.రఘునందనరావు మార్గదర్శకాల్లో రాష్ట్రంలోని దిగువ న్యాయస్థానాల్లో శనివారం 411 లోక్ అదాలత్ బెంచిలు నిర్వహించారు. హైకోర్టు ప్రాంగణంలో ఎపి హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొన్నారు. 135 కేసులను పరిష్కరించారు.



ఆదివారం రియోడిజెనీరోలో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ లూలా సిల్వాతో భేటీ అయిన ప్రధాని మోడీ

## సరిహద్దు ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

- 'బ్రిక్స్' సదస్సులో ప్రధాని మోడీ పిలుపు
- అంతర్జాతీయ సంస్థల్లో సుపరిపాలన సంస్కరణలు అవశ్యం
- ప్రపంచ వేదికల్లో గ్లోబల్ సౌత్‌కు తగ్గుతున్న ప్రాధాన్యం

**రియోడిజెనీరో, జులై 6:** ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అత్యధిక వాటాను అందిస్తున్న దేశాలను నిర్ణయాత్మక వేదికల్లోప్రాధ్యాత కనిపించడంలేదని, గ్లోబల్ సౌత్ అనేది ఇపుడు ద్వంద్వప్రమాణాలతో సతమతం అయిపోతున్నదని ప్రధానిమోడీ అన్నారు. ఆదివారం బ్రిక్స్ సమావేశాల ప్రారంభ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇలాంటి అంతర్జాతీయ సంస్థలు, వేదికలకు అత్యవసరంగా సంస్కరణలు రావాలని, వాటిలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికూడా ఉన్నదని ప్రధాని పేర్కొన్నారు. మానవాళిలోని మూడింటరెండొంతుల దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో సరైన భాగస్వామ్యంలేదని, 20వ శతాబ్దంలో స్థాపించిన సంస్థల్లోకూడా ప్రాతినిధ్యం లేదన్నారు. ఈసంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాధాన్యం లేదని అన్నారు. ఈ సంస్థలు ఇపుడు సిమ్‌కార్డుతో మొబైల్‌ఫోన్ ఉన్నప్పటికీ నెట్‌వర్క్‌లేని వ్యవస్థగా తయారయ్యాయని చమత్కరించారు.
బ్రెజిల్‌లోని రియోడీజెనీరోలో ప్రారంభం అయిన 17వ బ్రిక్స్ సమావేశాల్లో ప్రధాని లాంఛనంగా ఇతర దేశాల నేతలతో గ్రూప్‌ఫోటో దిగారు. నగరంలోని మ్యూజియం ఆఫ్ మోడర్న్ ఆర్ట్ ఆడిటోరియంలో ఈసదస్సును ప్రారంభించారు. తొలిరోజు సమావేశంలో బ్రిక్స్ దేశాల నాయకులు పరస్పరం సహకరించుకుంటూ వృద్ధికి బాసటగా నిలవాలన్న భావన వ్యక్తంచేసారు. బ్రిక్స్ వేదికగా మోడీ మాట్లాడుతూ భారత్ శాంతి, సోదరసమానత్వానికి కట్టుబడి ఉదందన్నారు. శాంతి, >>2

## మామిడి కొనుగోళ్లు భేష్

ఇప్పటిదాకా 3.08 లక్షల మె.ట కొనుగోలు 2లో



ఆదివారం మంత్రి సవితకు వినతిపత్రం సమర్పిస్తున్న మరుపిళ్ల తిరుమలేష్ తదితరులు

## బిసిడిలుగా 'నగరాలు'

### వారికి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయిస్తాం: మంత్రి సవిత

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 'నగరాలు' సామాజిక వర్గీయులను బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులతో కలిసి టిడిపి బిసి నగరాల సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజే >>2

## సిబిఐ వలలో రైల్వే అవినీతి చేపలు

### ఎడిఇఎన్, ట్రాక్‌మన్ అరెస్టు

**గుంతకల్లు రైల్వే, జులై 6,ప్రభాతవార్త:** కేంద్ర అవినీతి నిరోధక సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వలలో రైల్వేకు చెందిన మరో రెండు అవినీతి చేపలు పడ్డాయి. నార్థన్ రైల్వే జోన్, మొరాదాబాద్ డివిజన్ పరిధిలోని చందౌసీ రైల్వే జంక్షన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సహాయ ఇంజనీర్, మరో టాక్రమెన్‌లు పట్టుబడినట్లు సిబిఐ వర్గాలు తెలిపాయి. రైల్వేకు పనులు చేసే ఓ ప్రైవేటు గుత్తేదారు రైలు మార్గం ఫిట్టింగ్ పనులను పూర్తిచేసినందుకుగాను తనకు రైల్వే నుంచి రావాల్సిన రూ.17,57,605ల బిల్లు ఏడాదిన్నర కాలంగా పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లు మంజూరు చేయాలంటే 2శాతం చొప్పున రూ.34వేలు కమీషన్ చెల్లించాలని సదరు సహాయ ఇంజనీర్ డిమాండ్ చేయడంతో సదరు గుత్తేదారుడు సిబిఐని ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన సిబిఐ >>2



ఆదివారం శ్రీశైలం డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజినీర్ కన్నయ్యనాయుడు తదితరులు

## శ్రీశైలం క్రస్ట్ గేట్లు మార్చడం అవసరం

### డ్యాంను సందర్శించిన విశ్రాంత చీఫ్ ఇంజినీరు కన్నయ్య నాయుడు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై 6,ప్రభాతవార్త:** శ్రీశైలం రిజర్వాయర్‌ను ఆదివారంనాడు క్రస్ట్‌గేట్ల నిపుణులు, విశ్రాంత చీఫ్ ఇంజినీరు కన్నయ్యనాయుడు క్షేత్రస్థాయిలోపరిశీలించారు. వీరివెంట డ్యాం ఎస్ఇ శ్రీరామచంద్రమూర్తి, డ్యాం ఇంజనీర్లు ఉన్నారు. ఈక్రమంలోనే శ్రీశైలం డ్యాంకు వరద నీటి వేగం పెరుగుతుండడంతో విశ్రాంత చీఫ్ ఇంజనీరు కన్నయ్యనాయుడు డ్యాం ఇంజనీర్లను వెంటబెట్టుకోని డ్యాంకు ఉన్న క్రస్ట్‌గేట్ల పనీతీరు, నీటి వేగం, గేటు ద్వారా లీకేజి అవుతున్న నీటి పరిస్థితి తదితర అంశాలపై సమీక్షించారు. నలు చెరుగుల పరిశీలన అనంతరం ఎగువ >>2

## బిసిల ఐక్యతతోనే సుపరిపాలన

### తిరుపతి జిల్లా వ్యాప్తంగా బిసి భవన నిర్మాణాలకు శ్రీకారం

### బిసి ఆత్మగౌరవ భరోసా సభలో మంత్రులు



ఆదివారం తిరుపతిలో జరిగిన సభలో పాల్గొన్న మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత తదితరులు

**తిరుపతి కలెక్టరేట్, జూలై 6 ప్రభాతవార్త:** బిసిల ఐక్యతతోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని, గత ప్రభుత్వం హయంలో బిసిలకు అన్యాయం జరిగిందని, గత మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు విరుచుకుపడ్డారు. తిరుపతి ఇందిరా మైదానంలో ఆదివారం బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో బిసి ఆత్మగౌరవ సభ విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సబిత, బిసి జాతీయ, రాష్ట్ర నేతలు, అన్ని కుల సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. మొదటగా ర్యాలీగా జ్యోతి రావు పూలే విగ్రహం నుంచి ఇందిరా మైదానం వరకు జరిగింది.
అనంతరం సభను ఉద్దేశించి బిసి జాతీయ నేతలు ఆల్మెన్ రాజు, రాష్ట్ర అధ్యక్షులు శంకరరావు, జిల్లా అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్, అధికార ప్రతినిధి ఆవుల పాటి బుజ్జిబాబు, కళాకారుల బృంద ప్రతినిధి యాదగిరి, క్రాంతి వారి అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో బిసిలు పడుతున్న కష్టనష్టాలను మంత్రుల దృష్టికితీసుకెళ్లారు. మంత్రులు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం ప్రధానంగా పిఎం మోడీ, సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. టిడిపి అంటేనే బిసిల పార్టీ అని, >>2

## బెజవాడ గుణదలలో భారీ చోరీ

### చెడ్డీ గ్యాంగ్‌గా అనుమానిస్తున్న పోలీసులు

**విజయవాడ క్రైం,జులై 6,ప్రభాతవార్త:** విజయవాడ లోని గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ భారీ చోరీ జరిగింది. అయితే సిసి కెమేరాలను విశ్లేషించిన పోలీసులు ముగ్గురు ఆగంతకులు మంకీ క్యాప్‌లు ధరించి ఈ చోరీకి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. రైల్వే ట్రాప్ సమీపంలోని విల్లాలో శుక్రవారం అర్థరాత్రి దాటిన తర్వాత బాత్రూం కిటికీ అద్దాలు తీసి లోపలికి ప్రవేశించిన దుండగులు ఇంటి యజమానులు గాఢ నిద్రలో ఉండగా ఇంటి 209 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.20వేల నగదును చోరీ చేశారు. గుణదల స్టార్ విల్లాలో జరిగిన ఈ విల్లాలో సురేష్‌కుమార్ అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. >>2

## రొట్టెల పండుగకు భక్తుల రద్దీ

### 2 లక్షల మందికి పైగా రాక

### ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు

**నెల్లూరు, జూలై 6, ప్రభాతవార్త :** నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు రెండు లక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు >>2

## సోషల్ మీడియా కేసులపై 'సుప్రీం' గీత దాటొద్దు




### మేజిస్ట్రేట్‌లకు హైకోర్టు రిజిస్ట్రార్ ఆదేశాలు

**విజయవాడ, జులై6,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యలకు సంబంధించిన కేసులలో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టంచేసింది. ఈ మేరకు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులకు రిమాండ్ విధించే సమయంలో అర్నేషకుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో సుప్రీంకోర్టు మార్గ >>2

>>



ఆదివారం న్యూఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న బిజెపి అధ్యక్షుడు నడ్డా

# మామిడి కొనుగోళ్లు భేష్

**విజయవాడ,, జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** తోతాపురి మామిడి రైతుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో ఇప్పటి వరకూ 3,08,261 మెట్రిక్ టన్నులమేర తోతాపురి మామిడిని ట్రేడర్లు, ప్రాసెసింగ్ యూనిట్లు రైతుల నుంచి కొనుగోలు చేశాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమలు తమ సామర్ధ్యం మేరకు మామిడిని కొనుగోలు చేస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాలో 45 వేల మెట్రిక్ టన్నులు, అన్నమయ్య జిల్లాలో 16,400 మెట్రిక్ టన్నుల మేర మామిడి కొనుగోళ్లు జరిగాయి. ర్యాంపులు, మండీల ద్వారా మరో 81 వేల మెట్రిక్ టన్నుల మామిడి ఇతర రాష్ట్రాలకు విక్రయించారు. మొత్తం 50,922 మంది రైతుల నుంచి మామిడి కొనుగోళ్లు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. మూడు జిల్లా కలెక్టరేట్లలోనూ కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ మామిడి కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. రోజువారీగా మామిడి రైతుల నుంచి ఏ మేర కొనుగోళ్లు జరిగాయనే అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. మొత్తంగా ఈ సీజన్ లో 3,75,000 మెట్రిక్ టన్నుల మేర దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇటీవలే కుప్పంలో మామిడి రైతులు, పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులుతో సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు, పల్ప్ పరిశ్రమల యాజమాన్యాలకు దిశా నిర్దేశం చేశారు. రైతుల నుంచి యూనిట్ సామర్ధం మేరకు మామిడి కాయలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. రైతులకు అదనంగా కేజీకి రూ.4 రూపాయల మద్దతు ధరను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటోంది. ప్రాసెసింగ్ యూనిట్లు, ట్రేడర్లు కేజీకి రూ.8 చెల్లించి కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మొత్తంగా రైతులకు కేజీ మామిడికి రూ.12 ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పల్ప్ పరిశ్రమల వద్ద గత ఏడాది మిగిలి పోయిన ఉత్పత్తిని విక్రయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పార్లే ఆగ్రో, కోకోకోలా, పెప్సీ తదితర సంస్థలు రైతుల నుంచి మామిడిని కొనుగోలు చేసేలా ప్రభుత్వంఆదేశించింది. అలాగే మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకంద్వారా మామిడి రైతును ఆదుకునేందుకు వీలుగా కేంద్రం రూ.130 కోట్లను విడుదల చేయాలని గతంలోనే సిఎం చంద్రబాబు లేఖ రాశారు.

# త్వరలో నిరుద్యోగ భృతి

>> అన్నట్లుగానే విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా వెళ్తున్నామని నెలకు రూ.2,750 కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికామని సూపర్ సిక్స్ పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని సిఎం తెలిపారు.రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధిపైన దృష్టి పెట్టామన్నారు.ఈ రంగంలో ప్రత్యేక పాలసీని అమలు చేస్తున్నామన్నారు. త్వరలో సమావేశ నిర్వహిస్తామని పర్యాటక ప్రాంతాలను ప్రపంచస్థాయిలో తీర్చిదిద్దుతామని అన్నారు. పర్యాటక రంగంలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో జీరో పావర్టీ, మెరుగైన జీవన ప్రమాణాలుండాలని అన్నారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు ప్రస్తుతం 510 సేవలు అందిస్తున్నామని రాబోయే రోజుల్లో 100 శాతం సేవలు అందిస్తామని సిఎం వెల్లడించారు.

**పేదలను చులకనగా చూస్తే అంతే**

తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు జమ చేస్తున్నామని ఇంక ఆగస్టు 15 నుంచి ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలు చేస్తామని సిఎం చంద్రబాబు వెల్లడించారు. యోగాంధ్రలో 2 గిన్నిస్ రికార్డులు, 21 వరల్డ్ బుక్ రికార్డులు వచ్చాయని అన్నారు. పేదలకు పింఛన్లు సేవాభావంతో అందజేయడం ముఖ్యమని అలాంటి పేదలను చులకనగా చూస్తే వదిలిపెట్టనని ఆశీర్వదిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ ముసుగులో ప్రజాధనం దుర్వినియోగం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్, గంజాయి అమ్మితే వారిపై తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిఎంహెచ్చరించారు.

పేద ప్రజల బాగుకు మార్గదర్శి, బంగారు కుటుంబం నినాదంతో సిఎం చంద్రబాబు పి4 విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. ఎన్నికల హామీ అయిన పేదరిక నిర్మూలన లక్ష్యంలో భాగంగా ఈ ఏడాది ఉగాది రోజున లాంఛనంగా ప్రారంభించామన్నారు.. ప్రభుత్వం, ప్రవేటు, ప్రజల భాగస్వామ్యమైన సమాజంలోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలనే ఈ పీ 4 కార్యక్రమం ముఖ్యోద్దేశం. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 మంది అట్టడుగున ఉన్న 20 మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుంచి పైకి తీసుకురావాలనేది ఈ పథకం ఆశయంగా సిఎం చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర ప్రగతిలో ప్రజల భాగస్వామ్యం సైతం ఉంటే అద్భుత ఫలితాలు సాధించవచ్చునేది ఈ ఆలోచన అన్నారు.రాష్ట్రంలోని స్థితిమంతులు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన ధనవంతులు కలిసి తమ గ్రామంలో పేద కుటుంబాలకు ఎలా ఉపయోగపడవచ్చో అనేదే పి4 విధానంలో కీలక సూత్రమన్నారు.స్థానిక అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం, సొంత గ్రామానికి మేలు చేయాలన్న స్ఫూర్తి రగిలించేందుకు ప్రభుత్వం వారధిలా పనిచేస్తోంది. అట్టడుగున ఉన్న ప్రజలకు సంపన్న కుటుంబాలు సాయం అందించడమే లక్ష్యంగా పి4 కార్యక్రమం సాగుతోంది. లబ్ధి పొందేవారిని బంగారు కుటుంబం, సాయం చేసే వారిని మార్గదర్శిగా పిలుస్తున్నారు. పి4కి, ప్రభుత్వ పథకాల అమలుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. రాజధానిలో ఏ ప్రాజెక్టు ఆలస్యం కాకూడదని వీలైనన్ని ఉద్దేశంతో కొత్త ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశలో అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు.అమరావతిలో వివిధ నిర్మాణ పనులు సరిగా చేయని సంస్థలకు నోటీసులిచ్చి వివరణ తీసుకోవాలన్నారు. గడువులోగా నిర్మాణాలు పూర్తిచేసేలా నిర్దేశించాలని తెలిపారు. డిసెంబరు 2027 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీ సర్వే 2.0 పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భూ వివరాలు దృశ్యరూపంలో కనిపించేలా ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. రాబోయే తరాలు రెవెన్యూ ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. శ్మశాన వాటికల నిర్మాణానికి రూ.137 కోట్ల విడుదలకు సిఎం ఆమోదం తెలిపారన్నారు. ప్రతీ పేదవాడికి నివాసయోగ్యమైన ఇళ్లు ఉండేలా చర్యలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. అభివృద్ధి,సంక్షేమం అనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆ దిశలోనే తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయి నుంచి అమలు చేస్తుందన్నారు.



ఆదివారం మొహారం సందర్భంగా హైదరాబాద్‌లో ముస్లిం సోదరుల 'మాతం' దృశ్యం

# బిసిడిలుగా 'నగరాలు'

>> యాలని జిఒ ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం విజయనగరం, శ్రీకాకుళం, విశాఖతో పాటు కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. మిగిలిన జిల్లాలో బిసిడి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా నగరాలకు బిసిడిల కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవితను వారు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ పై అధికారులతో మాట్లాడతానన్నారు. జీవో ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలందరినీ బిసిడిలుగా గుర్తించి, కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ ప్రతినిధులు కుమార్ నాయుడు, నల్లాని గిరిధర్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలు

## సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా సాగుకు సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కోరారు. సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి. రాష్ట్రంలో సిబా ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలి అని కేంద్ర వ్యవసాయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ ఛౌహాన్ , కేంద్ర, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు వేర్వేరుగా లేఖలు రాశారు. చెన్నైలో ఈ సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది. దేశంలోనే ఆక్వా సాగుకు ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఉన్నా, రాష్ట్రంలో పరిశోధన కేంద్రం లేదు. సాంకేతిక నిపుణులు లేరు. వ్యాధుల నిర్ధారణకు ఆధునిక వసతుల్లేవు. ఉప్పునీటి ఆక్వా సాగులో కొత్త ఆవిష్కరణలకు ఆస్కారం లేకుండా పోయింది. ఈ నడులో తాజాగా ఆక్వా పరిశ్రమ వ్యాధుల బారినపడి ఎలా నష్టపోతోందో, ఇక్కడ పరిశోధన కేంద్రం లేని వైనంపై కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్రానికి సీఎం లేఖలు రాశారు. వాటిలోని ప్రధానాంశాలుఇలా ఉన్నాయి. దేశ ఆక్వా ఉత్పత్తుల్లో వాటా 75% 2.30 లక్షల హెక్టార్లలో ఆక్వా సాగవుతోంది. రొయ్యల సాగుకు ఏపీ కేంద్రంగా ఉంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు స్థూలవిలువ జోడింపులో ఆక్వారంగం కీలకం. ఈ రంగంలో వేల మంది చిన్న, సన్నకారు రైతులు భాగస్వాములు. రొయ్యలకు వచ్చే వ్యాధులనివారణకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొనాలి. ఫీడ్ అభివృద్ధి , పర్యావరణ సుస్థిరత జన్యు ఆధారిత రొయ్య రకాల అభివృద్ధిపై దృష్టి సారించాలి. రాష్ట్రంలో రొయ్యలకు వైట్‌స్పాట్ సిండ్రోమ్ వైరస్, ఈహెచ్‌పీ , వైట్ గట్ లాంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. వీటివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో కేంద్రీయ మత్స్య పరిశోధన సంస్థలు ఏవీ లేవు అని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూర్ ఐకార్ గుర్తింపు ఉన్న నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. ఆ సంస్థ ప్రాంతీయ కార్యాలయం ఏపీలో ఏర్పాటుచేయాలి. అలా చేస్తే జన్యు ఆధారిత మత్స్య రకాలు అభివృద్ధి చేయడం వల్ల ఆర్థికంగా ఎంతో తోడ్పాటు లభిస్తుంది. ఈ కార్యాలయం ఏర్పాటుచేస్తే జన్యు స్వచ్ఛతను పర్యవేక్షించడంతోపాటు నాణ్యమైన బ్రూడ్‌స్టాక్ నిర్వహణ సాధ్యమవుతుంది అని సీఎం పేర్కొన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డును 2006లో ఏర్పాటుచేసిన దేశంలోనే మత్స్య అభివృద్ధి కార్యకలాపాలకు అవకాశం కల్పించారు. ఈ బోర్డును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్‌లో ఏర్పాటుచేశారు. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయినా ఆక్వా మత్స్య ఉత్పత్తులో ఆంధ్రప్రదేశ్‌దే కీలక వాటా. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఉన్న మత్స్య అభివృద్ధి బోర్డును అమరావతికి తరలించాలి అని కేంద్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి రాజీవ్‌రంజన్ సింగ్‌కు రాసిన లేఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# ఎఐతో పటిష్టంగా 'స్మోస్'

## ఆరు నగరాల్లో దోమల నిఘా వ్యవస్థ పైలట్ ప్రాజెక్టు అమలు

**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ కోసం డీప్ టెక్నాలజీని ఉపయోగించి స్మార్ట్ దోమల నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది.కృత్రిమ మేధస్సు శక్తితో పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మోస్)ను రాష్ట్రంలోని ఆరు ప్రధాన మునిసిపల్ కార్పొరేషన్లలో 66 ప్రాంతాల్లో పైలట్ ప్రాతిపదికన ప్రారంభించబడుతుంది.మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్‌లు ఓ సంయుక్త సమాచార పత్రంలో ఈ విషయం వెల్లడించారు.స్మోస్ ప్రధానంగా దోమల బెడదను అరికట్టడంద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకు సంబంధించి పురపాలక సిబ్బంది పని భారాన్ని తగ్గించడానికి,పట్టణ స్థానిక సంస్థల వ్యయాలను కూడా తగ్గించేందుకు దోహదపడుతుంది. డ్రోన్లు, సెన్సార్లు, హీట్ మ్యాప్స్,ట్రాప్స్ వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ) సాధనాల సహాయంతో ఈ కార్యక్రమం మరింత సమర్థవంతంగా పర్యవేక్షించబడుతుంది.గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్‌లో 16 ప్రాంతాల్లోను, కాకినాడలో 4, రాజమహేంద్రవరంలో 5, విజయవాడలో 28, నెల్లూరులో 7, కర్నూలులో 6 ప్రాంతాల్లో ఈ పైలట్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభించ బడుతుంది.మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఆశాఖ డైరెక్టర్ పి. సంపత్ కుమార్ దీని సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఇటీవల ఒక ప్రైవేట్ ఏజెన్సీ అభివృద్ధి చేసిన ఎఐ శక్తితో ఉన్న స్మోస్ గురించి అధ్యయనం చేశారు.పైలట్ ప్రాజెక్ట్ భాగంగా ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల్లో ప్రధానంగా దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎఐ శక్తితో కూడిన స్మార్ట్ దోమ సెన్సార్లు ఏర్పాటు చేయబడతాయి.ఈ స్మార్ట్ సెన్సార్లు దోమల జాతులు,వాటి లింగం, సాంద్రత, ఉష్ణోగ్రత మరియు తేమను గుర్తించగలవు. ప్రస్తుతం తక్కువ ప్రభావం చూపుతున్న బ్లైండ్ స్ప్రేయింగ్ ప్రక్రియకు బదులుగా దోమల సమర్థవంతమైన నియంత్రణ కోసం డేటా ఆధారిత విధానం అనుసరించబడుతుంది.

## సుపరిపాలన

>> గత ప్రభుత్వ హయాంలో బిసిలు పడరాని కష్టాలు పడ్డారని బాధపడ్డారు. బిసిలకు రావాల్సిన అన్ని వసతులను, సౌకర్యాలను, రిజర్వేషన్లు, రక్షణ, కులగణన, రుణ సదుపాయాలను సులభతరం చేసి బిసిలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరం కృషి జరుగుతుందని తెలిపారు. ఐక్యమత్యంతో బిసిలు ఉండాలని పిలుపునిచ్చారు.

## అవినీతి చేపలు

>> బృందం ఈ నెల 4న కేసు నమోదు చేసుకుని ఎడిఇఎన్, అతని సహాయకుడు ట్రాక్‌మెన్‌లకు సదరు గుత్తేదారుడు రూ.34వేలు లంచాన్ని ఇస్తున్న సమయంలో రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులో తీసుకుని అరెస్టు చేసి ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్ సిబిఐ 1వ కోర్టు, సిబిఐ ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా న్యాయమూర్తి రెండు వారాల పాటు రిమాండ్‌కు ఆదేశించారు.

# భారత్ రికార్డు విక్టరీ

>> గర్జించింది. తొలి రెండురోజులు నాలుగోరోజు ఆధిపత్యం చెలాయించిన భారత్ ఆఖరి రోజు ఇంగ్లండ్‌ను ఓటమి రుచి చూపించింది. తొలి ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ (269) ద్విశతకంతో చెలరేగి భారీ స్కోర్ అందిస్తే సిరాజ్ ఆరు వికెట్లతో బెన్ స్టోక్స్ సేనను దెబ్బకొట్టాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లోనూ సారథి గిల్ సెంచరీతో విజృంభించగా 161), రవీంద్ర జడేజా(69), రిషభ్ పంత్ (65) బ్యాటింగ్ మెరుపులతో ఆతిథ్య జట్టుకు 608 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిడియా. భారత్ నిర్దేశించిన కష్టసాధ్యమైన ఛేదనలో ఆకాశ్ దీప్, సిరాజ్ ధాటికి నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో ఇంగ్లండ్ 72కే మూడు కీలక వికెట్లు కోల్పోయింది. వాన కారణంగా ఐదోరోజు ఆట ఆలస్యంగా ప్రారంభమైనా ఇంగ్లండ్‌కు ఓటమి తప్పలేదు. ఓలీ పోప్(24)ను క్లీన్‌బౌల్డ్ చేసిన ఆకాశ్ దీప్ (458) వికెట్ల వేటకు తెరతీశాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఊహకందని బంతితో హ్యారీ బ్రూక్(23)ను ఎల్బీగా వెనక్కిపంపి టీమిండియాను గెలుపు వాకిటనిలిపాడు. అయితే కెప్టెన్ బెన్ స్టోక్స్(35), జేమీ స్మిత్ (88)లు డిఫెన్స్ ఆడుతూ విసిగించారు. ఈ జోడీని విడదీసేందుకు గిల్ ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరకు వాషింగ్టన్ సుందర్ బ్రేకిచ్చాడు. లంచ్‌కు ముందు ఓవర్లో స్టోక్స్ ఎల్బీగా ఔటయ్యాడు. భోజన విరామం తర్వాత కూడా స్మిత్ పట్టుదలగా ఆడాడు. క్రిస్ ఓక్స్(7)ను ప్రసిధ్ ఔట్ చేసి ఏడో వికెట్ అందించాడు. ఆకాశ్ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు బాదిన స్మిత్.. హ్యాట్రిక్ సిక్సర్ కొట్టే క్రమంలో డీప్ స్క్వేర్ లెగ్‌లో సుందర్ చేతికి చిక్కాడు. అయితే.. బ్రాండన్ కార్స్(38), షోయబ్ బషీర్(12)లు పెద్దషాట్లు ఆడడంతో చివరి రెండువికెట్లు తీసేందుకు శ్రమపడాల్సి వచ్చింది. చివరి వికెట్‌కూడా ఆకాశ్‌కే దక్కడంతో భారత్ 336 పరుగుల తేడాతో విజయం సాధించింది.

## మార్చడం అవసరం

>> నుండి వచ్చిచేరుతున్న నీటి చేరికలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.క్రస్ట్‌గేటు ద్వారా నీటి లికేజీపై ఎటువంటి అపాయం లేదని, రానున్న రోజుల్లో జలాశయంకు ఉన్న క్రస్ట్‌గేట్ల మార్పు జరిగితే బాగుటుందని తెలిపారు. జలాశయంపై ప్రభుత ్వం చొరవచూపిస్తూ అవసరమైనంత మేరకు మరమత్తు పనులుకు సంబంధించి నిధులు కేటాయించి పనులను వేగవంతపరచాలని చెప్పారు. అదే విధంగా డ్యాంకు ముందు బాగాన ఉన్న ప్లంజుపూల్ గుంతపై ఇప్పటికే పలు అధ్యయనాలు జరిగాయి కాబట్టి దానికి సంబంధించి ప్రస్తుతానికి ఇబ్బంది ఏమి ఉండదని అన్నారు. జలాశయంకు చెప్పట్టాల్సిన మరమత్తు పనులు,భద్రతపై ఇంజనీర్లు,ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రొట్టెల పండుగకు భక్తుల రద్దీ



రొట్టెలు మార్చుకుంటున్న భక్తులు

>> తీరిన వారు రొట్టెలను వదలడం, కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

**పటిష్ట బందోబస్తు**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు.

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్**

దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్‌ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ**

స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలు అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం**

రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 30 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు.

**ప్రత్యేకంగా మీడియా పాయింట్**

రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్‌ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ కేంద్రం నుంచి తమ విధులు నిర్వహిస్తూ రొట్టెల పండుగ విశేషాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు. మీడియా వారికి ప్రత్యేకంగా అల్పాహారం, భోజన సౌకర్యాలు కల్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
ద్వాదశి రా.11.08
అనూరాధ రా.1.10
వర్జ్యం ఉ.7.15-ఉ.8.59
దు.ము.12.39-1.31, ము.3.06-4.08
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృషభం :** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**మిథునం:** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**సింహం:** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవసరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**తుల :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**మకరం:** జీవిత భాగస్వాం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

>> భద్రత, ప్రపంచ సుపరిపాలన, సంస్కరణలు ప్రధానాంశాలుగా బ్రిక్స్ సదస్సును ఈ సారి నిర్వహిస్తున్నారు. అద్భుత భవిష్యత్తుకు కీలక పునాదులు, భద్రత, సుపరిపాలన, సుస్థిర శాంతిసౌభ్రాతృత్వమేనని మోడీ పునరుద్ఘాటించారు. ప్రపంచాన్ని ఇపుడు ఉగ్రవాదం సవాల్‌చేస్తోందని, మానవాళికి పెనుముప్పుగా మారిందన్నారు. భారత్‌లో ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడే ఇందుకు నిదర్శనమని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి యావత్తు మానవాళిని కలవరపరిచిందన్నారు. ఉగ్రవాదులపై ఆంక్షలు ప్రకటించడానికి వెనుకాడకూడదని, ఉగ్రసాయం అందిస్తున్న దేశాలనుసైతం ఆంక్షల చట్రంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బాధితులు, ఉగ్రవాదమద్దతుదారులను ఒకే త్రాసులో చూడకూడదని అన్నారు. తమ వ్యక్తిగత, రాజకీయ లబ్ధికోసం మౌనంగా అభిప్రాయం చెప్పి ఉగ్రవాదులు, ఉగ్రవాదానికి మద్దతివ్వడం ఎంతమాత్రం ఉపేక్షించే అంశం కాదన్నారు. అంతర్జాతీయ సుపరిపాలన సంస్కరణలు, సరిహద్దు ఉగ్రవాదం నిర్మూలన వంటి కీలక అంశాలతో నడిచింది. ప్రత్యేకించి ప్రపంచస్థాయి సంస్థల్లో గ్లోబల్‌సౌత్‌కు ప్రాతినిధ్యం పెరగాల్సిందేనని అభిప్రాయపడ్డారు.

# బెజవాడ గుణదలలో భారీ చోరీ

>> శనివారం ఉదయం నిద్ర లేచి చూడగా అలమారా తెరిచి ఉండి,నగల బాక్సులు నేలపై పడి ఉన్నాయి. అందులో ఉండాల్సిన బంగారం కనిపించలేదు. బాత్‌రూంలోని కిటికీ అద్దాలు తొలగించి ఉండటంతో నగలు చోరీకి గురైనట్లు గుర్తించి గుణదల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు నేరం జరిగిన పద్ధతిని బట్టి అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పని అయి ఉంటుందని అనుమానించారు. విల్లాకు సమీపం లోని మరో విల్లాలో కిటికీ ఇనుప మెష్ విరగకొట్టి ఉండటాన్ని గమనించిన పోలీసులు ఆ ఇంటిలో చోరీ జరగ్గపోవడంతో అక్కడ కూడ నేరం చేసేందుకు ప్రయత్నించి ఉంటారని,కుదరక వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. స్థానికంగా ఉన్న సిసి కెమేరాలను పోలీసులు పరిశీలించారు. ముగ్గురు దుండగులు మంకీ క్యాప్‌లను ధరించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. తెల్లవారుజామున 4 గంల సమయంలో బయటకు వెళ్లిపోయినట్లు సిసి కెమేరాల్లో రికార్డు అయ్యింది. ఈ తరహా నేరాలకు పాల్పడేది చెడ్డీ గ్యాంగ్ అని సిసిఎస్ పోలీసులు అనుమానిస్తున్నారు. ఒక ప్రాంతానికి వచ్చిన వీరు వరుస నేరాలు చేసుకొని వెళ్ళిపోతారని పోలీసులు పేర్కొంటున్నారు.

# 'సుప్రీం' గీత దాటొద్దు

>> దర్శకాలు పట్టించుకో కుండా మేజిస్ట్రేట్‌లు నిందితులకు రిమాండ్ విధిస్తున్నట్లు కోర్టు దృష్టికి వచ్చిందని హైకోర్టు తెలి పింది. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణకు సంబంధించి అందిన ఫిర్యాదులలో ఎఫ్‌ఐఆర్ నమోదుకు ముందు బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 173(3)కింద ప్రాథమిక విచారణ జరపాలని(3 నుంచి 7 ఏళ్లలోపు శిక్ష పడే కేసులు) పోలీసులకు స్పష్టం చేసింది. ప్రాథమిక విచారణకు ముందు సంబంధిత డిఎస్పీ నుంచి అనుమతి తీసుకోవాలని, 14 రోజుల్లో విచారణ ముగించాలని తీర్పులో పేర్కొంది. నిందితులు సదరు నేరాలను మళ్లీ మళ్లీ చేశారా?. సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందా?. ఆధారాలను తారుమారు చేయగలరా?. కస్టోడియల్ విచారణ అవసరమా?. తదితర అంశాలపై మేజిస్ట్రేట్లు సంతృప్తి చెందిన తర్వాతే రిమాండ్ విధింపుపై నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. సర్క్యులర్‌లో సూచనలను మేజిస్ట్రేట్‌లు తప్పకుండా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే శాఖాపరమైన విచారణను ఎదుర్కోవడమే కాకుండా కోర్టు ధిక్కరణ కింద చర్యలకు బాధ్యులవుతారని స్పష్టం చేసింది.

సోషల్ మీడియాలో అనుచిత, అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యల కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని తేల్చిచెప్పింది. ఈ మేరకు రాష్ట్రంలోని మేజిస్ట్రేట్లకు హైకోర్టు స్పష్టం చేసింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే శాఖాపరమైన విచారణ, కోర్టు ధిక్కారణ చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఈ మేరకు మేజిస్ట్రేట్‌లకు వివరాలు వెల్లడిస్తూ.. రిజిస్ట్రార్ జ్యూడీషియల్ సర్క్యులర్ జారీ చేశారు. ఈ సర్క్యులర్ ప్రకారం మానవ హక్కుల పరిరక్షణతో పాటు ఆచరణలో పోలీసులు, న్యాయవ్యవస్థ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఏపీ హైకోర్టు వెల్లడించింది.

**హైకోర్టు ముఖ్య సూచనలు ఇలా ఉన్నాయి**

- 3 నుంచి 7 సంవత్సరాల శిక్ష ఉన్న కేసుల్లో, విచారణ అధికారి ముందుగా ప్రాథమిక విచారణ జరపాలి.
- ఈ కేసులవిచారణను 14 రోజుల లోపు పూర్తి చేయాల్సిందే!
- ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటే డిఎస్పీ స్థాయి అధికారి అనుమతి తప్పనిసరి.
- మేజిస్ట్రేట్లు ఈ ఆదేశాలను అతిక్రమిస్తే హైకోర్టు సీరియస్ గా పరిగణిస్తుంది,
- డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ కూడా ఎదురవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

7-7Pg3exHMNWJQE.qxd:7-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



# సామాజిక న్యాయం కోసం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్: సిఎం చంద్రబాబు

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక న్యాయం కోరుతూ బడుగువర్గాల హక్కుల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన యోధుడు భాకత దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆయన సేవలు మరువలేని అపూర్వమైన వన్నారు. అసమానతులు లేని సమాజం కోసం, జీవితాంతం కృషి చేసిన మహనీయ నేత బాబు జగ్జీవన్ రామ్. మానవతావాది బాబూజీ వర్ధంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు. ఈ పోస్టులో ఆ దేశభక్తుని స్మృతికి నివాళులర్పిస్తున్నారు. జగజ్జీవన్ స్ఫూర్తిగా నేటి తరం జీవితంలో మంచి స్థితికి చేరుకుంటానకి శ్రమించాలన్నారు.

**జగజ్జీవన్‌రామ్ ఆదర్శనీయులు: మంత్రి నారా లోకేష్:** జగజ్జీవన్ బడుగు ,బలహీనవర్గాల సంక్షేమం కోసం అనితర సాధ్యమైన కృషి చేసారన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. ఎక్స్‌వేదికగా చేసిన పోస్టులో జగజ్జీవన్ ఎందరికో స్ఫూర్తి అని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు.

## వైఎస్సార్సీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ వర్ధంతి

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఆదివారం వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సహా పలువురు నేతలు హాజరయ్యారు.

# కేన్సర్ నియంత్రణలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: మంత్రి సవిత

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ నియంత్రణకు ప్రభుత్వం క్రియాశీలకంగా చేపట్టిన కార్యచరణలో స్వచ్ఛంధ సంస్థలు భాగస్వాములు కావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత కోరారు.సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆయన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్నవారికి పూర్తిస్థాయి వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా వైద్య రంగానికి ఉన్న ప్రాముఖ్యత దృష్ట్యా రూ. 20,000 కోట్లను బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని హరితాంధ్ర గా మార్చేందుకు కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారన్నారు.సేవా దృక్పథంతో గత 12 సంవత్సరాలుగా పేదలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్న రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఎంతో మందికి ఆదర్శనీయమన్నారు. పీబీ సిద్ధార్ధ కాలేజీ ఆడిటోరియంలో ఆదివారం రూట్స్ హెల్త్ ఫౌండేషన్ డాక్టర్స్ దినోత్సవం సందర్భంగా రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డ్స్-2025 సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మంత్రి సవిత, ప్రముఖ నటుడు సుమన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



కేన్సర్ సేవలపై రూట్స్ రూపొందించిన గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత,నటుడు సుమన్

మాట్లాడుతూ రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. గత 12 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో అత్యుత్తమ సేవలు అందించిన 82 మంది డాక్టర్స్ ను గౌరవించి సన్మానించటం మంచి పరిణామమన్నారు. రాష్ట్రంలో ఆర్గానిక్ ఫుడ్‌ను ప్రోత్సహించేలా కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. రాయలసీమలో కూడా ఇలాంటి వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ వైద్య రంగంలో రూట్స్ ఫౌండేషన్ సేవలు అద్వితీయమన్నారు. నా వంతుగా ఇలాంటి మంచి కార్యక్రమాలకు ఆర్థికంగా సాయం అందిస్తాననన్నారు.క్యాన్సర్ తో బాధపడుతున్న 12 ఏళ్ల భక్త సింగ్ అనే బాలుడుకు రూట్స్ హెల్త్ ఫౌండేషన్ రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందించారు. వైద్య వృత్తిలో నిష్ణాతులైన డాక్టర్స్ కు రూట్స్ హెల్త్ సర్వీస్ అవార్డు2025 ను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు ఏ. విద్యా సాగర్, హీరో సుమన్, రూట్స్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ పోలవరపు విజయ భాస్కర్, డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ సమరం, డాక్టర్ ఎన్ మరళీకృష్ణ, సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏవై రావు, ఫిలిమ్ ఛాంబర్ ఛైర్మన్ శ్రీనివాస రాజు, తదితరలు, వైద్య విద్యార్థులు, తదితరలు పాల్గొన్నారు.

## అరుదైన బోన్ కేన్సర్‌కు నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరపీ చికిత్స

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** చిన్నారుల్లో వచ్చే ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన బోన్ క్యాన్సర్‌కు ఆధునీక సాంకేతిక,వైద్య నిపుణతతో 8ఏళ్ళ బాలునికి ప్రయోగాత్మక చికిత్స చేసినట్లు విజయవాడ మణిపాల్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు.ఇటువంటి క్యాన్సర్ సమస్యలు ఉన్న వారికి తమ ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యసేవల పరిధిలో అందిస్తామన్నారు. ఎనిమిదేళ్ల చిన్నారికి అకస్మాత్తుగా కాలి నొప్పితో బాధపడుతూ, సరిగ్గా నడవలేకపోవడంతో, ఎముకకు ఏదైనా చిన్న గాయం అయ్యిందేమోనని, తల్లిదండ్రులు తమ వద్దకు తీసుకు వచ్చారు. కొన్ని పరీక్షల తరువాత, ఎవింగ్స్ సర్కోమా అనే అరుదైన, చాలా ప్రమాదకరమైన ఎముక క్యాన్సర్ అని తేలింది.

ట్యూమర్ తొడ ఎముకని దాదాపు 23 సెంటీమీటర్ల మేర, అంటే రెండొంతుల ఎముకని చుట్టుముట్టింది. ఈ క్రమంలో చాలా ప్రభావవంతమైన కీమోథెరపీతో చికిత్సని మొదలుపెట్టామన్నారు. పీడియాట్రిక్ సర్కోమా మానేజ్ మెంట్ లో, ఇది చాలా కీలకమైనది. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణారెడ్డి బోన్ మ్యారో ట్రాన్స్ప్లాంట్ ఫిజీషియన్ డా. శ్రవణ్ కుమార్, పర్యవేక్షణలో, అత్యంత తీవ్రమైన నియోడ్జువెంట్ రెజిమెన్ కీమోథెరఫీ విజయవాడ, బెంగుళూరులకు చెందిన వైద్యులు నిర్వహించారు.

# తిరుమల సమాచారం

## గోవిందునికి రెండు గరుడసేవలు
## 10న గురుపౌర్ణమి, 29న గరుడపంచమి

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి గరుడసేవ అత్యంత ప్రాధాన్యత ఉంది.గతంలో కొన్నేళ్ళక్రిందట వరకు ఏడాదిలో తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల రోజుమాత్రం గరుడసేవ నిర్వహించేవారు. ఆ తరువాత భక్తుల నుండి వస్తున్న విశేష స్పందనతో ప్రతినెలా పౌర్ణమిన గరుడసేవ జరుగుతుంది. ఈ నేపథ్యంలో జులైలో రెండు దఫాలు తిరుమలలో గరుడవాహనసేవ కన్నులపండువగా జరగనున్నాయి. ఈనెల 10వతేదీ గురువారం రోజు గురుపౌర్ణమి సందర్భంగా గరుడసేవ,ఆ తరువాత 29వతేదీ మంగళవారం గరుడపంచమిరోజు గరుడసేవ జరగడం



ఆనవాయితీ. ఆయా రోజుల్లో రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. 108 వైష్ణవ దివ్యదేశాలలో గరుడవాహనసేవకు అత్యంత ప్రాధాన్యత ఉంది.



## తొలి ఏకాదశిన వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నాం

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణా యణం ఆరంభంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్ళే పవిత్రమైన తొలి ఏకాదశి ఘడియల సందర్భంగా ఆదివారం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషమని ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం ఆదాయపు పన్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఘనాపాటి భట్, ఎంఎల్ఎ పరిటాల సునీత,శ్రీరామ్‌తో కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆణివార ఆస్థానానికి ఆలయం ముస్తాబు
## ఆలయం ప్రధాన ప్రహారీలపై రంగులు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని ఆలయంలో 16వతేదీ సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం జరగనుంది. ఇందుకు ఆలయాన్ని ముందుగానే ముస్తాబుచేసే పనుల్లో భాగంగా ఆలయం ప్రధాన ప్రహరీగోడలపై చిన్నపాటి రంధ్రాలు, రాళ్ళమధ్య గ్యాప్‌లను ప్లాస్టర్ ఆఫ్ సిమెంట్‌తో ప్యాచ్‌పనులు చేస్తున్నారు. ఆదివారం కొందరు సిబ్బంది ఆలయానికి ముందు ప్రహరీగోడలను ధుమ్ముదులిపి, గోడల మధ్య రంధ్రాలను మరమ్మతులు చేశారు. ఆ తరువాత రంగులువేసి విద్యుద్దీపాలంకరణలు



చేయనున్నారు. సాధారణంగా వార్షిక బ్రహ్మోత్సవాలకు స్వామివారి ఆలయాన్ని సర్వాంగసుందరంగా కలియుగవైకుంఠంగా అలంకరించడం జరుగుతుంది. ఆణివార ఆస్థానం ఎంతో ప్రాధాన్యత ఉండటంతో ఇప్పుడు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు.

## ఎండిన చెట్లకొమ్మలు తొలగింపు వేగవంతం



**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న వాతావరణ పరిస్థితులతో రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తిరుమలకొండపై ఎండిన చెట్లకొమ్మలను తొలగించే పనులు వేగంగా చేపడుతున్నారు. టిటిడి అటవీశాఖ సిబ్బంది ఈ కొమ్మలు తొలగింపు పనులను ఆదివారం పాపవినాశనం మార్గం, అన్నదానం భవనం ప్రాంతం,మేదరమిట్టప్రాంతాల్లో నిరంతరాయంగా చేపట్టారు. ప్రతి ఏడాది మే,జూన్,జూలై నెలల్లో భారీ గాలులు, వర్షాలు తాకిడి ఉంటుంది. ఈ సమయంలో కొండపై విస్తరించిన భారీ వృక్షాలు,చెట్లు కొమ్మలు చాలావరకు ఎండిపోయి విరిగిపడుతుంటాయి. రానున్నరోజుల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది. కొండపై ఎండిన చెట్లకొమ్మలు గాలికి, వర్షానికి విరిగి పడి ప్రమాదాలు, వాహనాలు దెబ్బతినడం జరిగిపోతుంది. ఈ ఏడాది ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని ముందుగానే టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, టిటిడి డిఎఫ్ఒ పవన్‌కుమార్‌నాయుడు వర్షాకాలానికి ముందుగానే ఎండిన ,భారీ వృక్షాలను తొలగించే పనులు వేగవంతం చేయిస్తున్నారు. ఎంబిసి, టిబిసి, ఏటిసి, జిఎన్‌సి, లేపాక్షి, పాపవినాశనం మార్గం, రాంభగీచా అతిధిగృహాల ప్రాంతం, నారాయణగిరి షెడ్లు ప్రాంతాల్లో ఎండిన చెట్ల కొమ్మలు వర్షాలకు విరిగిపడితే ప్రమాదాలు జరిగే సూచనలు లేకపోలేదు. ఎండిన కొమ్మలను అటవీశాఖ సిబ్బంది తొలగించే పనులు చేస్తున్నారు.

## భద్రతే లక్ష్యంగా పోలీసుల వరుస తనిఖీలు

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంపై మరింత ప్రశాంతవాతావరణం నెలకొల్పేందుకు, నేరాల నియంత్రణ, అనధికార వ్యక్తుల గుర్తింపులో భాగంగా పోలీసులు వరుస తనిఖీలు చేస్తున్నారు. ఆదివారం ఉదయం కూడా తిరుమలలో స్థానికులు నివాసముంటున్న బాలాజీనగర్‌తోబాటు హెచ్‌టి కాంప్లెక్స్, పాపవినాశనం ప్రాంతాల్లో తిరుమల పోలీసులు, విజిలెన్స్‌సిబ్బంది, బాంబుడిస్పోజల్‌టీమ్, పోలీసుజాగిలాలతో తనిఖీలు చేశారు. ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, దుకాణాల సిబ్బంది వివరాలను రాబట్టారు. భద్రతకు సంబంధించి,అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు పై అవగాహన కల్పించారు. తిరుమలలో ఇప్పటికే భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, సిఐలు విజయకుమార్, రాముడు, విజిలెన్స్ సిబ్బంది దుకాణాదారులను, సిబ్బందిని, 40మంది అనధికారికంగా లైసెన్స్‌లేకుండా అంగళ్ళు పెట్టుకున్నవాళ్ళను గుర్తించారు. వారి ఆధార్ కార్డులను తనిఖీ చేశారు. ఆలయ మాఢవీధులుల్లో ,దుకాణాల వద్ద పోలీసులు, విజిలెన్స్ నిఘాతో బాటు ఆక్టోపస్ బలగాలు మొహరించి తనిఖీలు కొనసాగిస్తున్నారు.

## అన్నప్రసాదంలో ఇక సాయంత్రం కూడా 'మసాల వడ'

### రోజుకు 70వేలు తయారీకి సిద్ధం

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగు నెలల వ్యవధిలో పూర్తిస్థాయిలో భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో వడ్డిస్తున్న అన్నప్రసాదంతోబాటు రాత్రి 10గంటల వరకు మసాలవడ్డ చేరింది.ఇప్పటికే అన్నప్రసాదం మెనూలో అదనంగా వడ వడ్డిస్తున్నారు. మార్చి 6వతేదీ మొదలైన ఈ వడ అందించడం సాయంత్రం 4గంటలవరకే పరిమితం చేశారు. ఇప్పుడు నిరంతరాయంగా ఉదయం 11గంటల నుండి రాత్రి 10గంటల వరకు వెంగమాంబ భవనంలో భక్తులకు మసాలవడ అందించేలా చర్యలు తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం 6.30గంటలకు తరి గొండ వెంగమాంబ అన్నప్ర సాద భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మసాలవడ వడ్డించడంతో అందరికీ అందనుంది. భక్తులకు ఆకలి తెలియకుండా రుచికరంగా, శుచిగా వడ్డిస్తున్న అన్నప్రసాదంలో ఇప్పుడు సాయంత్రం వచ్చే భక్తులకు భక్తులకు వడ్డించే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం,కరింపాకు, కొత్తిమీర,పుదీన,సోంపు కలిపి తయారుచేసిన మసాలవడ కూడా అదనంగా వడ్డిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడిబోర్డు సభ్యుడు శాంతారామ్, డిప్యూటీ ఇఒ రాజేంద్ర, క్యాటరింగ్ అదికారి శాస్త్రి సిబ్బంది పాల్గొన్నారు. నిన్నటి వరకు సాయంత్రంవరకు వచ్చిన భక్తులకు 35వేలవడలు మాత్రమే వడ్డించేవారు.



# బిసి రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం

## రాష్ట్ర కాపు జెఎసి అధ్యక్షులు చందు జనార్ధన్



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న చందుజనార్ధన్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త :** కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు 10 శాతం ప్రత్యేక బిసి రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర కాపు జెఏసి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. కాపులెదుర్కొంటున్న సమ్యలపై కార్యాచరణ కోసం ఆదివారం విజయవాడలో సీనియర్ నేతలు, పలు సంఘాల నేతలు, రాధారంగా మిత్ర మండలి ముఖ్య నేతలు, ఉద్యమ జెఏసి నేతల సమావేశం అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు వర్గాలపై దాడులు అరికట్టాలని, కృష్ణాజిల్లాకు వంగవీటి మోహనరంగా పేరుపెట్టాలని, కాపు కార్పొరేషన్‌కు రు.3వేలకోటు ప్రతిఏడాది మంజూరు చేయాలని, హామీ మేరకు రెండెకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని, కూటమి ప్రభుత్వం కాపులకు ధామాషా ప్రకారం రాజకీయ నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని, కాపు ఉద్యోగస్తులకు పోలీస్, రెవెన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలని, ఉద్యోగుల అణచివేతపై సరైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర విభజన సమయంలో ఏపిలో కలిపిన 7 ముంపు మండలాల్లోని మున్నూరు కాపు కుటుంబసభ్యుల సమస్యలను పరిష్కరించాలని, బిసి రిజర్వేషన కోసం న్యాయపరమైన సమీక్ష కోసం సీనియర్ న్యాయవాదులతో సబ్‌కమిటీ వేసి వారి ఆలోచనలతో జెఏసి కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో జెఏసి నేతలు ముత్యాల రామదాసు, ఆకుల శ్రీనివాస్, నీలిబండ్ల రాజు, కోటా శ్రీనివాస్, ఓతుకోలు మార ్కండేయులు, రాధా రంగా మిత్రమండలి సుంకర సాంబశివ రావు, ఎం నాగేశ్వరరావు, గంటా సాయి, కాపునాడు నేత గాళ్ళ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐతో ఆర్థిక శాఖ ఒప్పందం

**విజయవాడ జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌జీఎస్‌పీకింద ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించేందుకు ఎస్‌బీఐతో ఆర్థిక శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ఆ బ్యాంకులో జీతాల ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు లభించే సౌకర్యాను పేర్కొంటూ ఆర్థిక శాఖ సర్క్యులర్ జారీ చేసింది. ఏదైనా ప్రమాదం జరిగి మృతి చెందినా, శాశ్వత అంగవైకల్యం ఏర్పడినా రూ.కోటి వరకు పాక్షికంగా వైకల్యం ఏర్పడితే రూ.80 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గ్రూపుటర్మ్ జీవిత బీమా రూ.10లక్షలు ఉంటుంది. ఈ సదుపాయలు లభించేందుకు నెల వారీ జీతాల ఆధారంగా ఖాతాలను రోడియం, ప్లాటినం,డైమండ్, గోల్డ్ , సిల్వర్‌లుగా విభజించింది.లాకర్ ఛార్జీల్లో రోడియం, ప్లాటినం డైమండ్ వారికి 50 శాతం రాయితీ మిగితా వారికి ఉచితంగా అందిస్తుంది. ప్రతి నెలా 25 పేజీల చెక్‌బుక్‌ను ఉచితంగా ఇస్తుంది. ఖాతాల్లో కనీస నిల్వ నిర్వహించాల్సిన అవసరం లేదు. ఇందుకోసం ఉద్యోగులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.

## ఫిర్యాదుదారులు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి

**విజయవాడ, జులై 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నదాతా సుఖీభవ పోర్టల్‌లో ప్రవేశపెట్టిన ఫిర్యాదుల మాడ్యూల్‌పై వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు కీలక ఆదేశాలు జారీ చేసారు.జిల్లా స్థాయి వ్యవసాయ అధికారులనుంచి రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ సహాయకుల వరకు పూర్తి స్థాయి అవగాహనతో ఉండాలని ఈ ఆదేశాల్లో పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో సంయుక్త కలెక్టర్లతో కలిసి తహాసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.జూన్ 30 తర్వాత వెబ్‌ల్యాండ్‌లో నమోదైన రైతు భూమి ఖాతాలకు కూడా ఈ పథకానికి అర్హత కల్పించిన సంగతిని గుర్తించి తదనుగుణంగా రైతులకు సమాచారం ఇవ్వాలి అని మొదటి దశ పరిశీలన, రెండో దశ ధ్రువీకరణలో అనర్హత పొందిన రైతుల రికార్డులను ఫిర్యాదుల మాడ్యూల్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదిదారు మొదట రైతు సేవాకేంద్రంలోని వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఈనెల 10 లోపు ఫిర్యాదుల స్వీకరణ ముగించాలని సూచించారు.

## పవన్ తిక్కకు బాటా లెక్కలిస్తున్న చంద్రబాబు

### మాజీ మంత్రి రోజా

**పుత్తూరు రూరల్, జూలై 6 ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ సినిమాల్లో తనకు కొంచెం తిక్కుంది దానికి ఓ లెక్కుంది అంటారని వాస్తవానికి పవన్ తిక్కకు చంద్రబాబు వద్దే లెక్కుందని మాజీ మంత్రి రోజా అన్నారు. ఆదివారం తన నివాస కార్యాలయం వద్ద నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు చెప్పే కళ ఉందన్నారు. దీంతో పాటు నిజం చెబితే తల పగిలే శాపం ఉందన్నారు. అందుకే ఆయన అబద్ధాలు మాత్రమే చెబెతారంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఏమి జరుగుతున్నా పవన్ నోరు మెదపరని ఆయనకు చంద్రబాబు చూపే గ్రాఫిక్స్ తప్ప ఏదీ కనబడదన్నారు. తిరుమలలో దేవుడితో సమానమైన గోవుని కాపాడుకోలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని, శ్రీ కూర్మంలో తాబేళ్లు సనాతన యోధుడు పిఠాపురం పీఠాధిపతి పవన్ ఎందుకు



మేనిఫెస్టో కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి రోజా

హామీలు నెరవేర్చేశానని చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి జగన్ చేసిన సంక్షేమం కన్నా ఎక్కువ చేస్తాం అంటూ ఎన్నికల సభల్లో గంభీరంగా చెప్పి నేడు ధీన స్వరంతో పథకాల అమలు తలుచుకుంటే భయమేస్తుందంటున్నారని ఆయన నటకు ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చన్నారు. ఆర్టిస్టులుగా మమ్మల్ని మించిపోయే నటన ఆయన ప్రదర్శిస్తున్నారన్నారు. ఆయనకు స్పందించడం లేదన్నారు. ఆయన తమిళనాడుకి వెళ్లితే నేను అక్కడప పుట్టానంటాడని, గుంటూరుకు వెళ్లితే నేను అక్కడే పుట్టానంటాడు, పిఠాపురం వెళ్లితే ఇక్కడే పుట్టానంటున్నాడని దీంతో ఆయన ఎక్కడ పుట్టాడో ప్రజలకే తికమకగా ఉందన్నారు. అందరూ వీకెండ్‌కు వెకేషన్‌కు వెళ్తారని పవన్ వీకెండ్ మాత్రమే రాష్ట్రానికి వస్తారన్నారు. ఎవరు రాష్ట్రానికి మంచి చేస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు.





డాక్టర్‌గజల్ శ్రీనివాస్ ఆలపించిన 'ఇందువాగ నీ ఇరుందాల్ 'హిందూ చైతన్య తమిళ గీతాన్ని విడుదల చేస్తున్న నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్

## హిందూ నేషన్ హుడ్ గ్రంథావిష్కరణ

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని నాగాలాండ్ గవర్నర్ ఎల్.జి. గణేషన్ అన్నారు.విజిల్ సంస్థ, చెన్నై మద్రాస్ సంస్కృత కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రంథావిష్కకరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు,స్వర్గీయ డా. కలికివాయి మహంకాళి రావు రాసిన హిందూ నేషన్ హుడ్ గ్రంథాన్ని ఆవిష్కరించారు. హిందూ మున్ననీ, సేవ్ టెంపుల్స్ భారత్ సంయుక్త రూపొందించిన డా. గజల్ శ్రీనివాస్ తమిళంలో ఆలపించిన ఇందువాగ నీ ఇరుందాల్ హిందూ చైతన్య గీతాన్ని గవర్నర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ సనాతన ధర్మం వైపు ప్రపంచం చూస్తోందని, భారతీయ ప్రాచీన యోగా, వైద్యం , జీవన విధానం వైపు ప్రపంచ యువత ఆసక్తి చూపుతోందని సభలో ఆయన అన్నారు. హిందుస్థాన్ యథాతథ చరిత్ర ను ఈ నాటి తరం వారికి అందజేయాలని, ఆ ప్రయత్నం చేసిన డా. కె. ఎమ్.రావు మనకు స్ఫూర్తి దాయకమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో .తమిళ్ నాడు పూర్వ మంత్రి హెచ్ వి.హాండే, ప్రముఖ నర్తకి పద్మశ్రీ పద్మా సుబ్రహ్మణ్యం,జయంతి నటరాజన్, గ్రంథ రచయిత శబరీష్ , సుజాతా మహంకాళి రావు, హిందూ మున్ననీ చెన్నై అధ్యక్షులు ఎలాన్ గోవన్ పాల్గొన్నారు.

# దాత విరాళాల సైకిళ్లు గోడౌన్‌లో!

## మూడునెలలుగా టిటిడి రికార్డుల్లోనే

**తిరుమల,జూలై 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి దాత మూడునెలల క్రిందట విరాళంగా ఇచ్చిన వంద సైకిళ్ళు టిటిడి గోడౌన్‌లోనే మూలుగుతున్నాయి. ఈ సైకిళ్ళను వినియోగించుకోవడంపై ఏ విభాగం సిబ్బంది కూడా పెద్దగా సుముఖత చూపడంలేదు. వంద సైకిళ్ళు ఇప్పుడు ఏం చేయాలనే విషయంపై టిటిడి అధికారులు సమాలోచనలో ఉన్నారు. ఇప్పటివరకు టిటిడికి సైకిళ్ళు విరాళంగా ఇచ్చిన దాతలు పెద్దగా లేరనేది తెలుస్తోంది. అలాంటిది ఓ దాత ఇచ్చిన ఈసైకిళ్ళను ఎలా ఎవరు వినియోగించుకోలేక అలానే గోడౌన్‌లో ఉంచారు. ప్రపంచవ్యాప్తంగా తిరుమల శ్రీవారికి కోటీశ్వరులు, లక్షాధికారులు, పారిశ్రామికవేత్తలైన భక్తులు భారీగా ఉన్నారు. గత కొంతకాలంగా దాతలు పలు రకాలుగా తమకు తోచిన విధంగా నగదు రూపంలో, వస్తువుల రూపంలో, వాహనాలు విరాళాలిస్తుంటారు. అయితే వీటన్నిటికీ భిన్నంగా ఈఏడాది ఏప్రిల్ 10వతేదీ తమిళనాడు చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ యజమాని టిఐ సైకిళ్ళు ఆఫ్ ఇండియా సంస్థ వంద సైకిళ్ళను టిటిడికి తిరుమలలో విరాళంగా అందజేసింది.విరాళాల రూపంలో దాత ఇచ్చిన సైకిళ్ళకు ఆ రోజు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి టిటిడి అధికారులు స్వీకరించారు. అంతే ఈ సైకిళ్ళలో 10 బ్యాటరీతో నడిచే సైకిళ్ళు, మిగిలిన 90 సాధారణ సైకిళ్ళు ఉన్నాయి. రవాణాశాఖ ఈ సైకిళ్ళను స్వీకరించి మూడునెలలుగా అలాగే గోడౌన్‌లో పెట్టేశారు. బ్యాటరీతో నడిచే సైకిళ్ళలో నాలుగువరకు వినియోగించుకుంటున్నారు.మిగిలినవన్నీ అలాగే వృధాగా ఉన్నాయి. అయితే మూడునె లలుగా గోడౌన్‌లో ఉన్న విరాళాల రూపంలో అందజేసిన సైకిళ్ళను ఏలా వినియోగించుకో నున్నారనేది చూడాల్సిందే.



వార్త

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి, అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.

-విల్‌కిన్స్

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమ సమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని, అందుకోసమే పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్తుంటారు. కానీ ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతుంటే పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా మొత్తం సంపద యాభై, అరవై మంది గుప్పెట్లో చిక్కుకుపోయిందని ఎంతోకాలంగా అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం అంతకంతకు పెరుగుతున్నది. దేశ జనాభాలో డెబ్భైశాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంతకుమించి సంపద చిక్కుకుపోయిందని గతంలో కూడా ఎన్నో నివేదికలు వెల్లడించాయి. యేడాది యేడాదికి లక్ష్మీపుత్రుల ఆదాయం పెరుగుతుంటే నిరుపేదల ఆదాయం తగ్గిపోతున్నది. చివరకు కరోనా సమయంలో కూడా కొందరు లక్ష్మీపుత్రుల సంపదఊహించని రీతిలో పెరిగితే నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మూడు పూటల తిండి సంగతి దేవుడెరుగు ఒక్క పూటకు కూడా నోచుకోని నిర్భాగ్యులెందరో ఉన్నారు. ఇండోనేషియా, చైనా, లావోస్, తదితర దేశాలు పది శాతం ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేనుశాతం పెరిగితే అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగున్న పదిశాతం ప్రజల సంపాదన పదిహేను శాతం మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలోనే ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష నేటికీ కొనసాగుతూనే ఉన్నది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలి మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపుల్లో వివక్ష భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు ఎన్నో నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోనే కాటన్, స్పిన్నింగ్ మిల్లులకు వ్యాపార లావాదేవీలు ఉన్నాయి. కానీ ఈ మిల్లుల్లో బాలికలతో తక్కువ వేతనంతో పనిచేయిస్తున్నారు.ఏదిఏమైనా భారత దేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోకపక్క మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపే లక్ష్యాన్ని 2030 నాటికి చేరుకోవాలనే ఐక్యరాజ్యసమితి లక్ష్యం నెరవేరే పరిస్థితులు కనుచూపు మేరలో కన్పించడం లేదు. మరొకపక్క యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య పెరుగుతుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల మందికిపైగా ఆకలి సమస్య ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లోనే ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. కానీ అప్పటి నుంచి ఆకలితో అలమటించే వారిసంఖ్య పెరుగుతూ కరోనా తర్వాత ఏకంగా ఒకేసారి పదిహేను కోట్ల మంది అదనంగా వచ్చిచేరారు. దీంతోపాటు ప్రపంచంలోదాదాపు రెండువందల ముప్ఫైకోట్ల మంది ఏదో రకమైన ఆహార భద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించే స్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతున్నట్లు ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోని ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఇటీవల ప్రపంచంలో ఫుడ్ సెక్యూరిటీ న్యూట్రిషన్-2022 నివేదిక స్పష్టం చేసింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతం మంది పోషకాహార లోపానికి గురవుతారని 2015లో ఉన్న స్థాయికి మళ్లీ చేరుకుంటారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనే కాదు భారత్‌లోనూ ఈ సమస్య తీవ్రంగానే ఉన్నట్లు ఆ నివేదిక వెల్లడించింది. ఇక దక్షిణాసియా కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. పేదలు అధికంగా ప్రస్తుతం దక్షిణాసియా, సబ్‌సహారాఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోలిస్తే ఆ దేశాల్లోజనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్లరూపాయలు పెద్దఎత్తున వివిధ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృత్తి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో దాదాపు డెబ్భై, ఎనభై కోట్ల మందికిపైగా ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు వెలువడుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ చేస్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించని రీతిలో నిరుపేద కుటుంబాలు పెరిగిపోతున్నాయి. దేశంలో ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలువెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే అదే భ్రమే అవుతుంది. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తేనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

అలవాట్లు అబ్బడం మన చేతిలోనే ఉంది. ఎలాంటి అలవాట్లు ఏర్పర్చుకొంటే అలా తయారవుతాము.



నెహ్రూ

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంత వరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## గ్రామీణ రహదారులకి మోక్షం ఎప్పుడో?

గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాహదారులను పట్టించుకోకపోవడంతో పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి మండల పరిధిలోనిఊరదాళ్ళపాలెం గ్రామ ప్రధానరహదారి మీదుగా డి.కుమదవల్లి, కోమర్రు, వరిఘేడు, దువ్వ రహదారులు అధ్వాన్నంగా మారడంతోఏళ్ల తరబడి గుంతలు, తేలాడిన కంకరపై వాహనదారులు ప్రయాణం చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ రహదారిపై ప్రయాణం అంటే ఒక సాహసమే. అధికారులు, పాలకులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కనీసం మరమ్మతులు చేపట్టడం లేదని గ్రామ ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. అటు రైతులు తమ ఎరువులను, పంట ఉత్పత్తులను తరలించడానికి ఈ రహదారే ప్రధాన మార్గం. మరో పక్క ప్రభుత్వాలు గ్రామీణ రహదారుల మరమ్మతులు చేపట్టేందుకు గ్రాంటులు రిలీజ్ అయ్యాయి అని చెబుతున్నా ఆచరణకు నోచు కోవడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, ప.గో జిల్లా

## ఆప్షనల్ హాలిడేస్ మీద ఆంక్షలు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలల్లో ఆప్షనల్ హాలిడేస్ 5 రోజులు అనేవి పాఠశాల మొత్తానికి ఇచ్చుకొనేవిధంగా గతంలోఉండేది. ప్రస్తుత ప్రభుత్వం ఈసంవత్సరం నుండి ఆప్షనల్ హాలిడేస్‌ని వ్యక్తిగతంగా యాభై శాతం ఉపాధ్యాయ సిబ్బందిమాత్రమే వాడుకోవచ్చని ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఏకోపాధ్యాయ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆప్షనల్ హాలిడేస్ వినియోగించుకోవడం వీలుకావడం లేదు. కావున ఆప్షనల్ హాలిడేను ఎక్కువ మంది ఉపాధ్యాయులు వినియోగించుకోలేకపోతున్నారు.కాబట్టిప్రభుత్వం పునరాలోచనచేసి గతంలోలాగా పాఠశాలమొత్తం వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

స్కూళ్లు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రతి ఒక్కవిద్యార్థి కూడా కొత్త విద్యాసంవత్సరంలో వేళుతున్నారు.కనుకఒక మొక్కనాటినట్లయితే వాళ్ల విద్యా సంస్థలతో పాటు ఆ మొక్క కూడా పెరుగుతుంది. విద్యార్థి కూడా తాపత్రయపడి ఆ మొక్కను పెంచుతాడు.

- కె.రాఘవేంద్ర బాబు, ఆంధ్రప్రదేశ్

## కార్పొరేట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే

రాష్ట్రాలలో పరిశ్రమలు ఎన్ని ఉన్నాయో అంతకంటే ఎక్కువ చిన్న పెద్దా ఆసుపత్రుల సంఖ్య ఉంది. కార్పొరేట్ హాస్పటల్స్ అన్నీ ప్రతీరోజు రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. ప్రతీ చిన్న నలతకు సవాలక్ష పరీక్షలు చేయించకు రమ్మని డాక్టర్లు రాస్తున్నారు. ఈపరీక్షలు, డాక్టర్ల, ఫీజులు అన్నీకలిపి వేలు లక్షల్లో బిల్లులు చెల్లించవలసి వస్తోంది. డాక్టర్లు ఎంత బిజీగా ఉన్నారంటే పేషెంట్లతో ఓపిగ్గా మాట్లాడరు. రోగుల బాధలు పూర్తిగావినరు.ఈమధ్య హైద్రాబాద్‌లోని ఓ కార్పొరేట్ హాస్పిటల్‌లో కేవలం అర నిముషం లోపలే మందుల చీటీ రాసిచ్చి పంపేసారు.అందరూ అలా ఉంటారనికాదు. ఏమయినా కార్పొరెట్ వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షే.ప్రభుత్వ ఆసుపత్రులలో అయితేఅక్కడక్కడా చేయి తడిపితేకాని పనులు జరుగవు. వృద్ధులకు కేంద్రం ఆయుష్మాన్ భారత్ ఏడాది క్రితం ప్రవేశపెట్టినా ఇంతవరకు తెలంగాణా లో జారీ కావట్లేదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యువతను ఆకర్షిస్తున్న డిజిటల్

ఆధునిక డిజిటల్ విప్లవంతో ప్రపంచం మన చేతిలోకి వచ్చింది. సమాచార మార్పిడిలో వేగం పెరిగింది. కానీ ఇదే డిజిటల్ ప్రపంచం నేటియువతను,చిన్నారులను ప్రమాదకరమైన మార్గాలవైపు నడిపిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియా, ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లలోఅశ్లీలకంటెంట్ విపరీతంగా పెరిగిపోతుండటం ఆందోళనకరం. పబ్లిక్ డొమైన్‌లో సులభంగా లభించే పోర్న్ వీడియోలు,అసభ్య షార్ట్ క్లిప్స్, ఛాట్ గ్రూపులు యువత మనస్తత్వాన్ని వికృతంగా మార్చుతున్నాయి. టీనేజర్ వయసులోనే లైంగిక ఆలోచనలు పెరగడం,అమ్మాయిలను వస్తువుల్లా చూడడం వంటిపరిణామాలు ఆవిష్కృతమవుతున్నాయి. చిన్నారులు కూడా మొబైల్ ద్వారా ఈ విషపూరిత కంటెంట్‌కు చేరువ అవుతుండటం మరింత భయంకరం. ఇది దేశ భవిష్యత్తుకు ముప్పుగా మారుతుంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## గెజిటెడ్ హోదా కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో గురుకులాలలో జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీ చేసింది. వీరికి గెజిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న లెక్చరర్‌లకు గెజిటెడ్ హోదా కల్పించారు. డాక్టరేట్ పట్టభద్రులైన గురుకుల లెక్చరర్ కు గెజిటెడ్ హోదా కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల చిచ్చు

**రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్ప రం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.**

రామ కిష్టయ్య సంగన భట్ల

రాయలసీమ ప్రాంతానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాస్పద అంశంగా మారింది. రాష్ట్రవిభజన తర్వాత గోదావరి- కృష్ణా జలాల వినియోగంపై తెలుగు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న ఉద్వేగపూరిత పోరాటానికి బనకచర్ల ప్రాజెక్టు తాజా ఉదాహరణగా మారింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రస్తుతం తీవ్ర వివాదానికి దారి తీసింది. ఒకవైపు ఇది రాయలసీమ సాగునీటి అవసరాల తీర్చడానికని ఏపీ వాదిస్తుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే ప్రాజెక్టును ప్రారంభించడంపై తెలంగాణ తీవ్రఅభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పోలవరం, పత్యరేడు, గాలేరు నాగరి, వేలు గోడు వంటి ప్రాజెక్టుల విషయంలో అనుమతుల లేమిపై నిరసన వ్యక్తం చేస్తోంది. ఇక బనకచర్ల లిఫ్ట్ కూడా అదే కోవలోనిదే. గోదావరిలోని మించి సముద్రంలోకి పోతున్న నీటిని ఎత్తిపోసి నంద్యాల జిల్లా బనకచర్ల వరకు తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ లింక్ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇది పూర్తిగా ఎత్తిపోతల పథకంగా రూపొందించబడింది. గోదావరి నుంచి నీటిని తీసుకొని కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన రాయలసీమకు తరలించాలన్నదే దీని లక్ష్యం. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు, కృష్ణా నదిపై ఉన్న సంజీవయ్య సాగర్ (వెలిగొండ జలాశయం) వద్ద నుండి నీటిని ఎత్తిపోసి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సాగునీటిగా వినియోగించాలనే ఉద్దేశంతో రూపొందించబడింది. ఇది ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి నీటి అవసరాలను తీర్చడానికే లక్ష్యంగా ఉంది. ప్రాజెక్టు ద్వారా నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో కొత్తగా 7.4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, ఇప్పటికే సాగులో ఉన్న 22.6 లక్షల ఎకరాలకు స్థిరీకరణ చేయనున్నారు. పథకాన్ని పురోగతిలో పెట్టేందుకు 9,600 కోట్ల రూపాయల టెండర్లు మే 2024లోనే విడుదల చేయడమే కాకుండా, పనులు ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టుపై నైతిక, న్యాయ, పారిశ్రామిక, పర్యావరణ పరంగా అనుమతుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ నుంచి టెక్నికల్ క్లియరెన్స్, కేంద్ర పర్యావరణ శాఖ నుంచి పర్యావరణ అనుమతులు, కేంద్ర జల కమిషన్,గోదావరి నది నిర్వహణ మండలి, రెండు రాష్ట్రాల సమన్వయ సంస్థ అయిన ఏపెక్స్ కౌన్సిల్ నుండి ఎలాంటి అంగీకారం లేకుండానే ఏపీ ప్రాజెక్టును చేపట్టింది. ఇది ఏక పక్ష చర్యగా భావిస్తూ తెలంగాణ రాష్ట్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా నాలుగు విషయాల్లో అభ్యంతరాలు తెలియజేసింది. మొదటిది - ఇది చట్ట ఉల్లంఘన. 2014లో అమలులోకివచ్చిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంప్రకారం, రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగానికి సంబంధించి ఏవైనా ప్రాజెక్టులు ప్రారంభించడానికి కేంద్ర అనుమతులతో పాటు ఏపెక్స్



కౌన్సిల్ అంగీకారం తప్పనిసరి. రెండవది-ఈ లింక్‌ప్రాజెక్టు వల్ల గోదావరిలోని ప్రవాహం తగ్గి తెలంగాణలోనిములుగు, భూపాలపల్లి, మానుగూరు ప్రాంతాలలో బ్యాక్వాటర్ ప్రభావంతో వరద ముప్పు పెరిగే అవకాశం ఉంది. మూడవది - కృష్ణా జలాలపై ఇప్పటికే అన్యాయం జరుగుతుంటే,మరింత నీటిని డైవర్ట్ చేయడం అన్యాయమని తెలంగాణ అభిప్రాయం. నాలుగవది - కేంద్రం నిష్పక్షపాతంగా వ్యవహరించకపోవడం వల్లే ఏపీకి కొంత ధైర్యం వచ్చినట్టు తెలంగాణ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణ మంత్రులు ఈఅంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించారు. ఇది తెలంగాణ రైతుల హక్కులపై దాడిగా పేర్కొంటూ కేంద్రాన్ని పలుమార్లు అప్రమత్తం చేశారు. ఇక్కడ గణాంకాలు ఆసక్తికరంగా ఉన్నాయి. గోదావరిలో ప్రతి ఏడాది సుమారు 3,000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. ఏపీ ప్రతిపాదించిన ప్రాజెక్టు ద్వారా దాదాపు 200 టీఎంసీలు మాత్రమే ఎత్తిపోసి రాయలసీమకు తరలించాలన్నదే ప్రధాన ఉద్దేశం. దీనిని 'పొయ్యే నీటిని వినియోగించుకుంటున్నాం' అనే పేరుతో సమర్థించుకుంటున్నారు. కానీ ఇందులోను ఓ వ్యాజ్యం ఉంది. 1980లో ఏర్పడిన గోదావరి జలాల తత్వ విచారణ కమిటీ తీర్పుల ప్రకారం, ఏ ఒక్క రాష్ట్రం కూడా ఇతర రాష్ట్ర అంగీకారం లేకుండా గోదావరి నీటిని వేరే బేసిన్‌కు తరలించ లేదు. ఇది న్యాయపరంగా మాత్రమే కాదు, సాంకేతికంగా, పర్యావరణ పరంగా కూడా తీవ్ర పరిణామాలను కలిగించే అంశం. ఎత్తిపోతల ద్వారా 250 మీటర్ల ఎత్తువరకు నీటిని తరలించాలి. ఇందుకోసం విద్యుత్ వినియోగం, పారిశ్రామిక నిర్మాణం, బ్యాక్వాటర్ ప్రభావం వంటి అంశాలు వివరంగా పరిశీలించాల్సి ఉంటుంది. కానీ ఇప్పటి వరకు కీలక నివేదికలు అందుబాటులో లేవు. ఇక కేంద్రం పాత్ర విషయానికి వస్తే, అది ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా రెండు రాష్ట్రాలకు మధ్య వివాదాన్ని పెంపొందించేలా వ్యవహరిస్తోంది. రెండు రాష్ట్రాలు ఒకే నదిని పంచుకుంటున్నప్పుడు కేంద్రం నిష్పక్షపాత ధోరణితో మెలగాల్సిన, వ్యవహరించాల్సిన అవసరం ఉంది. కానీప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు రాజకీయ పక్షపాతం, ప్రాంతీయ ఒత్తిళ్లకు లోనవుతున్నట్టు అనిపిస్తోంది. సంపూర్ణంగా చూస్తే బనకచర్ల ప్రాజెక్టు అవసరం కలిగిన ప్రాంతానికి నీరు అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రారంభమైనా, పారదర్శకత, చట్టపరమైన ప్రక్రియలు, పర్యావరణ ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు వ్యతిరేకతకు గురవుతోంది. ఒక రాష్ట్రం నీటి ప్రాజెక్టును కొత్తగా ప్రారంభించడమంటే అది పరస్పర అపనమ్మకానికి, నదీ జలాల పంచాయితీకి, అవకాశం లేకుండా ఉండాలి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ తమ ఆవశ్యకతలు సమర్పించుకుని, కేంద్ర ప్రభుత్వం పారదర్శక విచారణతో తేల్చాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం నీటి ప్రాజెక్టు అనేగాక, నీటి రాజకీయం, న్యాయం, సహకార పద్ధతుల పరీక్షగా భావించాలి. మిగతా రాష్ట్రాలకు ఇది ఒక ఉదాహరణ కావాలి. అవసరాల నేపథ్యంలో కూడా చట్టబద్ధతకు, సమగ్ర అనుమతులకు, సమన్వయానికి విలువ ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది. బనకచర్ల లిఫ్ట్ ప్రాజెక్టు దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు సాగునీటి శాపమా, లేక తెలంగాణకు నదీ హక్కుల అపహరణా అనే ప్రశ్న ఇప్పటికీ తేలలేదని చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు అమలు చేయకుండా రెండు రాష్ట్రాలకు మధ్య సంఘర్షణ కొనసాగే అవకాశం ఉంది. జలాలపై సమన్వయ, పారదర్శకత, న్యాయబద్ధమైన వాటా నిర్ణయాలు కేంద్రం ద్వారా తీసుకోవడం అత్యవసరం. రాష్ట్రాలు పరస్పరం నమ్మకం కలిగి పరిష్కార మార్గాలను అన్వేషించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ●

# ఇంజినీరింగ్ ఉద్యోగులు ఉక్కిరిబిక్కిరి

అయినేని సంతోష్ కుమార్

తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుంది ఇంజినీరింగ్ కళాశాల పరిస్థితి.వాళ్ల విద్యార్థుల నుంచి కట్టించుకునే ఫీజుల్లోనే ఉద్యోగుల జీతాలు చెల్లిస్తారని అంతా అనుకుంటారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాల ఫీజులచరిత్ర చూసినా అంతే. ఒక ఫీజుల దోపిడీ ఉన్నా అధ్యాపకులకు జీతాలు సరిగా ముట్టచెప్పుతున్న పాపాన ఏకాలేజీ లేదనెచెప్పాలి. అంతేసి మొత్తంలో ఫీజులు తీసుకున్నప్పుడు విద్యార్థులకు ఉద్యోగాలకు పనికొచ్చే మంచి చదువును చెప్పాలిన బాధ్యత కళాశాలల యాజమాన్యంపై ఉంది. ఫీజుల కౌంటర్‌లో విద్యార్థినీ విద్యార్థుల ముక్కుపిండి వసూలు చేయడమే తప్ప, వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కానీ, ఇంజినీర్లుగా తయారు చేయాలని కానీ వారికి ఏ కోశానా ఉండదు. తప్పనిసరి పరిస్థితుల్లో అప్పోసప్పో చేసి ఫీజులు కడ్తుంటారు విద్యార్థులు. తీరా చదువుల విషయానికొస్తే పట్టించుకునే వారుండరు. అలా ఎవరైనా ఉంటే వారిని బోధనావృత్తిలో ఉండనివ్వరు. ఇలాంటి పరిస్థితుల మధ్య ఇంజినీరింగ్ కళాశాలల ఉద్యోగుల ఉసురు తీస్తున్నారు యాజమాన్య పెత్తందార్లు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 ఇంజనీరింగ్ కళాశాలలుండగా వాటిలో 155 ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్నాయి. ఇక్కడ అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి సంఖ్య 50 వేలకి పైమాటే. పనిచేస్తున్న అధ్యాపకుల కష్టాలు వర్ణనాతీతం. 7వ వేతన సంఘ జీతాలు చెల్లించడం లేదు కానీ చెల్లిస్తున్నామంటూ తప్పుడు నివేదికలు తయారు చేసి గత పదిఏళ్ల నుంచి ఫీజులు పెంచుకుంటూవస్తున్నారు. దీనితో విద్యార్థులపై పెనుభారం పడుతుంది.ఇటు ఉద్యోగులకి జీతాలు రాక మానసికంగా ఆర్థికంగా బలహీనపడుతున్నారు. ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఆలోచించి అధ్యాపకులు జీతాలురాకున్నా పాఠాలు చెప్పడం ఆపడం లేదు.నేటి బాలలే రేపటిపౌరులు అన్న ఆలోచనతో విద్యార్థులకి నష్టం కలగకుండా విద్యా బోధన చేస్తూ వస్తున్నారు. కొన్ని కాలేజ్ లో 26 నెలలుగా జీతాలు చెల్లించడం లేదు కారణం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కావడం లేదని సాకు చూపుతూ జీతాలు చెల్లించడం లేదు.వాస్తవంగా విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వంచెల్లించే ఫీజు రీయింబర్స్మెంట్ రూ.35000 మాత్రమే మిగతా ఫీజు విద్యార్థినే చెల్లిస్తారు.అయినప్పటికీ ఉద్యోగుల జీతాలు చెల్లించడం లేదు అంతేకాకుండా చెల్లించే జీతాలు తాత్కాలిక జీతాలు మాత్రమే అవే చెల్లించకపోతే వారి జీవనం ఎలా గడుస్తుంది వారి నిత్యవసర వస్తువులు కొనుగోలు ఎలా ? ఇంటి అద్దెలు కట్టడం, వారి పిల్లల బడి ఫీజులు కట్టడం ఏ విధంగా సాధ్యమవుతుంది ?తెలంగాణ విద్యా హక్కు చట్టం 1982 చాప్టర్ 14 సెక్షన్ 84 ప్రకారం ప్రతినెల ఒక తేదీన జీతాలు చెల్లించాలని తెలియజేస్తుంది. ఒకవేళ చెల్లించినట్లయితే అట్టి వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకొవాలనీ, అంతే కాకుండా రూ.2000 అపరాధరుసుము చెల్లించాలని చట్టంలో తెలియజేస్తుంది. దీనిపై ప్రభుత్వాలు తగిన విచారణ చేపట్టాలని ఉద్యోగులు కోరుతున్నారు.మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిల పేరుతో కళాశాలల తనిఖీలు నిర్వహించింది. అట్టి కమిటీలకు తప్పుడు ధ్రువ పత్రాలు అనగా ఉద్యోగుల జీతాలకి సంబంధించి ఫామ్16, 26 ఏఎస్‌లు పారదర్శకంగా లేకపోవడం గమనార్హం. మరికొన్ని కళాశాలలో జేఎన్టీయూహెచ్ ఎఫ్ఎఫ్సిలు, ఏఐసిటిఈ ఆన్లైన్ తనిఖీలకోసం వేతన సంఘ జీతాలు ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి, కాలేజీలో ఉండే ఏటీఎం మెషిన్‌నుంచి డ్రా చేసుకోవడం ఒకఎత్తు, లేదా సెల్ఫ్ చెక్‌లద్వారా ప్రత్యక్షంగా తీసుకుంటున్నట్టు చూపిస్తారు. కానీ అక్కడ ఉద్యోగి లేకుండానే సెల్ఫ్ చెక్ డ్రా కావడం ఆశ్చర్యమే మరి. ప్రతి సంవత్సరం 700 కోట్లనుంచి 1000కోట్ల వరకు లావాదేవీలు జరుగుతాయి. అయిన దీనిపైన ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపి తగినచర్యలు తీసుకోవాలని ఉద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి సదరుబోర్డుకి ఫీజు రీయింబర్స్మెంట్ మళ్లించి దానిద్వారా ప్రతినెలా ఉద్యోగులకు జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీని ద్వారా విద్యార్థులకు సరైనటువంటి బోధన, విద్య అందుతుందని దానితో వారి భవిష్యత్తు ఎంతో బాగుంటుందని ఉద్యోగులు కోరుతున్నారు.మరొక విషయం ఏమిటంటే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం గానీ, ఉన్నత చదువులకు వెళ్లాలని ఉన్నప్పుడు ధ్రువపత్రాలను అడిగితే 23 నెలల జీతం కట్టించుకుంటున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. దీనితో వచ్చేజీతం చాలా తక్కువ అది ప్రతినెల ఉన్న నిత్యవసర ఖర్చులకే సరిపోతుంది అలాంటి సమయంలో మీరు అడిగినటువంటి డబ్బులను కట్టలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూనివర్సిటీలకు ఫిర్యాదు చేసిన ఒక నోటీస్ ఇచ్చిచేతులు దులుపుకుంటున్నారు.కానీ ఉద్యోగులకుమాత్రం న్యాయం జరగడంలేదు.ఇప్పటికైనా యూనివర్సిటీలు ఉద్యోగుల ఫిర్యాదు పైన స్పందించి ఉద్యోగులకు మేలు జరిగే విధంగా తగిన విచారణ చేపట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుకుంటున్నారు. చాలా కాలేజీల్లో 5 సంవత్సరాలు ఆపై సం ఒకే విద్యాసంస్థలో పనిచేసిన ట్లయితే గ్రాట్యుటీ చెల్లించాలి. కానీ చాలా కాలేజీలో అది చెల్లించకపోవడం గమనహరం. కొన్ని కాలేజీలు మాకు వర్తించదని చెపుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. గ్రాట్యుటీ యాక్ట్ 1972 ప్రకారంగా 50 లేదా 50కి పైగా మంది ఉద్యోగులు ఆయా సంస్థలో పనిచేసినట్లయితే వారికి గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారంగా అట్టి సంస్థలు ప్రతి ఉద్యోగికి గ్రాట్యుటీ చెల్లించాలి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వంస్పందించి ఉద్యోగులకు గ్రాట్యుటీ అందే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు. చాలా కాలేజీలో పరీక్షలకి సంబంధించిన ఇన్విజిలేషన్ డబ్బులు కూడా చెల్లించడం లేదని ఉద్యోగులువాపోతున్నారు. ఒక్కపరీక్షకి 3గంటల డ్యూటీ చేస్తే రూ.100రుసుం చెల్లిస్తారు.కానీ అది చెల్లించడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. దీనిపైన ఆయ యూనివర్సిటీలు స్పందించి వెంటనే ఉద్యోగులకి పరీక్షల నిర్వహణ రెమ్యూనరేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థులకి నాణ్యమైన విద్య అందాలంటే అధ్యాపకులు ఆర్థికంగా,మానసికంగా దృఢంగా ఉండాలి. ●

# నౌపాడ ఉప్పు రైతుల కష్టాల సాగు!

అప్పన్న గొనప

ఉప్పుసాగు జరిగే భూములలో అక్రమ మట్టి తవ్వకాలను ఆపకపోతే తీవ్ర పర్యావరణ సమస్యత తలెత్తుతుంది. ఉప్పు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడడమే కాకుండా, లోటు ఏర్పడుతుంది. రైతులకు జీనవోపాధి కరవవుతుంది. ప్రభుత్వం వీటిపై దృష్టిసారిస్తే తప్ప సమస్యకు పరిష్కారం దొరకదు. ఉప్పు సాగుకు అలవాటుపడిన ప్రాంతం శ్రీకాకుళం జిల్లా, నౌపాడలో దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉప్పు ఉత్పత్తిలో ముందంజలో కొనసాగుతోంది. ఇక్కడి ఉప్పు భూములపై ఆధారపడి వందలాది చిన్న రైతులు, కార్మికులు జీవనాధారాన్ని పొందుతున్నారు. అయితే, 2018 నుంచి ఈ ప్రాంతంలో ఉప్పు పరిశ్రమ తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీనివల్ల వేలాది కుటుంబాల జీవితం ప్రశ్నార్థకంగా మారింది. 2018లో నౌపాడలోని సుమారు 2,650 ఎకరాల ఉప్పు భూముల లీజు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం ఈ లీజులను పునరుద్ధరించక సాచివేత ధోరణిని అవలంబించడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. దీని ఫలితంగా ఉప్పు రైతులు ఉత్పత్తి కొనసాగించలేక తీవ్రంగా నష్టపోయారు. గతంలో నౌపాడ ప్రాంతంలో ప్రతి సంవత్సరం సుమారు 50వేల మెట్రిక్ టన్నుల ఉప్పు ఉత్పత్తి అయ్యేది. ఇప్పుడు అది 10,వేల నుండి 15,వేల టన్నులకే పరిమితమైంది. ఉప్పు ఉత్పత్తిలో వచ్చిన ఈ పెద్ద దెబ్బ కారణంగా సుమారు నాలుగు వేల కుటుంబాలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నాయి. ఉప్పు భూములపై ఇప్పుడు మరో తీవ్రమైన సమస్య ఏర్పడింది. అక్రమ మట్టితవ్వకం, అధికార అనుమతులు లేకుండానే నౌపాడ ఉప్పు భూముల నుండి మట్టిని తవ్వి, వాణిజ్య ప్రయోజనాల కోసం తరలిస్తున్నారు. రోజూ వందల ట్రాక్టర్ల ద్వారా మట్టి తీసుకెళుతున్నారు. ఈ మట్టి ప్రధానంగా ప్రైవేటు లేఅవుట్లు, గృహ నిర్మాణ ప్రాజెక్టుల కోసం ఉపయోగించబడుతోంది. దీని వల్ల ఉప్పు భూములు శాశ్వతంగా పాడవుతున్నాయి. భవిష్యత్‌లో ఈ భూముల్లో ఉప్పు సాగు చేయడం అసాధ్యమవుతోంది. ప్రజలు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు ఎటువంటి ప్రభావవంతమైన చర్యలు చేపట్టలేదు. పర్యావరణ పరిరక్షణ చట్టాలు, భూసంరక్షణ నిబంధనలు అన్నీ ఉల్లంఘించబడ్డా, స్థానికపాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. అక్రమ



మట్టికోసకాన్ని ఆపే ప్రయత్నాలు కనీసం ప్రారంభించకపోవడం ప్రజలను తీవ్రనిరాశకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో నౌపాడ ప్రజలు ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు ఉంచుతున్నారు. తక్షణమే లీజులు పునరుద్ధరించాలి. గతంలో ఉన్న లీజులను మరోసారి పొడిగింపు ద్వారా ఉప్పు ఉత్పత్తి తిరిగి పునరుద్ధరించవచ్చు. రైతులు, కార్మికులు మళ్లీ తమ పాత ఉపాధిని పొందగలుగుతారు. అక్రమ మట్టికోసకాన్ని తక్షణమే నిలిపివేయడం తప్పనిసరి. ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించే ప్రక్రియపై వెంటనే చర్యలు తీసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేయాలి. మూడవది - జీవనాధారం కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాలు, పింఛన్లు, స్వయం ఉపాధి పథకాలు ద్వారా వారికి జీవించడానికి సాధనాలు కల్పించాలి. ఈ సమస్య సామాన్యమైనది కాదని ప్రభుత్వ యంత్రాంగం గుర్తించడంఅవసరం. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదు. ఇది వందలాది కుటుంబాల జీవన సమస్య. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలకు స్పందించడమే ప్రభుత్వ కర్తవ్యం. ఉప్పు భూములపై అక్రమ మట్టికోసకాన్ని అడ్డుకోకపోతే ఇది తీవ్ర పర్యావరణ సమస్యగా మారే ప్రమాదం ఉంది. భూమి నాణ్యత దెబ్బతినడంతోపాటు ఉప్పు ఉత్పత్తికి అవసరమైన మట్టిశాఖలు పూర్తిగా నాశనమవుతాయి. ఇది భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం. నౌపాడ ప్రజలు న్యాయపరమైన మార్గాల్లో ఇప్పటికే అనేక దఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు. కానీ వాటికి ఇంకా సానుకూల ప్రతిస్పందన రాలేదు. వారి డిమాండ్లు సాధారణమైనవే. ఉపాధి కోసం, భూమి కోసం, జీవన గౌరవం కోసం ఈ డిమాండ్లు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, అది ప్రజల నమ్మకాన్ని పోగొట్టేలా మారుతుంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నౌపాడ ఉప్పు రైతుల సమస్యపై జాగ్రత్తగా స్పందించి, గట్టి చర్యలు తీసు కోవాలి. లీజు పునరుద్ధరణ, అక్రమ మట్టికోసకానికి ఆపేసే చర్యలు, ఆర్థిక ప్యాకేజీ లాంటి అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి. నౌపాడ ప్రజలు తమ హక్కుల కోసం న్యాయపరంగా, శాంతియుతంగా పోరాడుతున్నారు. ఇది కేవలం వారి జీవనాధారం కోసం కాదు, సమాజంలోని ప్రతి చిన్న రైతు, శ్రామికుడి న్యాయం కోసం చేసే పోరాటం. ఈ గొంతును వినిపించేందుకు మనందరం భాగస్వాములం కావాలి. ప్రభుత్వ యంత్రాంగం ఈ ప్రజల ఆశలకూ, సమస్యలకూ దోహదపడాలి. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరిరక్షణ కలుగుతుంది. ●

7-7Pg5.qxd:7-7Pg5.qxd 1/1/02 6:02 AM Page 1



# మ్యాడ్‌మ్యాన్ థియరీతో ట్రంప్ దూకుడు..

## అంతుచిక్కని అమెరికా అధ్యక్షుడి వైఖరిపై ప్రపంచదేశాల విమర్శలు!



**వాషింగ్టన్,జూలై 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి అధ్యక్ష పదవిలో అనుసరిస్తున్న అనూహ్య వైఖరి ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇరాన్‌పై దాడి చేస్తారా అని గత నెల అడిగినప్పుడు, "చేయొచ్చు, చేయకపోవచ్చు. నేనేం చేస్తానో ఎవరికీ తెలియదు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. చర్చలకు రెండు వారాల సమయం ఇస్తున్నట్లు ప్రపంచాన్ని నమ్మించి, ఆ తర్వాత ఉన్నట్లుండి బాంబులతో విరుచుకుపడ్డారు. ఇదే ఆయన నూతన విదేశాంగ విధానం. రాజకీయ నిపుణులు దీనిని 'మ్యాడ్‌మ్యాన్ థియరీ'గా అభివర్ణిస్తున్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌కు చెందిన ఒక ప్రొఫెసర్ ప్రకారం, "రిచర్డ్ నిక్సన్ తర్వాత అత్యంత కేంద్రీకృత విదేశాంగ విధానాన్ని ట్రంప్ రూపొందించారు. దీనివల్ల అన్ని నిర్ణయాలు ట్రంప్ వ్యక్తిగత అభిరుచులు, స్వభావంపైనే ఆధారపడి ఉంటాయి." తన అంతుచిక్కని తత్వాన్ని ట్రంప్ ఒక రాజకీయ ఆస్తిగా, వ్యూహాత్మక అస్త్రంగా మార్చుకున్నారు. తాను మానసికంగా ఎలాంటి చర్యకైనా సిద్ధమని శత్రువులను నమ్మించి, వారి నుంచి ప్రయోజనాలు పొందడమే ఈ సిద్ధాంతం యొక్క ముఖ్యఉద్దేశం. ట్రంప్ విధానం మిత్రదేశాలపై బాగానే పనిచేస్తోందనడానికి నాటో దేశాలే నిదర్శనం. నాటో చార్టర్‌లోని ఆర్టికల్ 5 ప్రకారం ఒక దేశంపై దాడి జరిగితే అన్ని సభ్యదేశాలు రక్షించాలి. ఈ నిబద్ధతపైనే ట్రంప్ మొదట సందేహాలు రేకెత్తించారు. కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా కలవాలని అవమానించారు. డెన్మార్క్ పరిధిలోని గ్రీన్‌లాండ్‌ను సైనిక బలంతో స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో భయపడిన నాటో సభ్య దేశాలన్నీ తమ రక్షణ వ్యయాన్ని జీడీపీలో 2.5 నుంచి ఏకంగా ఐదుశాతానికి కి పెంచాయి. దశాబ్దాలుగా ఏ అమెరికా అధ్యక్షుడు సాధించలేనిది ట్రంప్ సాధించారని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే లాంటి నేతలు ఆయన్ను పొగడ్తలతో ముంచెత్తారు. అయితే, ఈ మ్యాడ్ మ్యాన్ థియరీ శత్రుదేశాలపై పనిచేస్తుందా అన్నదే అసలు ప్రశ్న. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ట్రంప్ బెదిరింపులకు గానీ, పొగడ్తలకు గానీ లొంగడం లేదు. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేందుకు పుతిన్ సిద్ధంగా లేరని ట్రంప్ నిరాశ వ్యక్తం చేశారు. ఇక ఇరాన్ విషయంలో ట్రంప్ తీసుకున్న అనూహ్య నిర్ణయం మరింత ఎదురుదెబ్బ తీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా దాడితో ఇరాన్ మరింత పట్టుదలగా అణ్వాయుధాన్ని తయారుచేసుకునే అవకాశం ఉందని బ్రిటన్ మాజీ విదేశాంగ మంత్రి విలియం హేగ్ అభిప్రాయపడ్డారు. సద్దాం హుస్సేన్, గడాఫీలకు పట్టిన గతే తమకు పట్టకూడదంటే అణ్వాయుధం ఎకైక మార్గమని ఇరాన్ భావించవచ్చని పేర్కొంటున్నారు. ట్రంప్ అనూహ్య వైఖరి వల్ల మిత్రదేశాలు తాత్కాలికంగా లొంగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాపై నమ్మకాన్ని కోల్పోతున్నాయి. అమెరికాను నమ్మదగిన మధ్యవర్తిగా చూడలేని పరిస్థితి వస్తోందని, ఇది అమెరికా ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదాన్ని తెచ్చిపెడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, ఐరోపా దేశాలు రక్షణ పరంగా అమెరికాపై ఆధారపడకుండా స్వతంత్రంగా ఎదగాలని పిలుపునిచ్చారు. మొత్తం మీద, ట్రంప్ అంతుచిక్కని అస్త్రం కొందరిపై పనిచేస్తున్నా, దీర్ఘకాలంలో అమెరికా విశ్వసనీయతను దెబ్బతీసి, ప్రపంచ రాజకీయ సమీకరణాలను శాశ్వతంగా మార్చేస్తుందన్నప్రచారం ప్రపంచదేశాల్లో పతాకస్థాయిలో కొనసాగుతోంది.

## ఎలాన్ మస్క్ ప్రకటించిన 'ది అమెరికా పార్టీ'

### దేశంలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదు: మస్క్



**వాషింగ్టన్, జూలై 6:** ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. 'ది అమెరికా పార్టీ' స్థాపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం ప్రజాస్వామ్యం లేదని మస్క్ పేర్కొన్నారు. ప్రజలకు స్వేచ్ఛ ఇచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' కు ఆమోదం తెలిపితే కొత్త పార్టీ ప్రకటిస్తానని ఇటీవల మస్క్ చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అనుకున్నట్లుగానే ఆయన కొత్త పార్టీ పేరును వెల్లడించారు. గతంలో ఎక్స్‌లోనూ మస్క్ పార్టీ పెట్టే అంశంపై ఓటింగ్ నిర్వహించారు. ఆసక్తికరంగా 80 శాతం మంది దీనికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ క్రమంలో అప్పట్లోనే 'ది అమెరికా పార్టీ' అంటూ ఆయన చేసిన పోస్ట్ చర్చనీయాంశమైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కల నెలవేరింది. రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రతిష్ఠాత్మకంగా భావించి తీసుకొచ్చిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టంగా మారింది. ఇప్పటికే కాంగ్రెస్‌ని ఉభయసభల ఆమోదం పొందిన ఈ బిల్లు దేశ స్వాతంత్ర్య దినోత్సవం రోజైన శుక్రవారం అధ్యక్షుడి సంతకంతో చట్టరూపు సంతరించుకుంది. ట్రిలియన్ల కొద్దీ డాలర్ల పన్ను మినహాయింపులతోపాటు 1.2 ట్రిలియన్ డాలర్ల విలువైన మెడిక్ ఎయిడ్, ఆహార కూపన్ల కోతకు ఉద్దేశించిన చట్టమిది. దీంతోపాటు వలస సేవల విభాగానికి ఇది మరిన్ని నిధులను అందించనుంది. కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం అంచనాల ప్రకారం పదేళ్లలో 3.3 ట్రిలియన్ల ద్రవ్య లోటును తీర్చనుంది. అదే సమయంలో 1.2 కోట్ల మంది ఆరోగ్య బీమాకు దూరమవుతారు.

## దలైలామా నిర్ణయానికే భారత్ మద్దతు

### ఆయన వారసుని ఎంపిక విషయంలో స్పష్టం చేసిన కేంద్రమంత్రి రిజిజు

**న్యూఢిల్లీ, జూలై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా వారసుడి ఎంపిక విషయంలో చైనాకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ విషయంలో బయటి శక్తుల జోక్యాన్ని సహించేది లేదని, దలైలామా సంస్థ తీసుకునే నిర్ణయానికే తమ పూర్తి మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ఆదివారం జరిగిన దలైలామా 90వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దలైలామా వారసుడిని బీజింగ్ ఆమోదించిన పద్ధతుల ప్రకారమే ఎంపిక చేయాలని, టిబెట్ సంబంధిత విషయాల్లో భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలని ఇటీవల చైనా విదేశాంగ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో కిరణ్ రిజిజు చైనాకు గట్టి కౌంటర్ ఇచ్చారు. "దలైలామా సంస్థ, దాని సంప్రదాయాలు, కట్టుబాట్ల ప్రకారం తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం పూర్తిగా కట్టుబడి ఉంటాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది భక్తుల తరఫున నేను ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో రిజిజు మాట్లాడుతూ, "దలైలామా కేవలం ఒక ఆధ్యాత్మిక గురువు మాత్రమే కాదు. ప్రాచీన విజ్ఞానానికి, ఆధునిక ప్రపంచానికి మధ్య ఆయనొక సజీవ వారధి" అని కొనియాడారు. ఖిఆర్యభూమిఖిగా భావించే మన దేశంలో ఆయన ఉండటం మనందరికీ ఆశీర్వాదమని పేర్కొన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దలైలామా మాట్లాడుతూ, "మేం మా దేశాన్ని కోల్పోయి, భారత్‌లో ప్రవాస జీవితం గడుపుతున్నప్పటికీ ఇక్కడి నుంచే ఎంతో మందికి సేవ చేయగలుగుతున్నాను. తన వారసుడిని, తాను స్థాపించిన భారత ఆధారిత 'గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్' ఎంపిక చేస్తుందని, ఇందులో బయటిశక్తుల జోక్యం ఉండదని దలైలామా ఇప్పటికే తేల్చిచెప్పడం గమనార్హం. షిమ్లా సమీపంలోని దోర్జిడాక్ మొనాస్టరీలో కూడా టిబెటన్ బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# బుద్ధుని బోధనలతోనే సన్మార్గం

### పుట్టిన రోజు సందేశంలో దలైలామా



**దర్మశాల, జూలై 6:** టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా తన 90వ పుట్టినరోజు సందర్భంగా హృదయపూర్వక సందేశాన్ని ఎక్స్‌లో పంచుకున్నారు. కరుణ, జాలి కలిగిన మంచి హృదయంతో జీవించడం వల్ల మనశ్శాంతిని పొందగలం అని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల అనే కొండ పట్టణంలో నివసించే దలైలామా తాను ఒక సాధారణ బౌద్ధ సన్యాసినని, పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఇష్టం లేదని అన్నారు. నా 90వ పుట్టినరోజు సందర్భంగా టిబెట్‌తో సహా అనేక ప్రదేశాలలో శ్రేయోభిలాషులు పుట్టిన రోజు వేడుకల కోసం గుమిగూడుతున్నారని నేను అర్థం చేసుకున్నాను. మీలో చాలామంది కరుణ, పరోపకారానికి ఉన్న ప్రాముఖ్యాన్ని హైలైట్ చేసే కార్యక్రమాలలో పాల్గొనడానికి ఈ సందర్భాన్ని ఉపయోగించుకుంటున్నారని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. మీరు నా పుట్టినరోజును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున నేను కొన్ని ఆలోచనలను పంచుకోవాల నుకుంటున్నాను. మానవ విలువలు, మత సామరస్యాన్ని ప్రోత్సహించడం, మనస్సు భావోద్వేగాల పనితీరును వివరించే పురాతన భారతీయ జ్ఞానం టిబెటన్ సంస్కృతి వారసత్వంపై దృష్టి పెట్టడం వంటి నా నిబద్ధతలపై నేను దృష్టి సారిస్తాను. మనశ్శాంతి కరుణకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రపంచానికి దోహదపడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. బుద్ధుని బోధనలు, శాంతిదేవ వంటి భారతీయ గురువుల ద్వారా తన దైనందిన జీవితంలో దృఢ సంకల్పం, ధైర్యాన్ని పెంపొందించుకుంటానని పేర్కొన్నారు. మరోవైపు, ప్రధాని మోదీ దలైలామా 90వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రెజిల్‌లోని రియో డిజనీరోలో ఉన్న ప్రధాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దలైలామా మంచి ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షు కోసం ప్రార్థనలు చేస్తున్నాం. దలై లామాకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడంలో నేను 1.4 బిలియన్ల భారతీయులతో కలిసి ఉన్నానని ప్రధాని మోదీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆయన ప్రేమ, కరుణ, సహనం, నైతిక క్రమశిక్షణకు శాశ్వత చిహ్నంమని, మతాలకు అతీతంగా ఇచ్చే సందేశాలు ప్రజలను ప్రభావితం చేస్తుందన్నారు. అదే సమయంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా దలైలామాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఆయన స్ఫూర్తిని నింపుతూనే ఉండాలని ఆయన అన్నారు.

## దలైలామా వారసుని ఎంపికలో పూర్తిగా చైనాకే అధికారం

### భారత్‌లో చైనా రాయబారి జుఫెయిహాంగ్

**న్యూఢిల్లీ, జూలై 6:** టిబెటన్ బౌద్ధ గురువు దలైలామా పునర్జన్మ అంశంపై మరోసారి వివాదం రాజుకుంది. ఈ విషయంలో దలైలామాకు ఎలాంటి అధికారం లేదని, ఆయనే తుది నిర్ణయం తీసుకోలేరని భారత చైనా రాయబారి జు ఫెయిహాంగ్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా వైఖరిపై భారత ప్రభుత్వం, టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా స్పందించాయి. టిబెటన్ బౌద్ధమతంలో లివింగ్ బుద్ధా పునర్జన్మ అనేది 700 ఏళ్లకు పైగా కొనసాగుతున్న ఒక చారిత్రక, మతపరమైన సంప్రదాయమని ఫెయిహాంగ్ తన ఎక్స్ ఖాతాలో తెలిపారు. ఈ వ్యవస్థను కొనసాగించాలా వద్దా అని నిర్ణయించే అధికారం 14వ దలైలామాకు లేదని ఆయన స్పష్టం చేశారు. చైనా చట్టాలు, మతపరమైన ఆచారాల ప్రకారమే పునర్జన్మ ప్రక్రియ జరగాలని చైనా విదేశాంగ శాఖ కూడా గతంలోనే తేల్చిచెప్పింది. చైనా వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. మత విశ్వాసాలు,నమ్మకాలకు సంబంధించిన విషయాల్లో తాము జోక్యం చేసుకోబోమని విదేశాంగ శాఖఅధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అయితే, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాత్రందీనిపై భిన్నంగా స్పందించారు. దలైలామా పునర్జన్మ పూర్తిగా మతపరమైన అంశమని, దీనిపై నిర్ణయం తీసుకునే హక్కు కేవలం ఆయనకు,బౌద్ధ సంప్రదాయాలకు మాత్రమే ఉందని స్పష్టంచేశారు. ఈ విషయంలో ఇతరుల జోక్యానికి తావులేదని ఆయన అన్నారు. ఆదివారం 90వ పుట్టినరోజు తరుణంలో ఈ వివాదం మళ్లీతెరపైకి రావడం గమనార్హం. ఇదిలా ఉండగా, చైనా చర్యలను టిబెట్ ప్రవాస ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. టిబెటన్ల గుర్తింపును చెరిపేసేందుకు చైనా "సాంస్కృతిక మారణహోమానికి" పాల్పడుతోందని ప్రవాస ప్రభుత్వ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ ఆరోపించారు.

## ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ముగిశాక తొలిసారి కనిపించిన ఖమేనీ



**టెహ్రాన్, జూలై 6:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య 12 రోజులపాటు భీకర యుద్ధం జరిగిన సంగతి తెలిసిందే. రెండు దేశాలు హోరాహోరీగా క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసుకున్నాయి. దాదాపు 12 రోజులపాటు ఈ యుద్ధం కొనసాగింది. 12 రోజుల తర్వాత రెండు దేశాలు కాల్పుల విరమణకు వచ్చాయి. 10 రోజుల కిందట ఈ ఒప్పందం జరిగింది. అయితే, యుద్ధం కారణంగా ఇరాన్ బాగా నష్టపోయింది. వందల మంది చనిపోయారు. యుద్ధంలో 900 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఇరాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఎక్కడ కూడా కనిపించలేదు. చాలా రోజుల తర్వాత అయుతుల్లా బయట కనిపించారు. శనివారం మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. టెహ్రాన్‌లోని ఇమామ్ ఖమేనీ మసీదులో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియో అయతుల్లా కుర్చీ దగ్గరకు రాగానే అక్కడి జనం పైకిలేచి ఆయనకు జేజేలు కొడుతూ ఉన్నారు. ఆయన కుర్చీలో కూర్చున్నా జేజేలు మాత్రం ఆగలేదు. 41 సెకన్ల ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కాగా, అయతుల్లా ఖమేనీ 1989లో ఇరాన్‌లో అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇరాన్ అణుబాంబు తయారీకి అమెరికా పూర్తి వ్యతిరేకంగా మారిపోయింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్ దేశానికి పూర్తి మద్దతు ప్రకటించింది. ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు సైతం చేసింది.

## భారత్‌పై పాకిస్థాన్ పిఎం మళ్లీ విషపూరిత వ్యాఖ్యలు



**ఇస్లామాబాద్, జూలై 6:** పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ మరోసారి భారతదేశంపై విషం కక్కారు. భారతదేశం రెచ్చగొట్టకుండానే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని, ప్రాంతీయ శాంతికి భంగం కలిగించడానికి పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఉపయోగిస్తోందని ఆయన ఆరోపించారు. మరోసారి కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. లష్కర్‌తో సంబంధం ఉన్న ఒక సంస్థ పహల్గామ్ దాడికి బాధ్యత వహించినప్పటికీ భారతదేశం సౌమ్యంగా ఉన్నట్లు నటిస్తూనే శత్రుత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన ఆరోపిం చారు. అలాగే గాజా, ఇరాన్‌లలో 'అమాయక ప్రజలను' లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆయన ఖండించారు. అజర్‌బైజాన్‌లో జరిగిన ఆర్థిక సహకార సంస్థ (ఇసిఒ) శిఖరాగ్ర సమావేశంలో చేసిన ప్రసంగంలో షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అజర్‌బైజాన్ పాకిస్థాన్‌కు మద్దతు ఇచ్చింది.

అంతర్జాతీ వేదికపై పాకిస్థాన్ మరోసారి ఇండియాపై తన అక్కసు వెళ్లగక్కింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దురదృష్టకరమని షెహబాజ్ అభివర్ణించారు. కానీ అదే సమయంలో భారతదేశం ప్రాంతీయ శాంతిని అస్థిరపరుస్తోందని ఆరోపించారు. కానీ, పాకిస్థాన్ ఉగ్రవాదులను ఎలా పెంచి పోషిస్తుందో ఆ దేశ సైన్యం ఉగ్రమూకలను రక్షించేందుకు శక్తివంచన లేకుండా ఎలా కృషి చేస్తున్నదో ప్రపంచానికంతా తెలిసిందే. నలుగురిలో నవ్వులపాలవుతామని తెలిసినా సిగ్గువిడిచి అంతర్జాతీయ వేదికలపై భారతదేశంపై నీచమైన ఆరోపణలు చేస్తూనే ఉంది దాయాది దేశం. ఒక పక్కఉగ్రవాదాన్ని భారతదేశంపైకి ఎగదోస్తూనే శాంతిమంత్రం పఠిస్తున్న పాక్ ప్రధాని షెహబాజ్ ధైర్యం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తోంది.

**ఇజ్రాయెల్ దాడులను ఖండించిన షరీఫ్**

ఇరాన్‌పై ఇటీవల జరిగిన ఇజ్రాయెల్ వైమానిక దాడులను కూడా పాక్ ప్రధాని షరీఫ్ తీవ్రంగా ఖండించారు. దీనిని దురాక్రమణ చర్యగా అభివర్ణించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ఇజ్రాయెల్ జూన్‌లో ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుకార్యక్రమం తమ ఉనికికి ముప్పుగా మారుతుందని ఇజ్రాయెల్ భావించడమే కారణం. 12 రోజుల యుద్ధం తర్వాత ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఈ పోరులో 600 మందికిపైగా ఇరానియన్లు మరణించారు.

## శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ లేకుంటే కాశ్మీర్ భారత్‌లో కలిసేదేకాదు..

### గుజరాత్‌లో హోంమంత్రి అమిత్‌షా



**ఆనంద్(గుజరాత్), జూలై 6:** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ లేకపోతే కశ్మీర్ భారత్‌లో కలిసేది కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఆదివారం ఆయన జయంతి సందర్భంగా గుజరాత్ లోని ఆనంద్‌లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశానికి ముఖ్యంగా జమ్ముకశ్మీర్ కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే భారత రాజ్యాంగంలోని 370ఆర్టికల్‌ను శ్యామా ప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. కశ్మీర్‌కు స్వయంతప్రతిపత్తి కల్పించకుండా భారత్‌లోనే పూర్తిగా విలీనం చేయాలని వాదించారు. ఈ రోజు చాలా ముఖ్యమైన రోజు. 1901లో బెంగాల్‌లో పుట్టిన శ్యామా ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాద నాయకుడు. దేశ ప్రజలు ఆయనను జమ్ముకశ్మీర్‌తో అనుసంధానిస్తున్నారు. అది నిజమే ఎందుకంటే ఆయన లేకపోతే కశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉండేది కాదు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ ఛలెంగే అంటూ నినాదాలు చేస్తూ కశ్మీర్ కోసం తనప్రాణాలను అర్పించారు. అలాగే బెంగాల్ ఈ రోజున భారత్‌లో భాగంగా ఉండటానికీ కూడా శ్యామా ప్రసాద్ ముఖర్జీ, స్వామి ప్రణవానందకే పూర్తి క్రెడిట్ చెందుతుంది అని అమిత్‌షా అన్నారు. ఇక 10 మందితో ప్రారంభించిన భారతీయ జనసంఘ్ ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అమిత్‌షా పేర్కొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గాన్ని బుజ్జగించే విధానానికి నిరసనగా ఆయన రాజీనామా చేశారు. ఆ తర్వాత భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. ఇది భారతీయ సంస్కృతి, ప్రయోజనాలకు కోసం అంకితమైన పార్టీగా దీనిని తీసుకొచ్చారు. నాడు 10మందితో ప్రారంభమై, నేడు 12 కోట్ల మంది సభ్యులతో అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ సందర్భంగా ఆయనకు నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాఖి అని అమిత్ షా చెప్పారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల, సరఫరా శాఖ మంత్రిగా చేరారు. ఆ పదవిలో ఉండగా, చిత్తరంజన్ లోకోమోటివ్ ఫ్యాక్టరీ, సింద్రి ఫర్టిలైజర్ కార్పొరేషన్, హిందుస్థాన్ వంటి దిగ్గజ సంస్థలుప్రారంభించి, భారత పారిశ్రామిక వృద్ధికి బలమైన పునాది వేసే సంస్థలను స్థాపించారు. ఆ తర్వాత వచ్చిన విభేదాల కారణంగా తన పదవికి రాజీనామాచేసి 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. లియాకత్ అలీఖాన్‌తో జరిగిన దిల్లీఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ముఖర్జీ 1950,ఏప్రిల్ 6న కేంద్ర మంత్రివర్గానికి రాజీనామాచేశారు.1953లో కశ్మీర్‌లో సందర్శించేందుకు వెళ్లినప్పుడు అక్కడు అరెస్ట్ చేశారు. జైలులో ఉండగానే జూన్ 23న మరణించారు.

## హత్యారోపణలపై ఆప్ ఎమ్మెల్యే అరెస్టు



**అహ్మదాబాద్, జూలై 6:** గుజరాత్‌కు చెందిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేశారు. హత్యాయత్నం తో పాటు పలు సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఆప్ ఎమ్మెల్యే అరెస్ట్ నేపథ్యంలో ఆయన నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నర్మదా జిల్లాలోని దేడియాపడా నియోజకవర్గం పరిధిలో శనివారం ఒక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చైతర్ వాసవ ఇందులో పాల్గొన్నారు. సమన్వయ కమిటీలో సభ్యుడిగా తనను నియమించకపోవ దంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సగ్బారా తాలూకా పంచాయతీ మహిళా అధ్యక్షురాలిని దుర్భాషలాడారు. కాగా, దేడియాపడ తాలూకా పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ జోక్యం చేసుకున్నాడు. దీంతో ఎమ్మెల్యే చైతర్ మొబైల్ ఫోన్ విసిరడంతో అతడి తలకు గాయమైంది. ఆ తర్వాత గ్లాస్‌తో దాడి చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అయితే పగిలిన గాజు గ్లాస్ పెంకుతో తనను చంపుతానని ఎమ్మెల్యే చైతర్ వాసవ బెదరించినట్లు పంచాయతీ అధ్యక్షుడు సంజయ్ వాసవ ఆరోపించాడు. అక్కడి నుంచి తప్పించుకుని వచ్చినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కార్యాలయంలోని కుర్చీని కూడా ఆ ఎమ్మెల్యే ధ్వంసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. మరోవైపు హత్యాయత్నంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం రాత్రి వేళ ఎమ్మెల్యే చైతర్ వాసవను అరెస్ట్ చేశారు. దీంతో దేడియాపడాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యం లో జనం గుమిగూడటంపై ఆంక్షలు విధించారు.

## ఆస్తికోసం అత్తను చంపించిన కోడలు!



**లక్నో, జూలై 6:** ఒక మహిళ ఆస్తి కోసం తన అత్తను చంపింది. ఆమె నగలను చోరీ చేసింది. మహిళ సోదరి, ఆమె ప్రియుడు దీనికి సహకరించారు. ఈ హత్యపై దర్యాప్తు చేసిన పోలీసులు షాక్ అయ్యారు. అత్తను చంపిన కోడలికి ఆమె భర్త సోదరులతో వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుసుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 24న కుంహారియా గ్రామానికి చెందిన 54 ఏళ్ల సుశీలా దేవి ఆమె ఇంట్లో అనుమానాస్పదంగా మరణించింది. రూ.8 లక్షల విలువైన ఆమె నగలు చోరీ అయ్యాయి. కాగా, కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కోడలైన పూజ తన సోదరి కమల, ఆమె ప్రియుడు అనిల్ వర్మతో కలిసి అత్త సుశీలా దేవిని హత్య చేసినట్లు తెలుసుకున్నారు. దీంతో పూజ, ఆమె సోదరిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న అనిల్ నగలు అమ్మేందుకు ప్రయత్నించగా ఎన్‌కౌంటర్ చేసి పట్టుకున్నారు. చోరీ చేసిన నగలు, తుపాకీ, బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఉమ్మడి భూమిలోని తన వాటా అమ్మి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు వెళ్లాలని పూజ భావించిందని పోలీస్ అధికారి తెలిపారు. అత్త సుశీలా దేవి అభ్యంతరం చెప్పడంతో ఆమె అడ్డు తొలగించుకునేందుకు సోదరి, ఆమె ప్రియుడితో కలిసి హత్య చేసిందని చెప్పారు. కాగా, పూజ భర్త మరణించడంతో ఝాన్సీలో ఉన్న మరిది కళ్యాణ్ సింగ్‌తో సహజీవనం చేసిందని పోలీస్ అధికారి తెలిపారు. ఆరేళ్ల కిందట అతడు చనిపోగా మరో మరిది సంతోష్‌తో కూడా సంబంధాన్ని ఆమె కొనసాగించిందని చెప్పారు. అతడి ద్వారా ఆడ పిల్లను కన్నదని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో తొమ్మిది నెలల కిందట సంతోష్ భార్య తన పుట్టింటికి వెళ్లిందని చెప్పారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## హిమాచల్‌ను ముంచెత్తిన వరదలు, 75కి పెరిగిన మృతుల సంఖ్య

**సిమా, జూలై 6:** హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రకృతి ప్రకోపానికి మండి జిల్లాలో మృతుల సంఖ్య 75కు చేరడం తీవ్ర విషాదాన్ని నింపింది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న కుండపోత వానల కారణంగా కొండచరియలు విరిగిపడుతుండగా, మెరుపు వరదలతో జనజీవనం స్తంభించిపోయింది. ఈ విపత్తు కారణంగారాష్ట్రంలో 240కి పైగా రహదారులు పూర్తిగామూతపడ్డాయి. వాటిలో అత్యధికంగా 176రోడ్లు ఒక్క మండి జిల్లాలోనే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భారీ వర్షాలతో సహాయక చర్యలకుకూడా తీవ్ర ఆటంకం కలుగుతోందనిఅధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఒక్కరోజులోనే 115నుంచి 204 మిల్లీమీటర్ల అత్యంత భారీ వర్షపాతం నమోదైంది.



## బ్యాంక్ ఆఫ్ లండన్ పక్కనే చైనా స్పై సెంటర్!

**లండన్, జూలై 6:** లండన్‌లో చైనా నిర్మించతలపెట్టిన భారీ దౌత్యకార్యాలయం ఇప్పుడు యుకెకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ విషయాన్ని డెయిలీ మెయిల్ పత్రిక కథనంలో పేర్కొంది. టవర్ లండన్ సమీపంలోని రాయల్ మింట్ వద్ద ఇది ఉండటమే దీనికి కారణం. గతంలో యుకె నిఘా సంస్థ ఎంఐ 5, స్కాట్లాండ్ యార్డ్ హెచ్చరించడంతో చైనా కార్యాలయానికి అనుమతులు నిలిపివేశారు. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ పునరుద్ధరించారు. సున్నితమైన ఫైనాన్షియల్ సెంటర్ సమీపంలో చైనా దౌత్యకార్యాలయం నిర్మించడంపై బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి అభ్యంతరాలను పంపింది. చైనా దౌత్యకార్యాలయ స్థలం అత్యంత సమీపంలోనే మూడు భారీ డేటా సెంటర్లు, స్టాక్ ఎక్స్ఛేంజి కూడా ఉన్నాయి. చైనా చేపట్టిన నిర్మాణంలో బేస్‌మెంట్ సూట్లు, సొరంగం ఉన్నట్లు కూడా గతేడాది వార్తలొచ్చాయి. గూఢచర్యం కోసం అవసరమైన నిర్మాణాలు చేస్తోందని డెయిలీ మెయిల్ వెల్లడించింది. ఈ భవనంలోని కల్చరల్ ఎక్స్ఛేంజి విభాగాన్ని మాత్రం యుకె అధికారుల తనిఖీ నుంచి మినహాయించాలని చైనా అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా గూఢచర్యం కోసం వాడే వాటిని కల్చరల్ ఇంట్రెస్ట్స్, ఎక్స్ఛేంజిగా పేర్కొంటారని అమెరికాకు చెందిన మాజీ సెక్యూరిటీ అధికారి వెల్లడించారు.

**ఏమిటీ మెగా ఎంబసీ..**

2018లో బ్రిటన్ రాయల్ మింట్‌కు చెందిన 5.4 ఎకరాల భూమిని చైనా కొనుగోలు చేసింది. 1809-1967 మధ్యలో బ్రిటన్ రాయల్ మింట్‌లో ఇది భాగమే. అంతకుముందు బ్లాక్ డెత్‌ప్లేగు సమాధులు ఇక్కడున్నాయి. రాయల్ నేవీ కూడా కొన్నాళ్లు ఈ స్థలాన్ని వినియోగించుకొంది. ఇది టవర్ ఆఫ్ లండన్‌కు అత్యంత సమీపంలోనే ఉంది. బ్రిటన్ రాజకుటుంబం ఈ ప్రదేశాన్ని రియల్ ఎస్టేట్ డెవలపర్లకు విక్రయించింది. దీంతో చైనా కొనుగోలు చేయడం తేలికైంది. దీనిని ఐరోపాలోనే అతిపెద్ద దౌత్య కార్యాలయంగా నిర్మించాలని బీజింగ్ నిర్ణయించింది. ఇందులో 225 ఇళ్లు, కల్చరల్ ఎక్స్ఛేంజి భవనం కూడా ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది. వాషింగ్టన్ డిసిలోని దౌత్యకార్యాలయం కంటే ఇది రెండు రెట్లు పెద్దగా ఉంటుంది. కొన్ని నెలల క్రితం చైనా దౌత్యకార్యాలయం నిర్మాణంపై ఆందోళనలు కూడా జరిగాయి.

7-7Pg6exHMNWJQE.qxd:7-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



## ఆగస్టు 17 నుండి కాణిపాకం బ్రహ్మోత్సవాలు

**కాణిపాకం, జూలై 6 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఆగస్టు 27 నుండి స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా ఆలయంలో 21 రోజుల పాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతుంటాయి. ఇందులో భాగంగా ఆగస్టు 27న వినాయకచవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవతో ప్రారంభమయ్యే నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 5న జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో ముగుస్తాయి. అలాగే 6న అధికార నంది వాహనంతో ప్రారంభమయ్యే ప్రత్యేక ఉత్సవాలు 16న జరిగే తెప్పోత్సవంతో ముగియనుంది. ఈమేరకు ఆగస్టు 27న వినాయక చవితి, 28న ధ్వజారోహణం, హంసవాహనసేవ, 29న బంగారు నెమలివాహన సేవ, 30న మూషికవాహన సేవ, 31న బంగారు చిన్నశేషవాహనం, బంగారు పెద్ద శేశవాహనసేవ, సెప్టెంబర్ 1న చిలుక వాహనం (పగలు), వృషభవాహనసేవ (రాత్రి), 2న గజవాహన(ఏనుగు)సేవ, 3న రథోత్సవం, 4న బిక్షాండి, తిరుకళ్యాణం, అశ్వవాహన సేవ, 5న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవ జరుగనుంది. అదేవిధంగా ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 6న అధికార నందివాహనసేవ, 7న రావణ బ్రహ్మ వాహనసేవ, 8న యాళి వాహనసేవ, 9న సూర్యప్రభ వాహనసేవ, 10న చంద్రప్రభ వాహనసేవ, 11న కల్పవృక్ష వాహనసేవ, 12న విమానోత్సవం, 13న పుష్పంల్లకిసేవ, 14న కామధేనువాహనం,15న పూలంగిసేవ, 16న తెప్పోత్సవం జరుగనుంది. ఈ ఉత్సవాలను విజయవంతం చేయడానికి ఆదివారం ఉభయదారుల సమావేశం నిర్వహించి ఏర్పాట్లుపై చర్చించారు.

## ఇస్లామిక్ ఉగ్రవాదుల మూలాలపై సమగ్ర విచారణ




**పుంగనూరు రూరల్, జూలై 6, ప్రభాతవార్త:** రాయచోటిలో పట్టుబడిన ఇస్లామిక్ ఉగ్రవాదుల యొక్క మూలాలపై సమగ్ర విచారణ జరపాలని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు పి అయూబ్ ఖాన్ డిమాండ్ చేశారు. బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకేంద్రం రాయచోటిలో ఇటీవల అరెస్టు అయిన ఇస్లామిక్ ఉగ్రవాదులు అబూబకర్ సిద్ధికి,మహమ్మద్ అలీ యొక్క మూలాలపై జిల్లా పోలీసు యంత్రాంగం దృష్టి సారించాలని సూచించారు. అరెస్టు కాబడిన ఇస్లామిక్ ఉగ్రవాదులు మరింత మంది స్లీపర్ సెల్స్ ఇస్లామిక్ ఉగ్రవాదులను తయారు చేసి ఉంటారని వీరి మూలాల పై పరిశోధన చేయాలని డిమాండ్ చేశారు. మత విద్వేషాలు నూరిపోసి సంఘవిద్రోహులుగా మార్చిఉండవచ్చునని బిజెపి అనుమా నిస్తోంది. భారత దేశాని అస్థిరపరిచే వ్యూహంలో భాగమే ఈ స్లీపర్ సెల్స్ ఉద్దేశమని, దొరికిన ఇస్లామిక్ తీవ్రవాదులు ఆషామాషీ వ్యక్తులు కాదు అని వీరి గత చరిత్ర బట్టి తెలుస్తున్నది. ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు బి నరసింహులు అకారణంగా గతంలో జిల్లాలో హిందూ సంస్థల కార్యకర్తలపై లాఠీ ఛార్జీ చేసే ఉత్సాహం ప్రదర్శించిన జిల్లాపోలీసు అధికారులు. జిల్లాలో ఇస్లామిక్ తీవ్ర వాదం పై కూడా అదేరీతిన చర్యలు తీసుకుంటే ప్రజలు హర్షిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటప్ప, వెంకటరమణ, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను పచ్చి దగా చేసిన సిఎం

### మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి ఆగ్రహం



పాలసముద్రంలో ఇంటింటికి వంచన కార్యక్రమంలో మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి, వైకాపా నాయకులు.

**పాలసముద్రం, జులై 6 ప్రభాతవార్త:** సిఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ ఒక అందమైన అబద్దంను సృష్టించి ప్రచారం చేసి ప్రజలను పచ్చి దగా చేసి మోసం చేశారని మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి అన్నారు. రాష్ట్రంలో మోసం అనే పేరు వింటే సిఎం నారా చంద్రబాబునాయుడు గుర్తుకు వస్తారని, మోసాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబునాయుడు అని ఆయన ఎద్దేవా చేశారు. పాలసముద్రంలో శనివారం సిఎం చంద్రబాబునాయుడు చేసిన మోసాలను గుర్తు చేస్తూ మాజీ డిప్యుటీ సిఎం ఇంటింటికి వంచన అనే కార్యక్రమం మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జి కృపాలక్ష్మీ, మండల వైకాపా అధ్యక్షులు తులసీయాదవ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యంగం అమలు అవుతున్నదని, కూటమి ప్రభుత్వంలో మోసగాళ్ళు ఎక్కువగా వున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజలకు న్యాయం కోసం వైకాపా ముందుండి పోరాటం చేస్తోందన్నారు. కలెక్టర్, అధికారుల వద్దకు వెళ్ళినా సైతం న్యాయం జరగని పరిస్థితి వుండటంతో కలసికట్టుగా వుండి సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన 9 కుటుంబాలు మాజీ డిప్యుటీ సిఎం నారాయణస్వామి సమక్షంలో వైకాపా పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అలాగే ఈ సందర్భంగా మాజీ డిప్యుటీ సిఎం నారాయణ స్వామి జిడి నెల్లూరు నియోజకవర్గంలో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసంపై ఎల్‌ఇడి స్క్రీన్లపై ప్రదర్శించి ప్రజలందరికీ తెలియజేశారు.



## ధర్మరాజుల స్వామి ఆవరణలో హోరెత్తిన జనం

**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు, పట్టణానికి చెందిన పలు ప్రాంతాలకు చెందిన మహిళలు తండోపతండాలుగా తరలి వచ్చారు. ప్రతి ఏడాది ఇక్కడ దుర్యోధన దుశ్శాసన వధ సందర్భంగా పొంగళ్ళు పెట్టడం ఆనవాయితి. ఈ ఏడాది వేలాది మంది మహిళలు పొంగళ్ళు పెట్టి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

తమను చల్ల ఒగా చూడాలని పంటలు విస్తారంగా పండి గాదెలు నిండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ పొంగళ్ళు పెట్టుకున్నారు.

## ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు



**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధమైన ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన, దుశ్శాసన వధ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నేటి తరానికి భారత,భాగవతం, ఇతిహాసాలంటే ఏమిటో తెలియని ఆయోమయ పరిస్థితి చోటు చేసుకుంది. ఈ తరుణంలో ప్రతి ఏటా శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించే ధర్మరాజుల స్వామి తిరునాళ్ళు సందర్భంగా భారతం అంటే ఏమిటి? సారాంశం ఏమిటి? ఎందుకు యుద్ధాలు చేశారనే అంశాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించే రంగస్థల నాటక బృందాలతో ప్రదర్శిస్తున్నారు. దాంతో కొంత వరకు అయినా భారతం గురించి యువతకు అవగాహన రావటానికి ఎంతో దోహద పడుతుంది. సత్యం, న్యాయమే ఎప్పటికి గెలుస్తుందనే సారాంశాన్ని భారతం బోధిస్తుంది. ధర్మాన్ని ఆచరించే వారికి ఎన్ని కష్టాలు,నష్టాలు ఎదురైనా అవమానాల్ని ఎదుర్కొన్నా చివరకు విజయం వారిదే అనే విషయాన్ని చక్కగా అవగాహన కల్పించేందుకు దోహద పడుతుంది.

## వైఎస్సార్సీ జాయింట్ సెక్రెటరీగా చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి



**పామిడి, జులై 6 ప్రభాతవార్త:** వైసీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా అనంతపురం జిల్లా గుం తకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఎద్దుల పల్లి గ్రామానికి చెందిన చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తనను రాష్ట్ర పార్టీ జాయింట్ సెక్రెటరీగా ఎన్నిక చేసి అందించిన నియామక ఉత్తర్వులను చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. వైసీపీ ఆవిర్భావం నుండి నేను పార్టీకి విధేయుడినే అని తెలిపారు.

# ప్రజల కోసం తపించే ఉపముఖ్యమంత్రి పవన్

### కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు



**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల కోసం తపనపడే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌అని కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఆయనను విమర్శించే నైతికత వైకాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని నాయకులు అధికారం పోగానే ప్రజల కోసం ఏదో చేసేస్తున్నామనే మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా 151 సీట్ల నుంచి 11 స్థానాలకు దిగజార్చినా పేర్ని నాని బుద్ధి రాలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలతో మమేకం అయి తెలుసుకున్నారా అని ప్రశ్నించారా, ప్రజల కష్టసుఖాలను తెలుసుకోలేకపోయారన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల గురించి ఆలోచించకుండా వ్యక్తిగత స్వార్థాలతో చేయడం వల్లే ఈ స్థితిలో వైసీపీ పార్టీ ఉందన్నారు.

# సిపిఐ బలహీనంతో పెరుగుతున్న అసాంఘిక శక్తులు

### మామిడి రైతులను కూటమి మోసం చేస్తోంది: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**తిరుచానూరు, జూన్ 6, ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ బలహీనపడటంతో అసాంఘిక శక్తులు ఆగడాలు పెరుగుతున్నాయని పార్టీ బలోపేతానికి పెద్ద సంఖ్యలో సభ్యత నమోదు విస్తృతస్థాయి సభలు సమావేశాలు నిర్వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో మహాసభల నిర్వహణ విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివారం తిరుపతిలో లెనిన్ నగర్ ప్రగతి నగర్ ఏబీ బర్ధన్ కాలనీ దేముడు కాలనీ శాఖ మహాసభలు సందర్భంగా ప్రగతి నగర్ కొత్త రోడ్లు బహిరంగ సభ ఎం రామకృష్ణ మునీశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ మహాసభల ద్వారా కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చెయ్యడానికి క్షేత్రస్థాయిలో ఆరోగ్యకరమైన కొత్త సభ్యత్వాలు నమోదు చేసి పాత సభ్యులకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి చోట వంద జెండాలు, వంద చెట్లు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ బలహీనపడడం వల్ల మతోన్మాదం పెరుగుతోందన్నారు. టెర్రరిజం, రౌడీయిజం, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా వంటి అరాచక శక్తులు పెరిగిపోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులు మారినా పాతవాల్లే ప్రకృతి సహజ వనరుల దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. గుజ్జు పరిశ్రమ యజమానులు సిండికేట్ అయ్యి తక్కువ ధరలకు కొంటుంటే ప్రభుత్వం 4 రూపాయిలు ఇస్తాంలే అని కంటి తుడువు ప్రకటనలు చేసి రైతులను మోసం చేయడం దుర్మార్గం అన్నారు. మామిడి తక్కువ ధరలకు కొన్న పరిశ్రమ యజమానులు జ్యూస్ తక్కువ ధరలకు విక్రయిస్తారా అని ప్రశ్నించారు. విద్యుత్ విషయం లో అంతర్జాతీయ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. ఇక్కడి విద్యుత్ వ్యవహారం న్యూయార్క్‌లో 27 వేల లక్షల డాలర్లు ఆదాని ద్వారా అప్పటి ముఖ్యమంత్రికి చేరిందని అన్నారు. అదే విషయమై కోర్టులో ప్రూవ్ అయితే శిక్షలు పడలేక పోగా లంచాలు వెనక్కి రాలేదన్నారు. ఈ బహిరంగ సభలకు ముందుగా దేవుడు కాలనీలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ లెనిన్ నగర్ శాఖలో సిపిఐ జిల్లా కార్యదర్శి మీ మురళి ప్రగతి నగర్ శాఖలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏ బి బర్ధన్ కాలనీలో పార్టీ సీనియర్ సభ్యులు లక్ష్మిలు ఎర్రజెండాలలో ఎగురవేశారు సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి కాలనీలో ఇంటికి ఒక చెట్టు చొప్పున చెట్లను పెంచాలని సూచించడంతో దేముడు కాలనీలో ఏబీ బర్ధన్ కాలనీలో జాతీయ కార్యదర్శి నారాయణ మొక్కలను నాటి ప్రారంభించారు. ఈ బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు, కే శివారెడ్డి, నగర కార్యదర్శి జె విశ్వనాథ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కే రాధాకృష్ణ, బి నదియా, బండి చలపతి, ఉదయ్ శాఖా, కార్యదర్శులు సహాయ కార్యదర్శిలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురాణపండ 'శ్రీమాలిక' మహాద్భుతం

### సుసంపన్న రాష్ట్ర ప్రయోజనాలకు చేసిన ఈ మహాసంకల్పానికి ఇఓ వికె శీనా నాయక్ అభినందనలు




**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాతవార్త :** భారతీయ సనాతన ధర్మం ప్రసాదించిన సర్వ శక్తివంతమైన అపురూప అద్భుత అంశాలతో ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ రచనా సంకలనంగా అందించిన శ్రీ మాలిక మహాగ్రంథంలో వేదాది విద్యలు బలాలు నిండి వుండడం ప్రశంసనీయమని దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ శీనా నాయక్ అన్నారు. శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ మంగళరచనా వైభవం శ్రీ మాలిక గ్రంథాన్ని దుర్గమ్మవారి సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అనుష్ఠానబలం నిండిన మంత్ర విద్యల, స్తోత్ర విద్యలను పొందుపరిచి నాలుగు వందల పేజీల ఈ శ్రీమాలిక అమృత కలశాన్ని సుమారు ఐదువేల ప్రతులను శ్రీ దుర్గమ్మవారి అనుగ్రహంగా దర్శనానికి వచ్చిన దాతలకు, ఉన్నతాధి .కారులకు, న్యాయమూర్తులకు, రాజకీయ, సినీ ప్రముఖులకు ఉచితంగా బహుకరిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌ల సంయుక్త సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ సుసంపన్నంగా అభివృద్ధి చెందాలని కాంక్షిస్తూ దుర్గమ్మ శ్రీ చరణాలకు దేవస్థానంలో సమర్పించిన ఈ గ్రంథాన్ని ప్రచురించి ముద్రించడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కిమ్స్ హాస్పటల్ చైర్మన్ (డోనర్) బొలినేని కృష్ణయ్య, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, రచయిత పురాణపండ శ్రీనివాస్, వారాహి చలనచిత్ర అధినేత సాయి కొర్రపాటి, మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కమీషనర్ కె రామచంద్రమోహన్ ప్రోత్సాహంతో అతి అరుదైన అమ్మవార్ల వంద చిత్రాలతో పరమశోభాయమానంగా 'మంగళ' ప్రత్యేక గ్రంథాన్ని శ్రావణమాసపు దేవస్థాన కానుకగా భక్తబృందాలకు అందిస్తామని ఆలయాధికారులు తెలిపారు. శుక్రవారం నుండే శ్రీమాలిక గ్రంథ వితరణను ఆలయ వర్గాలు ప్రారంభించాయి.

# భక్తిశ్రద్ధలతో జగన్మాతకు ఆషాఢం సారె



**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాతవార్త:** జగన్మాత దుర్గమ్మ వారికి ఆదివారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమర్పించారు.

**దుర్గమ్మ సేవలో ఏపి డిజిపి:** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త సతీసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ప్రోటోకాల్ దర్శనాల నిలిపివేత:** భక్తుల తాకిడి ఎక్కువగా వున్నందున ఆదివారం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 2 వరకు ప్రోటోకాల్ దర్శనాలను ఇఓ రద్దు చేశారు. దీంతో సామాన్య భక్తులకు త్వరగా దుర్గమ్మవారి దర్శనమయ్యింది. ఆలయ ఏఇఓలు స్వయంగా క్యూలైన్లను ఇఓ ఇచ్చిన ఆదేశాల మేరకు క్రమబద్ధీకరించడంతో భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకున్నారు.

**శాకంబరి ఉత్సవాలకొచ్చిన కూరలను పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10 వరకు నిర్వహించబోయే శాకంబరి ఉత్సవాలకు భక్తులు సమర్పించిన కూరగాయలు, పళ్ళు ఇఓ ఆదివారం పరిశీలించారు. వాటిని జాగ్రత్తగా భద్రపరిచి ఉత్సవాలకు వినియోగించాలని అధికారులను ఆదేశించారు. శాకంబరి ఉత్సవ నిర్వహణకు కావాల్సిన కూరగాయలు, పండ్లు, విరాళాలను ఇవ్వాలనుకునే భక్తులు విరివిగా విరాళాలివ్వాలన్నారు.

**లోకరక్షణార్థం సూర్యోపసన:** దుర్గమ్మవారి ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన సేవను అర్చకులు లోకరక్షణార్థం ఆదివారం నాడు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యస్తుతి, అరుణ పారాయణ తదితర వేదమంత్ర పఠనాలు గావించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలందించారు.

## ఎయిమ్స్‌లో అత్యాధునిక కార్డియాలజీ సేవలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** మంగళగిరి ఎయిమ్స్ వైద్య శాలలో కార్డియాలజీ సేవలను ఎయిమ్స్ సంచాలకులు ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అత్యాధునిక ఇంటర్నేషనల్ ఇమేజింగ్ ప్లాట్‌ఫాం అయిన ఏడో తరం అజూరియన్ బైప్లేన్ క్యాథ్ ల్యాబ్ సిస్టం సేవలనున అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. దీని కోసం రూ.11 కోట్లు ఖర్చు చేశామన్నారు. గుండె సంబంధజత వ్యాధులకు వారంలో ఐదు రోజులు ఓపీ ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్సలకు బుధవారం ప్రత్యేక ఓపి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇకపై కార్డియాక్,న్యూరో వాస్క్యులర్ చికిత్స కోసం రోగులు దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మెడికల్ సూపరిండెంటెంట్ ఏఆర్ నగరాజ్,వైర్యులు అమ్రిత గణేష్,వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి పంచాయితీరాజ్ సమస్యలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళానని ఏపీ పంచాయితీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ తెలిపారు.,సీఎం పంచాయతీరాజ్ వ్యవస్థను అత్యంత శక్తివంతంగా రూపొందించాలనే కృతనిశ్చయంతో సీఎం చంద్రబాబు ఉన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి 'పల్లె పండుగ' పేరుతో రూ.వేల కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉపాధి హామీ పథకం క్రింద చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1160 కోట్లు విడుదల చేసి సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులకు గౌరవ వేతనం కోరుతూ సిఎంకు వినతిపత్రం అందచేసినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రి సానుకూలంగ స్పందించారని రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు.

## అందరూ సుఖసంతోషాలతో ఉండాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని సిఎం ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడి,పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు.ఈ ఏకాదశి నుండి పండుగలన్నీ ప్రారంభమవుతాయని మంత్రి లోకేష్ గుర్తు చేశారు. శ్రీ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్ళే రోజు అని, ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## తొలి ఏకాదశికి భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లోని ప్రసిద్ధ ఆలయాలు భక్తులతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. ఉండ్రాజవరంలో కొలువైన వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొలి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే సర్వశుభాలు కలుగుతాయని,అష్టైశ్వర్యాలు సిద్దిస్తాయని భక్తుల విశ్వాసం.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దేవస్థానం పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణం లోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లు: మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జులై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లకు ఏపీ మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 'ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చదివిస్తున్న టీచర్లకు అభినందనలు.ప్రైవేటు విద్యా సంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేద్దాం.పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు మధుబాబు, రాజేంద్ర ప్రసాద్, కరుణాకర్‌రావుకు 'హాట్సాఫ్' అని తెలిపారు.

# పోలీసుల నిర్లక్ష్యంతోనే వ్యక్తి హత్య: సిఐని నిలదీసిన మృతుని బంధువులు



**రాజంపేట, జూలై6 ప్రభాతవార్త:** పోలీసుల నిర్లక్ష్యంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు దారి తీసింది. వివాహేతర సంబంధం వ్యవహారంలో న్యాయం చేయాలని సిఐ ని ఆశ్రయిస్తే బాధితుల పక్షాన నిలవకుండా ఎగతాళి చేశారు. నిందితున్ని పట్టించినా పట్టించుకోలేదు. దీంతో అవమానభారంతో ఆ వ్యక్తి రైలు కింద పడి దుర్మరణం చెందాడు. దీంతో ఆగ్రహించిన మృతుని బంధువులు కడప రేణిగుంట జాతీయ రహదారిలోని ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ వద్ద మృతదేహంతో బైఠాయించి ఆందోళన నిర్వహించారు. వివరాలలోకి వెళితే ఈనెల 3 రాత్రి ఒంటిమిట్ట మండలం రాచపల్లి గ్రామానికి ఓ మహిళతో సీతాపురం గ్రామానికి చెందిన ఖాదర్బాషా అనే వ్యక్తి అక్రమ సంబంధం కలిగి ఉండగా మూడో తేదీ రాత్రి గ్రామస్తులు, పీరమ్మ భర్త, కుమారుడు ఖాదర్బాషాను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై ఒంటిమిట్ట సీఐ బాబును న్యాయం చేయాలని ఆశ్రయించారు.స్పందించకుండా బాధితులను ఎగతాళిగా మాట్లాడారు. ఫిర్యాదు పై ఏమాత్రం స్పందించకుండా లెక్కలేని తనంతో బాధితులను తిట్టడంతో, వీరమ్మ భర్త శనివారం ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడే ఆత్మహత్య చేసుకోవడంతో ఆదివారం సంఘటన బయటపడింది. తమ ఫిర్యాదు పై సీఐ ఎలాంటి చర్య తీసుకోలేదని చర్య తీసుకుని అంటే తన తండ్రి ఆత్మహత్య చేసుకునేవాడు కాదని పీరమ్మ కుమారుడు ఆదివారం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ ఎదుట తన తండ్రి శవంతో నేషనల్ హైవే ధర్నాకు దిగడం జరిగింది. సీఐని బాధితులు నిలదీశారు. మృతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుటే ఆందోళన చేశారు. దీంతో దిగివ చ్చిన ఒంటిమిట్ట సీఐ ఆత్మహత్యకు కారణమైన ఖాదర్బాషాను అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

Main tab page 7_Main tab page 7.qxd 7/7/2025 12:03 AM Page 1



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26



## శేష పాన్పు పై దర్శనమిచ్చిన జగన్నాథుడు



**విశాఖపట్నం, జూన్ 6 ప్రభాతవార్త**

శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం నాడు స్వామి వారు శేష పాన్పు పై కొలువుదీరి భక్తులందరికీ దర్శనమిచ్చారు. తొలి ఏకాదశి పైగా సెలవ కావడంతో భక్తులు ఉదయం నుండే స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. మధ్యాహ్నం 1400 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం బి మోనిక ఆధ్వర్యంలో చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. రేపు ఉదయం 9:30 గంటలకు బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారిని రథం మీద వేంచేసి భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్‌చే తిరుగు రథయాత్ర ప్రారంభవుతుంది.



## రైతులు ఆధునిక యంత్రాలు వినియోగించాలి

**నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త**



వ్యవసాయంలో రైతులు ఆధునిక యంత్రాలు వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఈనెల 11న నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శనలో రైతులందరూ పాల్గొనాలని కోరారు. రైతుల వ్యవసాయ అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలలో భాగంగా, నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో జూలై 11న ఉదయం 10 గంటలకు ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన సందర్భంగా, స్పీకర్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో రైతులకు అవసరమైన ఆధునిక పరికరాలు, యంత్రాల వివరణతోపాటు, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి సమాచారం అందించనున్నారు. రైతులు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతోపాటు, సమీపంలోని రోలుగుంట, కసింకోట, కొత్తకోట మండలాల రైతులు కూడా హాజరై యంత్రపరికరాల వినియోగాన్ని నేర్చుకోవాలని సూచించారు. ఆధునిక యంత్రాలతో వ్యవసాయంలో తక్కువ సమయంలో ఎక్కువ పని చేయడం సాధ్యమవుతుందని, ఇది రైతుల మానవ శ్రమను ఆదా చేస్తుందని, దిగుబడి పెరుగుదలకు దోహదపడుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పెద్ద సంఖ్యలో హాజరై ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 6, ప్రభాతవార్త**



డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, దేశ ఐక్యత కోసం అసమాన కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా, బీజేపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణు కుమార్ రాజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు అరుణ్ బాబు, ఆశీర్వాదం, అనిల్, దుర్గా రావు, ప్రసాద్, నారాయణ రావు, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశభక్తి, త్యాగం మరియు జాతీయ సమైక్యత కోసం ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం డాక్టర్ ముఖర్జీ గారి ఆశయాలను కొనసాగించేందుకు బీజేపీ నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## ఇంటింటి ప్రచారంలో స్పీకర్ సతీమణి పద్మావతి

**నర్సీపట్నం, జూలై 6, ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలతో మమేకమై, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సుపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, సచివాలయం సిబ్బంది, వార్డు మహిళలు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్..!

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే**
**- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి త్రినాధరావు, వెస్ట్ ఎసిపి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాం ఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని హెచ్చరించారు.. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు. అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.. సామాజిక బాధ్యతను గుర్తుంచుకోండి : పెందుర్తి సీఐ సతీష్ కుమార్ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీ షీటర్లకు ఆదివారం పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, ఎస్ఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ సమావేశంలో, ప్రస్తుతం, గతంలో అసాంఘిక కార్యకలాపాలలో పాల్పడిన వ్యక్తులకు స్పష్టమైన హెచ్చరికల జారీ చేశారు.. తప్పుల్ని పునరావృతం చేయకుండా, చక్కటి ప్రవర్తనతో జీవించాలనీ రౌడీ షీటర్లకు సూచించారు. తిరిగి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కుటుంబ బాధ్యతలను, బాధలను గుర్తించి బాధ్యతాయుతంగా జీవించాలని సలహా ఇచ్చారు. పోలీస్ శాఖ ఎప్పుడూ సాయం చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగం, వైద్యం, పునరావాసం, సలహాలు వంటి విషయాల్లో సహాయం కావాలంటే, భయపడకుండా పోలీసులను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రౌడీ షీటర్లలో పునరాలోచన, మార్పు, సమాజంలో విలీనం అనే భావన కలిగించేందుకు పోలీసులు ప్రయత్నించినట్టు తెలిపారు.. శాంతి భద్రతల పరిరక్షణలో, పోలీసులకి ప్రజల సహకారం అత్యంత అవసరం అన్నారు. పోలీసుల ఉద్దేశ్యం, శిక్షించడమే కాకుండా మార్పుకు ప్రేరేపించడం కూడా అని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ తెలిపారు.. ఇలాంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తూ, సమాజంలో శాంతి, సౌహార్ధం నెలకొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సింహాద్రి అప్పన్న
# గిరి ప్రదక్షణకు ట్రాఫిక్ ఆంక్షలు

**సింహాచలం, జులై 6, ప్రభాతవార్త**




జూలై 9 ఉదయం 6 గంటలకు తొలిపావంచ నుండి ప్రారంభమై అడవివరం, హనుమంతువాక, జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్, వెంకోజి పాలెం, హెచ్ బి కాలనీ, సీతమ్మధార, బాలయ్య శాస్త్రి లేఔట్, పోర్ట్ స్టేడియం వెనుకవైపు, నరసింహనగర్, డి ఎల్ బి క్వార్టర్స్, యన్‌జిఓ కాలనీ, మురళి నగర్, మాధవధార, మారిఎట్ హోటల్, ఎన్‌ఎడి ఫ్లైఓవర్, సుసర్ల కాలనీ, బాజీ జంక్షన్, సప్తగిరి జంక్షన్, గోపాలపట్నం బంకు జంక్షన్, కుమారి కళ్యాణ మండపం, ప్రహ్లాదపురం, పాత గోశాల, సింహాచలం బస్టాండ్ మీదుగా తొలిపావంచ చేరి ముగియనుంది. మొత్తం సుమారు 32 కిలోమీటర్లు. 09.07.2025 ఉదయం 06.00 గంటల నుండి తేదీ 10.07.2025 ఉదయం 06.00 గంటల వరకు హనుమంతువాక జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వైపునకు, అదేవిదంగా ఆడివివరం నుండి హనుమంతువాక వైపునకు ఏటువంటి వాహనములను అనుమతించబడవు. అని ప్రత్యమ్నాయ మార్గమైన శిలీ పాలెం మరియు ఆనందపురం మీదుగా ప్రయాణించాలి. గిరి ప్రదక్షిణ మార్గములలో తేదీ 09ఉదయం 06.00 గంటల నుండి తేదీ 10.సాయంత్రం 5.00 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించబడును. అందువలన ప్రత్య మ్నాయ్మ మార్గాల్లో ప్రయాణించవలెను. సత్యవరం (సత్తరువు) జంక్షన్ నుండి అడవివరం జంక్షన్ వరకు, భక్తుల వాహనములను మాత్రమే అనుమతించబడును. అక్కడ నుండి హనుమంతువాక జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనము లను అనుమతించబడవు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ నుండి పాత గోశాల జంక్షన్ వైపునకు ఎటువంటి వాహనములను అనుమతించబడవు. పెందుర్తి, పినగాడి మీదగా వేపగుంట జంక్షన్ వైపునకు ఎటువంటి బారీ వాహనములను అనుమతించబడవు అని ఎన్‌ఎడి జంక్షన్ నుండి గోపాలపట్నం, వేపగుంట మరియు పెందుర్తి వైపునకు ఎటువంటి బారీ వాహనములు అనుమతించ బడవు. అనకాపల్లి నుండి విశాఖపట్నం సిటీ వైపునకు వచ్చు బారీ వాహనములు లంకెలపాలెం జంక్షన్ వద్ద నుండి సబ్బవరం మీదగా ప్రయాణం చేయవలెను అని 9 ఉదయం 06.00 గంటల నుండి అడవివరం, గోపాలపట్నం పెట్రోల్ బంక్ మధ్య ఎటువంటి వాహనములను అనుమతించబడవు. ప్రత్యమ్నయంగా దువ్వపాలెం, అక్కిరెడ్డిపాలెం, పెందుర్తి, వేపగుంట జంక్షన్ మీదుగా ప్రయాణించవలెను. అడవివరం నుండి గిరిప్రదక్షిణ నిమిత్తం తొలిపావంచా వచ్చు భక్తులు వారి వాహనములను అడవివరం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ నందు నిలుపుకొని కాలినడకన రావి చెట్టు జంక్షన్ నుంచి గాంధీనగర్, కోనేరు మీదుగా కలశం జంక్షన్ చేరుకోవాలి. గిరిప్రదక్షిణ నిమిత్తం వేపగుంట, గోపాలపట్నం నుంచి వచ్చు భక్తులు సింహపురి కొలని వద్ద ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశములు స్థలములలో వాహనములను నిలుపుకొని కాలినడకన తొలి పావంచ వరకు చేరుకోవాలని, గిరిప్రదక్షిణ నిమిత్తం, హనుమంతవాక వైపు నుండి వచ్చే బక్తులు ఆదర్శనగర్ డైరీ ఫారం జంక్షన్, టి.ఐ.సి., పాయింట్ అరిలోవల లాస్ట్ బస్సు స్టాప్ మీదుగా స్కిల్ డెవల ప్మెంట్ మరియు దంపింగ్ యార్డ్ జంక్షన్ వద్ద మీ వాహనాలను పార్క్ చేసి అచ్చట దేవస్తానము వారు ఏర్పాటు చేసిన ఉచిత చిన్న బస్సులలో ఆడివివరం న్యూ టోల్గేటు/పైనాపిల్ కాలనీ వరకు చేరుకోవాలని, అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, విజయనగరం వైపు నుండి వచ్చు వాహనములు పాత అడివివరం లో వాహనములు నిలిపవేయాలి అని తెలిపారు.

# హామీలను గాలికివదిలేసిన కూటమి ప్రభుత్వం



**- వైకాపాజిల్లా అధ్యక్షులు కె కె రాజు**
**- గాజువాకలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమం ప్రారంభం**
**- త్వరలోనే చంద్రబాబు పాలనకు ప్రజలు బుద్ధి చెబుతారు**
**- గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి**

**గాజువాక, జులై 6, ప్రభాతవార్త**

సూపర్ సిక్స్ పథకాలంటూ గద్దె నెక్కిన కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను గాలికొదిలేసారని త్వరలోనే చంద్రబాబుపాలనకు బుద్ధిచెప్పడానికి ప్రజలుసిద్ధంగాఉన్నారని వైకాపా జిల్లా అధ్యక్షులు కె కె రాజు, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై విరుచుకు పడ్డారు. ఆదివారం గాజువాక నియోజకవర్గ స్థాయి "బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గాజువాక క్లబ్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా అధ్యక్షులు కెకె రాజు, మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , చింతలపూడి వెంకటరామయ్య , పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉరుకూటి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెకె రాజు తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ అంటూ ఈ కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా తీసుకున్నామన్నారు. త్వరలో ప్రతి వార్డులో "గడప గడపకు బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ప్రజలెదుట చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను తెలియజేసే విధంగా ప్రణాళిక రూపొందించ బడుతుందనన్నారు. ప్రతి కార్యకర్త ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని, మోసం చేసిన పాలకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెడాడ రమణ కుమారి, ఉరుకుటి చందు, మొహమ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, గుడివాడ లతీష్, రాజాన వెంకటరావు, గుడివాడ లతీష్, పల్లా చిన్నతల్లి, వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను, మద్దాల అప్పారావు, పెదిరెడ్ల ఈశ్వర రావు, పల్లా సురేష్, సంద్రాన నూకరాజు, కొణతాల రాము, భూపతిరాజు శ్రీనివాస రాజు, షౌకత్ ఆలి, గొందేసి బుజ్జి, మంత్రి శంకర నారాయణ, రావాడ శివ, మహాలక్ష్మినాయుడు, పూర్ణానంద శర్మ, దాడి నూకరాజు, కోమటి శ్రీను, బొడ్డ గోవింద్, రంభా నారాయణ మూర్తి, అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, జీలకర్ర నాగేంద్ర, చిక్కాల సత్యనారాయణ, గౌస్, గొందేసి వెంకటరమణ రెడ్డి, రోజా రాణి, శిరీష, వరలక్ష్మి, చిత్రాడ వెంకట రమణ, ఇళ్లపు రాము, బోడి వెంకటేష్, గుర్రం శ్రీను, సిరట్ల వాసు, జాన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## నేరరహిత నగరంగా తీర్చిదిద్దడానికి అందరూ భాగస్వాములు కావాలి

**- వన్‌టౌన్ సిఐ జిడి బాబు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖను నేర రహిత నగరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములుగా ముందుకు రావాలని వన్ టౌన్ సీఐ జిడి బాబు పిలుపునిచ్చారు..సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఉన్న సెయింట్ జోసెఫ్ స్కూల్ గ్రౌండ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది యువత పాల్గొన్నారు. మత్తు పదార్థాల వాడకాన్ని నివారించాలనే ఉద్దేశంతో పాటు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తూ వివిధ అవగాహన అంశాలను సిబ్బంది వివరించారు. యువతకు చట్టపరంగా శిక్షల గురించి తెలియజేసారు. ముఖ్యంగా సెక్షన్ 44 ప్రకారం యూనిఫాం లేని పోలీసుల గుర్తింపు విషయంలో కూడా సమాచారాన్ని ప్రజలకు అందించారు.అలాగే నేరాలు సంభవించే అవకాశం ఉన్నప్పుడు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా పోలీసులు వివరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, వారికి తగిన పారితోషికం కూడా అందించబడుతుందని తెలియజేశారు.అనంతరం యువతతో ర్యాలీ నిర్వహించి, నేరాలు చేయనని, మత్తుపదార్థాల వాడకానికి దూరంగా ఉంటామని ప్రమాణ చేయించారు.

## హాస్పిటల్ ప్రారంభించిన ప్రణవ్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 6, ప్రభాతవార్త**



విశాఖపట్నం కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో వెల్ప్ హాస్పిటల్ ను ప్రారంభించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ప్రారంభించారు. అత్యాధునిక టెక్నాలజీ తో నిర్మాణమైన హాస్పిటల్ యాజమాన్యంకు అభినందనలని, పేదవారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. హాస్పిటల్ అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి పాలనపై ప్రజలు ప్రజలు అసంతృప్తి

**- వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్**

**గాజువాక,జూలై 6,ప్రభాతవార్త**



సూపర్ సిక్స్ పథకాలంటూ గెద్దె నెక్కిన కూటమి పాలన పై ప్రజలు అసంతృప్తి గా ఉన్నారని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుడివాడ లతీష్ అన్నారు. ఆదివారం గాజువాకలో వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు షూరిటీ...మోసం గ్యారంటీ అనే కార్యక్రమంలో గుడివాడ లతీష్ పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. యువతకు నిరోద్యోగ భృతి,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం గాలికి వదిలేసారని మండిపడ్డారు. తల్లికి వందనం అమలలో పూర్తి స్థాయిలో జరగలేదని ధ్వజ మెత్తారు. పథకాల వలన కూటమి నాయకుల జేబులు నిండడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమిలేదని విమర్శించారు. రాబోయే రోజులు వైకాపావేనని జగన్ మళ్ళీ ముఖ్య మంత్రి అవడం ఖాయం అని అన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు.

## అక్రమంగా మద్యం రవాణా

**- మల్కాపురం పోలీసుల అదుపులో ఒకరు 55 మద్య సీసాలు,బైకు స్వాధీనం**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



వాహనాల తనిఖీల ద్వారా అక్రమ రవాణా కార్యకలాపాలకు పోలీసులు చెక్ పెడుతున్నారు.. తాజాగా అక్రమంగా మద్యం రవాణా జరుపుతున్న ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో మల్కాపురం ఏరియాలో యారాడ రోడ్ లో పోలీసులు వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్నారు.. ఈ మేరకు ఏపీ 31 సిఎల్ 6454 నెంబర్ గల పల్సర్ వాహనంపై ప్రయాణిస్తున్న ఓ వ్యక్తిని ఆపి తనిఖీలు నిర్వహించారు.. దీంతో ఆ వ్యక్తి వద్ద 55 మద్యం బాటిల్స్ ను గుర్తించారు. అక్రమంగా మద్యం రవాణా జరుపుతున్నట్టు తేలడంతో అతనిని అదుపులోని తీసుకున్నారు..55 మద్యం సీసాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## కొకైన్ కేసులో మరొకరు అరెస్టు

**- డ్రగ్ రాకెట్‌ను చేదించడానికి డిల్లీకి పోలీసుల బృందాలు**

**- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖలోని కొకైన్ కేసులో శనివారం ఇద్దరిని అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.. ఈ కేసులో పోలీసులు తాజాగా మరొకరని అరెస్ట్ చేశారు. ఆదివారం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి వివరాలను తెలియజేశారు.విశాఖలోని సీతమ్మధార ప్రాంతానికి చెందిన అక్షయ్ కుమార్ కు అందజేసేందుకు దక్షిణాఫ్రికాకు చెందిన థామస్ 25 గ్రాముల కొకైన్ ను నగరానికి తీసుకొచ్చాడు. వారిద్దరూ శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2 గంటల సమయంలో ఆంధ్ర యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల రోడ్డులో ఉన్నట్లు మూడో పట్టణ పోలీసులకు సమాచారం అందింది. సీఐ పైడియ్య, ఎస్ఐ సురేష్ కుమార్ తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. నిందితుల దగ్గర నుంచి రూ.3.60 లక్షల విలువైన కొకైన్ ను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే.అక్షయ్ కుమార్ తో పాటు పాటు, అతడి స్నేహితులు రఘు, కృష్ణచైతన్య, గౌతం కలిసి కొకైన్ సేవించాలనే ఉద్దేశంతో దిల్లీకి చెందిన ప్రిన్సీ అనే వ్యక్తి ద్వారా ఆర్డర్ చేసినట్టు విచారణలో తేలింది.కాగా నిందితుల వద్ద కొకైన్తో పాటు, కారు, రూ.3.60 లక్షల నగదు, 3 సెల్ఫోన్లు, ఓ డైరీని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో మిగిలిన నిందితులను అరెస్టు చేయడంపై పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు..అలాగే డ్రగ్ రాకెట్ ను చేదించడానికి ఇప్పటికే ప్రత్యేక పోలీసు బృందాలు ఢిల్లీ చేరుకున్నాయి.. ఇదిలా ఉండగా ఈ కేసులో దర్యాప్తుల భాగంగా మరో నిందితుడు కామెల్ల శ్రీకృష్ణ చైతన్య వర్మ ను ఆదివారం సాయంకాలం 4 గంటలు సమయంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు.. అతని వద్ద నుండి ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.. అనంతరం నేరస్తుడిని రిమాండ్ కి తరలించారు.. ఈ కేసులోనీ మరో ఇద్దరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించి దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్ రాకెట్ లో కీలక నిందితుడు ప్రిన్స్ ను పట్టుకునేందుకు పోలీసులు ఢిల్లీ వెళ్లినట్లు ఈస్ట్ ఏసిపి లక్షణామూర్తి తెలిపారు.. ఈ సమావేశంలో త్రీటౌన్ సీఐ పైడయ్యా తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో బాబు ష్యూరిటీ

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 6, ప్రభాతవార్త**

పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం మల్కాపురం లో జరిగింది. చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ ఆదివారం మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపంలో మాజీ శాసనసభ్యులు పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మల్ల విజయప్రసాద్ అధ్యక్షతన పశ్చిమ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు, మాజీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, వార్డు కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్చార్జిలు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు, సీనియర్ నాయకులు,మహిళా విభాగం నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు.



## ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యాన మెగా వైద్య శిబిరం

**విశాఖపట్నం, జులై 6 ప్రభాతవార్త**



ఆర్యవైశ్య యువజన సంఘం, శంకర్ ఫౌండేషన్, వి డెంటల్, వి హెల్త్ కేర్ ల సంయుక్త ఆధ్వర్యాన ఆదివారము స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద గల వాసవి భవన్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు నేతి శ్రీనివాసరావు, కట్టమూరి సూర్యనారాయణ లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా. ఆరిశెట్టి శ్రీకాంత్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో కుల సంఘాలు, సేవా దృక్పథం గల సంస్థలు బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్య శిబిరాలను నిర్వహించి వారికి వైద్యానికి సంబందించిన సలహాలు, సూచనలు, అవసరమైన మేరకు చికిత్స అందించాలన్నారు. ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడు నేతి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశంలో చక్కెర వ్యాధి విస్తృతంగా వ్యాపించినదని, చిన్న వయసులోనే ఈ వ్యాధి బారిన పడటానికి అస్తవ్యస్త జీవన విధానమే ముఖ్య కారణం అని నిపుణుల సూచనలతో మంచి జీవన విధానం, ఆహారపు అలవాట్లు, తగినంత వ్యాయామం లేదా నడక అలవాటు చేసుకుంటే చక్కెర వ్యాధిని అదుపులో పెట్టవచ్చని అన్నారు. కార్యదర్శి కట్టమూరి సూర్యనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్య యువజన సంఘం లక్ష్యాలలో ఒకటైన సమాజ సేవలో భాగంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో విశాఖలో పేరొందిన శంకర్ ఫౌండేషన్ మరియు వి హెల్త్ కేర్ వారి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మంది స్థానికులకు ఉచితంగా నేత్ర సంబందిత చికిత్సలు, పరీక్షలు, రక్తపోటు, చక్కెర వ్యాధి, దంత పరీక్షలు అవసరం అయిన వారికి కళ్ళద్దాలు, మందులు, సలహాలు ఉచితంగా అందించారు. అనంతరం శంకర ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ చంద్రశేఖర్, వి డెంటల్ వారి ప్రతినిధి డాక్టర్ రమేష్ మరియు సాంకేతిక నిపుణులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కోశాధికారి దుర్గా నూకేశ్వర రావు, మాజి అధ్యక్షుడు దుర్గా సోమేశ్వరరావు కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, వాసవి కళ్యాణ మండప సంఘం అధ్యక్షులు విన్నకోట రామ్మూర్తి, బొడ్డు రఘు, పట్నాల వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 69వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**గాజువాక,జులై 6,ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డులో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపరిపాల నలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి వార్డులో పలు ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు ప్రజలకు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరం లో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటనలో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశామని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన,ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పనితీరు పట్ల ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బూత్ కన్వీనర్, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు, జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన ఈపిడిసిఎల్

**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త**



బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధునిగా, పార్లమెంటేరియన్‌గా, ఉప ప్రధానిగా, కేబినెట్‌లో అనేక కీలక శాఖలను నిర్వహించి దేశానికి సేవలు అందించిన బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి చీఫ్ జనరల్ మేనేజర్లు బి రామచంద్రప్రసాద్, బి అశోక్ కుమార్, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ జేమ్స్ స్టీఫెన్‌కు గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు

**విశాఖపట్నం, జూలై 6, ప్రభాతవార్త:**



పరిశోధన, సామాజిక ఆవిష్కరణలకు చేసిన కృషికి గుర్తింపుగా ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ కు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ మేరకు పోలాండ్‌లోని బైడ్గోస్జ్‌లోని డబ్ల్యూ ఎస్ జీ యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక స్ప్రింగర్ అంతర్జాతీయ సదస్సు “నెట్‌వర్కింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్స్ అండ్ సెక్యూరిటీ“ (ఎన్ ఐ సి ఈ టీ స్ 2025)లో ముఖ్య వక్తగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన నెక్సస్ ఎనర్జీ అవార్డ్స్ 2025లో ఆచార్య జేమ్స్ స్టీఫెన్ గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలేషన్ అవార్డు ను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. సాంకేతికత, భద్రత, సామాజిక అనువర్తనాలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై నిపుణులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ చేపట్టిన పరిశోధనా కార్యక్రమాలను, ముఖ్యంగా “కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ అక్షరాస్యత వేదిక ద్వారా అట్టడుగు వర్గాలకు సాధికారత“ అనే ప్రధాన ప్రాజెక్టుపై ముఖ్య ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్ట్ గ్రామీణ, అట్టడుగు వర్గాల ప్రజలను డిజిటల్‌గా అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించి అక్షరాస్యత మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తోంది. దీనిలో అభివృద్ధి చేయబడిన ఒక నమూనా అప్లికేషన్ విశాఖజిల్లా లోని పెందుర్తి మండలంలో ఐదు గ్రామాలలో విజయవంతంగా అమలు చేశారు. సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాలందరికీ సమాన అవకాశాలపై దృష్టి సారించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శాలకు అనుగుణంగా, సాంకేతికత సహకారంతో సామాజిక ఉన్నతికి శక్తివంతమైన సాధనాలుగా ఎలా ఉపయోగపడతాయో ప్రొఫెసర్ స్టీఫెన్ తెలియజేశారు. ఈ సదస్సులో పలువురు పరిశోధకులు నిపుణులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

***- భీమిలిలోఆరుగురు అరెస్ట్...రూ.2,51,000లు స్వాధీనం***

***- కొమ్మాదిలో ఆరుగురు అరెస్ట్..రూ.43,000లు స్వాధీనం***

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరంలోని జూదారుల పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉక్కు పాదం మోపారు.. పేకాట స్థావరాలపై నిఘా వేసి జూదగాళ్లపై కొరడా జూలిపించారు.. విశాఖ నగరంలోని భీమిలి, పీఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలలో పేకాట స్థావరాలపై ఆదివారం మెరుపు దాడులు చేశారు.. టాస్కోఫ్ఫర్స్ సిఐ భాస్కరరావు నేతృత్వంలోనీ సిబ్బంది భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గెస్ట్ హౌస్ పై దాడి చేసి అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురని అదుపులోనికి తీసుకున్నారు.. వారి నుండి రూ....రూ.2,51,000 లు స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం వారిని భీమిలి పోలీసులకు అప్పగించారు.. అలాగే పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమ్మాది గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేశారు.. ఈ మేరకు అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోనికి తీసుకున్నారు.. వారి నుండి రూ.43,000 లు స్వాధీనం చేసుకున్నారు.. తదుపరి విచారణ నిమిత్తం వారిని పీఎంపాలెం పోలీసులకు అప్పగించారు.. జూదం ఊబిలో కూరుకుపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా టాస్కోఫ్ఫర్స్ సిఐ భాస్కరరావు హితవు పలికారు.. వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు చేసి పేకాడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు వికారాబాద్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందం దాడులు చేసి పేకాడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధి మద్గుల్ చిట్టంపల్లి గ్రామ శివారులో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.21,570 నగదు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా సూర్య ప్రకాశ్‌కాలనీలో ఆటో ట్రాలీలలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం పట్టుకొని వారి నుండి మొత్తం 7.8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న రెండు ఆటోలను సీజ్ చేసి వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## కుసుమ హరనాథుల లీలా కళ్యాణం

**విశాఖపట్నం జూలై 6 ప్రభాతవార్త**



మహానగర విశాఖ రాజీవ్ నగర్లో గల శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో నామ సప్తహంలో భాగంగా లోక కళ్యాణార్థం శ్రీ కుసుమహరనాథుల లీలా కళ్యాణం మంగళధ్వని వేదమంత్రములతో మంగళంపల్లి నరసింహమూర్తి వ్యాఖ్యానంతో అత్యంత వైభవంగా జరిగింది . కళ్యాణో త్సవంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రములు అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు . ఒక్క విశాఖ నుండి కాక వివిధ జిల్లాల , ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లీలా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆధ్యాత్మిక అనుభూతికి లోనైనారు . షోడషాక్షరి నామంతో నిర్విరామంగా నిర్వహిస్తున్న నామసప్తహ మహోత్సవంలో ఆశ్రమ కమిటీ ప్రతినిధులు బివి బాబాజీ , ఆర్వీఎస్ రమేష్ , ఎస్ అన్నాజీ రావు , ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్ , కె మంగరాజు , ఎం జగన్నాధ రావు, శివ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు . విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అన్నప్రసాదము వితరణ చేశారు .

## విశాఖ సౌత్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్‌గా వి.శివకుమార్ రెడ్డి

**జగదాంబ, జులై 6, ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ విశాఖపట్నం సౌత్ ప్రెసిడెంట్ గా వి. శివకుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఆదివారం నగరంలో జరిగిన ఇన్స్టలేషన్ కార్యక్రమంలో కొత్త కార్యవర్గం నియామకం జరిగిందని శివకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా ఆర్.వి.రాజ శేఖర్, ట్రెజరర్‌గా పి. ప్రభాకర్, ఇతర విభాగాల ప్రతినిధులను ఈ కార్యక్రమంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఆచార్య వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు చేయూతను ఇచ్చే విధంగా రోటరీ క్లబ్ లు ప్రాధాన్యత ను ఇవ్వాలన్నారు. ఆచార్య కే. తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ రోటరీ సభ్యులు స్నేహ పూర్వకంగా మెలుగుతూ ఓ కుటుంబంలా సేవలందిస్తారని కొనియాడారు. రోటరీ పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఛాయా దేవి మాట్లాడుతూ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని రోటరీ క్లబ్బులు చిత్తశుద్ధి తో నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ అనుమతితో స్మశాన వాటికలు అభివృద్ధి చేసేందుకు రోటరీ క్లబ్ లు కృషి చేస్తున్నాయన్నారు. కొత్త అధ్యక్షులు శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రణాళికాబద్దంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గాజువాక చెట్టివానిపాలెం పాఠశాలలో విద్యార్థులకు ప్రతి శుక్రవారం ఫ్రూట్స్, గర్భిణీలకు నెలకొకసారి పౌష్టికాహారాన్ని తమ క్లబ్ ద్వారా అందిస్తామని వివరించారు.కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజీవన్ రామ్‌కు ఘన నివాళులు

**గాజువాక,జులై 6,ప్రభాతవార్త**



గాజువాక నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గాజువాక ఎస్సీ సెల్ కమిటీ,మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో దళిత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 39 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజవర్గ సమన్వయకర్త తిప్పల్ దేవన రెడ్డి విచ్చేసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక మారుమూల గ్రామంలోని జన్మించి అంచలంచెలుగా విద్యాభ్యాసించి భారత ఉప ప్రధాని గా అనేక సేవలు అందించారని,దళిత జాతి ముద్దు బిడ్డ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొందేసి (బుజ్జి )శ్రీనివాస్ రెడ్డి, ములకలపల్లి వెంకటేష్, గొందేసి రమణారెడ్డి, పెట్ట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నంది పురస్కారానికి ఎంపికైన సింగూరు యర్రయ్య

**ఆరిలోవ, జులై 6, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డ్ పెదగదిలి ప్రాంతానికి చెందిన సింగూరు యర్రయ్య (కుమార్) కు కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ నంది పురస్కారాలకు ఎంపికైనట్టు ఆ సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు తేజం భారతరత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని జులై 12 తారీఖున శనివారం నాడు త్యాగరాయ గానసభ, చిక్కడపల్లి హైదరాబాద్ లో ఈ పురస్కారాన్ని అందజేయునట్లు పేర్కొన్నారు. భజన గాయకుడిగా, డోలాక్ వాయిద్య కళాకారుడిగా విశిష్ట సేవలందించిన సింగూరు యర్రయ్య కి జాతీయ స్థాయిలో నంది పురస్కారానికి ఎంపికయ్యానన్నారు.ఈ కార్యక్రమంలో కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ మరియు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా మరియు రాష్ట్ర సలహాదారులు లాబాల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**గాజువాక,జులై 6,ప్రభాతవార్త**



జీవీఎంసీ 61వ వార్డులో వార్డ్ టీడీపీ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు వార్డులో పలు ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు,సూపర్ సిక్స్ పథకాల అమలు ప్రజలకు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం అని అన్నారు. ఇంటింటికి తిరిగి గడిచిన గత సంవత్సరం లో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటనలో ప్రజలు వారి చెప్పిన సమస్యలు నివృత్తి చేశామని అన్నారు. కూటమి ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతృప్తి గా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు బూత్ కన్వీనర్, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు, జనసేన బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పదో వార్డులో ఇంటింటికి టిడిపి

**ఆరిలోవ, జులై 6, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు స్థానిక 10వ వార్డులో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఖిసుపరిపాలనకు తొలి అడుగుఖి కార్యక్రమం నిర్వహించారు. వివేకానంద నగర్, ఎస్ఐజి నగర్, సుందర్ నగర్, బిఎన్ఆర్ నగర్‌లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన గడిచిన తరుణంలో సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకుని ప్రతి ఇంటికి కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, కందూరు కొండమ్మ, బుజ్జమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తన కోరిక మేరకే సిపి సిసిఎస్‌కి బదిలీ చేశారు: సిఐ చంద్రశేఖర్

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

తన కోరిక మేరకే సిపి సిసిఎస్ కి బదిలీ చేశారని సిఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల కంచరపాలెం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన సిఐ చంద్రశేఖర్ కి సిసిఎస్ కి బదిలీ అయింది. ఆయన స్థానంలో సిఐగా కే రవికుమార్ శనివారం సాయంత్రం బాధ్యతలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా తనపై పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేయలేదని, అనారోగ్యం కారణంగా బదిలీ చేయమని సిపిని కోరుకోవడంతో సిసిఎస్ వి1 కి తనను బదిలీ చేసినట్టు ఆదివారం ప్రభాతవార్తకు చెప్పారు.తనపై అకారణంగా పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేయలేదని, ఆ వార్తను ఖండిస్తూ సీఐ చంద్రశేఖర్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, KANDAKATLA RAVIKANTH S/O KANDAKATLA SAMBASIVA RAO previously called KANTHIKATLA RAVIKANTH R/O FNO.304 SSR GRANDUAR, SRINAGAR, GAJUWAKA, VIZAG now changed my name from KANTHIKATLA RAVIKANTH to KANDAKATLA RAVIKANTH. Henceforth I will be called as KANDAKATLA RAVIKANTH for all purposes. (Ro.No.13143)

★ I, KODIDASU RAMALAKSHMI W/O KODIDASU ANANDA RAO previously called KODIDASU PAMALAKSHMI R/O 3-96, VARADA, K.KOTAPADU, ANAKAPALLI now changed my name from KODIDASU PAMALAKSHMI to KODIDASU RAMALAKSHMI. Hence forth I will be called as KODIDASU RAMALAKSHMI for all purposes. (Ro.No.13144)

★ I, KUNA DAMODARA RAO S/O KUNA SATYANARAYANA previously called KUNA DAMODARA RAO SATYANARAYAN R/O 39-19-57/2, FNO.201,GRANDHALAYAM STREET,MADHAVADHARA, VIZAG now changed my name from KUNA DAMODARA RAO SATYANARAYAN to KUNA DAMODARA RAO. Henceforth I will be called as KUNA DAMODARA RAO for all purposes. (Ro.No.13150)

★ I, SHAIK RAFEE S/O SHAIK GANI SAHEB previously called SHAIK RAFI R/O 13-14/122, FNO.307, SVLN TOWERS, SUJATHA NAGAR, PENDURTHI, VIZAG now changed my name from SHAIK RAFI to SHAIK RAFEE. Henceforth I will be called as SHAIK RAFEE for all purposes. (Ro.No.13151)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## పెంపుడుకుక్కలకు రాబీస్ టీకాలు

**పాడేరు, జూలై 6, ప్రభాతవార్త**



ప్రపంచ జూనోసిస్ డే సందర్భముగా ప్రాంతీయ పదు వైద్య శాల వద్ద డా.పి.వేణుమాధవ్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ఉచిత రాబీస్ టీకాలు వేసే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్.రాజా రవికుమార్ హాజరై పెంపుడు జంతువులు పెంపకంలో పలు జాగ్రత్తలు పాటించాలని ప్రతి సంవత్సరం పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయించాలి జంతు ప్రేమికులకు ఏడి ఎల్.రాజా రవికుమార్ సూచించారు.పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేయించని వారు ఆస్పత్రికి వచ్చి కుక్కలకు ఉచితంగా టీకాలు వేయించాలి అయన సూచించారు. ఈ ఉచిత రెబిస్ టీకాల కార్యక్రమంలో 138 కుక్కలకు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లైవ్ స్టాఫ్ అధికారి సురేష్, ఎహెచ్ఎ లు శ్రీను,కోటి,ఉమ,రామకృష్ణ,చంద్రమోహన్,బాబురావు తడిత సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రాబీస్ వ్యాక్సిన్

**రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త**



ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా రాజవొమ్మంగి పశువైద్యశాల వద్ద డా.తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు ఉచిత రాబీస్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని డా. తరుణ్ కుమార్ సూచించారు. వ్యాక్సిన్ వేయని కుక్కలు ఉన్నవారు కూడా వాటికి వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో డా. తరుణ్ కుమార్, సచివాలయ పశు వైద్య సహాయకులు ఏ. రాజు, ఎన్. ఏసుబాబు, పి. వెంకన్నబాబు పాల్గొన్నారు.

## ప్రసవాల నమోదు తప్పనిసరి: డిఎంహెచ ఓ వీశేశ్వరనాయుడు

**డుంబ్రిగుడరూరల్, జూలై 6, ప్రభాతవార్త**



ఆసుపత్రి జరిగే ప్రసవాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి అప్పుడే జన్మించిన నవజాత శిశువులకు జనన ధ్రువపత్రాలు అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. మండల కేంద్రం లో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది రోజువారి హాజరు పట్టిక మందుల గదిని క్షుణంగా పరిశీలించారు. మలేరియా వ్యాధులు ఎన్ని నమోదయ్యాయి, ప్రసవాలు నెలకు ఎన్ని జరుగుతున్నాయి అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. దీనికి ముందు ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు పిహెచ్సి, ఆశ, ఏఎన్ఎం ఆరోగ్య సహాయకుల దగ్గర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టమన్నారు. మాతా శిశు మరణాలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్త పిహెచ్సి లకు నిధులు కేంటయించడం జరిగిందన్నారు. ప్రసవాల అనంతరం జనన ధ్రువపత్రంతోపాటు ఎన్టీఆర్ బేబీకిట్లు అందజేయాలన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఏఎన్ఎం హెచ్వీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఉనికి కోల్పోతున్న ఆదివాసీలు" పుస్తకావిష్కరణ

**పాడేరు,జూలై6, ప్రభాతవార్త**



విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఆవరణలో "ఉనికిని కోల్పోతున్న ఆదివాసీలు" పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ జాయిన్ యాక్షన్ కమిటి చైర్మన్ డాక్టర్ టి.బాబురావు నాయుడు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యాక్రములో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖి శేషాద్రి మాట్లాడుతూ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో భారత రాజ్యాంగం కల్పంచిన, హక్కులు, చట్టా లను పరిరక్షణ ఈ పుస్తకం యువతకు ఎంతాగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో అధికారులు ద్వారా హక్కులు మరియు చట్టాలు అమలు పరచడానికి ఆదివాసి యువతకు ఈపుస్తకం ఎంతగానో ఉపయోగం పడుతుంది అన్నారు. ఈ పుస్తకం ఆదివాసీ లకు హక్కులు యాక్ష్ రక్షణ కోసం అమలుకు చాలా ఉపయోగ పడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు,ప్రో. ప్రసాదరావు, ప్రో.నాగేశ్వరరావు,డి.ఐ.జి.జి. బాలకృష్ణ,పాడి రామరావు,ప్రో. వెంకట రామ్, జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముఖిశేషాద్రి,జేఏసీ ఏ ఎస్.ఆర్ జిల్లా కన్వీనర్ రామరావు దొర,భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముట్టడం రాజబాబు, మీడియం శ్రీనివాసరావు ,కె. శ్రీనివాసరావు, నెహ్రూ, కంగాల శ్రీనివాసరావు,గురుదొర ,జీవివి ప్రసాద్,ఏం. ప్రసాద రావు, పి.ప్రసాద్. శ్రీనివాస్ పడాల్, సాంబాబు , గిరిజన విద్యార్థి సంఘం నాయకులు కిషోర్, సురేష్ కుమార్,అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## టేకువనాలు దొంగలు పాలు

**రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి అప్పలరాజుపేట వట్టిగడ్డ రిజర్వాయర్ ఒడ్డునే రహదారి ప్రక్కనే ఉన్న టేకు ప్లాంటేషన్ టేకువనాలను నరికి దర్జాగా తరలించుకుపోయారు. ఆదివారం ఈవిషయం వెలుగులోకి వచ్చింది. మూడు టేకు చెట్లను నరికి కలపను తరలించుకుపోయి మొదళ్లను దగ్ధం చేసినట్లు ఆనవాళ్లు ఆప్రాంత పరిసరాల్లో ఉన్నాయి. ఈవిషయంపై రాజవొమ్మంగి అటవీ సంక్షేమాధికారిణి ఉషారాణిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా అప్రాంతాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు.

## రోడ్ల పనులకు శంఖుస్థాపన

**పాడేరు,జూలై6, ప్రభాతవార్త**



పాడేరు మండలం వనుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బెన్నెడబంధ, గడ్డిబంధలు, తియ్యగెడ్డ, చీడిపాలెం గ్రామాలకు మంజూరైన రోడ్ల పనులకు సర్పంచ్ ఎం. మీనా, ఎంపిటిసి ఆర్. భానుమతి లు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామాలకు రోడ్డు సదుపాయం లేక రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారనీ తెలిపారు. అత్యవసర వైద్య సేవలు పొందడానికి మన అవస్థలు పడేవారిని చెప్పారు. ప్రభుత్వం స్పందించి ఆ గ్రామాలకు రోడ్డు మంజూరు చేయడంతో ఇకనుండి వారి కష్టాలు తొలుగుతాయని సంతోషం వ్యక్తం చేశారు. రోడ్ల పనుల శంకుస్థాపన చేయడానికి వచ్చిన సర్పంచ్, ఎంపిటిసిలకు పూలమాలలతో స్వాగతించారు.తమ బాధలు ఇకనుంచి తీరుతాయని గ్రామస్తులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత ఆనంద్, టీడీపీ నేత ఆర్. ఈశ్వర్ రావు, పీసా ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ, టిడిపి యూనిట్ ఇంచార్జి బి.బాలకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షురాలు డి.ఈశ్వరమ్మ, వార్డు మెంబర్లు బి.నారాయణమ్మ, ఎం.మోదన్న, డి. మత్స్య బాబు, పి వెంకటలక్ష్మి, ఎం సింహాచలం, బి చంద్రమ్మ, జి రాములమ్మ, జి పద్మ, వి అశోక్ కుమార్, డి సత్తిబాబు, ఎమ్. కొండబాబు, మరియు , వైసీపీ నేతలు రాజబాబు, పి.సింహాచలం, ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి,మోద కొండమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలి: శ్రావణ్‌కుమార్

**పాడేరు,జూలై6, ప్రభాతవార్త:**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు జీపు యూనియన్ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన జీపు జాత పండగ లో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి, మొదకొండమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలాని ప్రజలకు సేవలందిస్తున్న జీపు యజమానులకు అలాగే డ్రైవర్ లకు ఎలావేళల తోడుగా ఉండి ప్రతి ఒక్కరికి గమ్యం చేరేలా సహకరించాలని ఆ దుర్గమ్మ, మొదకొండమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, జీపు యూనియన్ అధ్యక్షులు నాగరాజు, టీడీపీ నాయకులు భవాని రాము డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## బొర్రంపేట రహదారి నిర్మించాలి: గిరిజనసంఘం డిమాండ్

**రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త**



బడదనాంపల్లి నుండి బొర్రంపేట వెళ్లే రహదారి నిర్మించాలని ఏపి ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేశారు. ఐదో తేదీన లోతా రామారావుకు గిరిజనులు రహదారి అద్వాన పరిస్థితి గూర్చి వివరించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా అనకాపల్లి జిల్లాల కు చెందినవారు ప్రయాణం చేసే ఈ రహదారి అత్యవసరమన్నారు. రాజవొమ్మంగి మండలం నుండి నర్సీపట్నం, కోటనందూరు తుని తదితర ప్రాంతాలకు వెళ్లే వందలాదిమంది ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ఈ రహదారి నుంచే ప్రయాణం సాగిస్తుంటారన్నారు. అటువైపు నుండి రాజపేట వరకూ రహదారి ఉంది. మధ్యలో సుమారు ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణం చేస్తే ప్రయాణికులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ ఐదు కిలోమీటర్ల రహదారి అధ్వానంగా ఉందని రామారావు అన్నారు. రహదారి నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు మేలిన పెద్దరమణ, నాగరాజు, సుబ్బారావు, లక్ష్మి పాల్గొన్నారు

## సిపి.ఎం పోరాటాలతోనే స్థానిక సమస్యలు పరిస్కారం

**- జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్**

**రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త**



సి. పి. ఎం పార్టీ ప్రజలు పక్షాన నిలిచి పోరాటాలతోనే చాలా సమస్యలు పరిస్కారం అయ్యాయని, ఇంకా ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యమని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. ఐదో తేదీన రాజవొమ్మంగి ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు పాండవుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ.ఏజెన్సీలో ప్రతి గ్రామంలో స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని, ప్రజా సమస్యల పరిష్కారం మీద దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేసిందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమం తలపెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గిరిజనులకు విద్యుత్ సబ్సిడీలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9న కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు, మండల కమిటీ సభ్యులు కుంజం జగన్నాథం, మంగ, పాపారావు, శ్రీను రామరాజు, ప్రవీణ్, పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి సాకాంబరి మహోత్సవం

**పాడేరు,జూలై 6, ప్రభాతవార్త**





ఈ నెల14 వ తేదీ సోమవారం గిరికైలాష క్షేత్రం, శక్తి స్వరూపిణి, జగదీశ్వరి, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు, శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారికి, సకల దేవతామూర్తులకు ఆషాడ మాసం పురస్కరించుకొని సాకాంబరి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి వివిధ రకాల కూరగాయలు, పండ్లు ఫలములతో అలంకారం చేయనున్నామని అలాగే శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించ నున్నామని వారు తెలియజేసారు. రాజరాజేశ్వరి అమ్మవారి సాకాంబరి మహోత్సవ కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు,భక్తులు భాగస్వాములై అమ్మవారి సాకాంబరి మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ఆధ్యాత్మిక బృందసభ్యులు కోరారు.

## అమ్మవారి అన్న ప్రసాదానికి పలువురు ఆర్థిక సహాయం

**పాడేరు,జూలై6, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఆలయంలో స్థానిక సాయి లాడ్జి యజమాని పేరూరి రామకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసారు.అలాగే కీర్తిశేషులు ఎం. అప్పారావు జ్ఞాపకార్థం కుమారులు గురునాథ్, కొండలరావు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద కార్యక్రమం ఆలయకమిటీ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ మంజంగి కాంతమ్మ, మాజీ జెడ్పిటిసి రొబ్బా ఉషారాణి,రామకృష్ణ,శ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,మీసేవ గోపి పాల్గొనగా ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దు.. ఎస్. ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, జూలై 6, ప్రభాతవార్త**



ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు సూచించారు. ఆదివారం దొనేలపాలెం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలను పాటించాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## మంచినీటి కోసం అష్ట కష్టాలు.

- *మంచినీటి కోసం మండల కేంద్రానికి ఆశ్రయించిన గిరి మహిళలు.*
- *ఏడాది నుంచి మంచినీటి కోసం అవస్థలే*
- *పట్టించుకోని మండల అధికారులు - ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరి మహిళలు*

**డుంబ్రిగుడరూరల్, జూలై 6, ప్రభాతవార్త**



మంచినీటి సౌకర్యం లేక అష్ట కష్టాలు పడుతున్నామని గిరి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ జాకర వలస గ్రామానికి చెందిన గిరి మహిళలు ఏడాది పాటుగా మంచినీటి సౌకర్యం లేక అష్ట కష్టాలు పడుతూ సమీపంలో గల వేరే వేరే గ్రామాలకు వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింద ని జాకర వలస గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ మండల అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని గిరి మహిళలు వాపోతున్నారు. గ్రామంలో మంచినీటి అందించే బోరు మరమ్మతుగ్గురై ఏడది అవుతున్నప్పటికీ కూడా అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమని గిరి మహిళలు వాపోతున్నారు. ఏడాది నుంచి మంచినీటి సౌకర్యం కల్పించాలని మండల అధికారులకు అనేకమార్లు విన్నవించిన మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. మంచినీటి సౌకర్యం లేక గెడ్డవాగుల కలుషితనీరు వినియోగించి రోగుల బారిన పడుతున్నామని గిరి మహిళలు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు విన్నవించి విన్నవించి అలసిపోయి మంచినీటి కోసం మండల కేంద్రానికి ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని, మండల కేంద్రం నుంచి కిలోమీటర్ దూరం వరకు మంచినీటి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని గిరి మహిళలు కోరారు.

## టిడిపిలో వర్గ విభేదాలు

**చింతపల్లి జూలై 6 ప్రభాతవార్త**



పాడేరు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు వ్యవహరిస్తున్న తీరు వర్గ విభేదాలను సృష్టించే విధంగా ఉందని చింతపల్లి మాజీ మండలాధ్యక్షుడు బేరా సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రాల్లో టిడిపి సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, గ్రామ కమిటీ నుంచి మండల కమిటీ ఎన్నికల వరకు పరిశీలకులు కేవలం ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించాల్సిన మండల కమిటీని పాడేరులో నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలానికి చెందిన కార్యకర్తలు నాయకులు ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాల్సిన మండల కమిటీని పాడేరులో నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ ఒక వర్గానికి చెందిన వ్యక్తులకే పదవులు కేటాయించడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో పరిశీలకు చర్యల వల్ల పార్టీ బలహీన పడుతుందని వర్గ విభేదాలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి మండలంలో సమర్థవంతమైన నాయకులు ఉన్నప్పటికీ గత ఐదేళ్లు పనిచేసిన వ్యక్తికే మళ్లీ అధ్యక్ష పదవి కట్టబెట్టడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గం మండల పరిశీలకుల తీరుపై రాష్ట్ర అధినాయకత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పార్టీని ఏకతాటిపై నడిపించాల్సిన పరిశీలకులు వివక్షత చూపడం బాధాకరమని, ఆయన వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి కార్యకర్తలు నాయకుల సమక్షంలో నూతన కమిటీ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు బండి రమణ, గేమిలి దేవుడు బాబు, గడుతూరి రాజారావు, బాలకృష్ణ, బుజ్జి బాబు, సత్యనారాయణ, పూజారి నారాయణమూర్తి పాల్గొన్నారు.

## రామాలయం వీధిలోని చెత్తను శుభ్రం చేయండి

**చింతపల్లి జూలై 6 ప్రభాతవార్త**



చింతపల్లి మండల కేంద్రంలోని రామాలయం వీధిలో గత వారం కాలువలో ఉన్న చెత్తను తీసి, కాలువకు రోడ్డుకు మధ్యలో ఉంచేసారని, ఆ చెత్తను తర్వాత శుభ్రం చేయకుండా అలానే ఉంచేసారని రామాలయం వీధి ప్రజలు ఆరోపిస్తున్నారు. వారం రోజులు గడుస్తున్నప్పటికీ చెత్తని రోడ్డు నుంచి తీయకుండా అలాగే ఉంచేసారని, వర్షాకాలం కావడంతో తీవ్రదుర్గంధం వెదజల్లుతుందని వారు తెలిపారు. దీంతో రోగాలు వస్తాయనే భయంతో రామాలయంలో ఉన్న ప్రజలు భయంతో ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పంచాయతీ సిబ్బంది తక్షణమే స్పందించి రోడ్డుపై ఉంచి వేసిన చెత్తను శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు సకాలంలో పన్నులు వసూలు చేస్తున్నప్పటికీ పనులు చేయడానికి మాత్రం అలసత్వం చూపిస్తున్నారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల వెనకాల ఉన్న సాయి నగర్ వాసులకు వీధిలైట్లు గత కొన్ని నెలలుగా వేయకపోవడంతో చీకటిలోనే ఉంటున్నామని సాయి నగర్ వాసులు తెలిపారు. వీధిలై ట్లు లేకపోవడం వలన రాత్రి 7 గంటలు దాటిన తర్వాత బయటికి వెళ్లాలంటే చీకటిలో భయభ్రాంతులకు గురవుతున్నామని సాయి నగర్ వాసు తెలుపుతున్నారు . మండల కేంద్రంలో కొంతవరకు వీధిలైట్లు ఏర్పాటు చేసినప్పటికీ సాయి నగర్ వీధిలో మాత్రం వీధిలైట్లు వేయకపోవడం తో పంచాయతీ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రోడ్లపై ఉన్న చెత్తను, అలాగే వీధిలైట్లను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు .

## హైడ్రో ప్రాజెక్ట్‌ల కోసం రాజ్యాంగ ఉల్లంఘన

**- ప్రతిపాదనలు విరమించకపోతే ఉద్యమం తప్పదు**

**- సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం**

**పాడేరు,జూలై 6, ప్రభాతవార్త**



గిరిజన చట్టాలను విస్మరించి, రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, మోడీ అల్లూరి మన్య ప్రాంతాన్ని అదాని ఏజెన్సీగా మారుస్తున్నారని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే లోకనాథం విమర్శించారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అల్లూరి జిల్లాలోని అనంతగిరి మండలంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల కోసం పెద్దకోట జీనబాడు గుజ్జలి చిట్టెంపాడు ప్రాంతాల్లో ఏడు వేల ఎకరాల భూమిని సమీకరించి నవయుగ కంపెనీలకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ ప్రాంతం 5వ షెడ్యూల్ పరిధిలో ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు పెట్టేందుకు గ్రామ సభలు నిర్వహించి పీసా చట్టం ప్రకారం అనుమతి పొందవలసిన ఉందన్నారు 1997లో సమతా జడ్జిమెంట్ లో కూడా ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నారని చెప్పారు. కనీసం ఈ ప్రాంత ఎంపీ ఎమ్మెల్యేలకు తెలియకుండా కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో తీర్మానించి, గ్రామాల్లో 7 ఎకరాల భూమి సమీకరించడానికి ప్రయత్నాలు చేయడం,1/ 70 పిసా,5 వ షెడ్యూల్ గిరిజన చట్టాలను విస్మరించడమేనని ఇది రాజ్యాంగ ఉల్లంగనేనని ఆయన ధ్వజమెత్తారు హైడ్రో పవర్ ప్రాజెక్టుల కోసం మూడు జిల్లాల్లో విజయనగరం జిల్లా లో మారిక, అనకాపల్లి జిల్లాలో దేవరాపల్లి అల్లూరి జిల్లాలో అనంతగిరి ప్రతిపాదనలు చేశారన్నారు. హైడ్రో ప్రాజెక్టుల కోసం భూములు సమీకరిస్తున్న ఈ ప్రాంతంలో పి వి టి సి గిరిజనులు నివసిస్తున్నారని పంప్ స్టోరేజీలు వల్ల ఈ గ్రామాలన్నీ ముంపుకు గురవుతాయని, ప్రాజెక్ట్ నిర్మాణంతో రెండు లక్షల కుటుంబాలు ముంపుకు గురయ్యాయని ఆయన గుర్తు చేశారు ప్రమాదకరమైన హైడ్రో ప్రాజెక్టులు వల్ల ఆదివాసీలను ముంపుకు గురిచేసే పరిస్థితి ఈ కూటమి ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.. నాడు 2001లో బాక్సైట్ ఒప్పందాలను రద్దు చేసిన విధంగానే నేడు హైడ్రో ప్రాజెక్టుల అనుమతులను కూడా విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి అప్పలనరస మాట్లాడుతూ ఏజెన్సీలో సహజ వనరులను కొల్లగొట్టే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు. అనంతగిరి జడ్పిటిసి సభ్యులు దేశానికి గంగరాజు మాట్లాడుతూ అనంతగిరిలో హైడ్రో ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ సమావేశం లో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందర్ రావు పాలొన్నారు.

## నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేట నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం

**నక్కపల్లి, ప్రభాతవార్త**

పాయకరావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు వద్ద జరగనున్నదని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ తో పాటు పార్లమెంట్ ఇంచార్జ్ కారణం ధర్మ శ్రీ ,పార్లమెంట్ పరిశీలకులు శోభ హైమావతి హాజరవుతారని తెలిపారు. ఈ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల బాధ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ,పార్టీ రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.




## వందమంది రోగులకు కంటి..పరీక్షలు

**రాంబిల్లి, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం, దిమిలి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 100 మంది రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు, శస్త్ర చికిత్సలకు 25 మందిని ఎంపిక చేసి వారి సొంత బస్సులో ఆసుపత్రికి తరలించారు, మన ఊరు మన వంతు సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విశాఖపట్నం శంకర ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శిబిరానికి వచ్చి రోగులను పరీక్షించారు, కంటి వైద్య నిపుణులు అరుణ రోగులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో శిబిరం మేనేజరు అరుణకుమార్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బి మాణిక్యం, జి నానాజీ,బి ప్రేమ సాగర్, కె రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాథ స్వామి తిరుగు రథోత్సవం

**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి జగన్నాథ స్వామి తిరుగు రథోత్సవం ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు స్వామివారి వివిధ రూపాల్లో అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం వారి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు, కరణం సత్య రావు, కారణం పైడ్రాజు, వార్డు అధ్యక్షుడు కరణం జగదీష్, జనసేన పార్టీ అధ్యక్షుడు గవర సోమశేఖరు, గొల్లవిల్లి వెంకటరావు, ఇందల వెంకటరమణ, గంధం వెంకట్రావు, మహిళా అధ్యక్షురాలు గొల్లవి ల్లి భవాని, బో ౖరమాంబ కమిటీ చైర్మన్ చిత్త గణేష్,ఈవో ప్రభావతి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సిఐ కిల్లి వెంకట్రావు, దువ్వాడ లాండర్ సీఐ మల్లేశ్వరరావు, సిబ్బందితో పర్యవేక్షణ చేశారు.

## ఆలయాల్లో ఘనంగా తొలి ఏకాదశి పూజలు

**కసింకోట, జూలై 6, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట లో గల శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

**జగన్నాధుని తిరుగు ప్రయాణం**

మండల కేంద్రమైన కశింకోట లో సుభద్ర బలబద్ర సమేత శ్రీ జగనాథ స్వామి వారి తిరుగు ప్రయాణం ఆదివారం ఘనంగా జరిగింది. స్వామివారిని కష్టం కోట పురవీధులలో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం రేజేటి రామాచార్యులు, రేజేటి చక్రవర్తి, రేజేటి మారుతి, రేజేటి కన్నబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి ఆలయంలో భజనలు, పారాయణాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్జి సూర్య మల్లేశ్వరరావు, రెడ్డి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలవరం కాలువ గ్రావెల్ అక్రమ తరలింపు..

**- ఎమ్మెల్యే ఆదేశాలు బేకాతర్... చూసి చూడనట్లు వివరిస్తున్న అధికారులు**

**ఎలమంచిలి, జూలై 6, ప్రభాతవార్త**



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మండలం పరిధిలో ఎవరైనా అక్రమంగా గ్రావెల్ తరలించిన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే, కానీ అక్రమార్కులు అర్ధరాత్రి సమయంలో గ్రావెల్ అక్రమంగా తరలించుకుపోతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పదవి చేపట్టినప్పటి నుండి మండలంలో గాని నియోజకవర్గంలో అక్రమ గ్రావెల్ తరలింపును పూర్తిగా నిషేధించారు. ఎవరైనా అక్రమంగా గ్రావెల్ తరలించిన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. గత కొద్దిరోజులుగా ఎలమంచిలి శేషుకొండ వద్ద రాయి,పోలవరం కాలువకు సంబంధించిన గ్రావెల్ను అక్రమంగా తరలించుకుని పోతున్నారు. జెసిబి లారీలు సాయంతో ఇంత జరుగుతున్న అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమంగా గ్రావెల్ తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఇంటింటికి టిడిపి ప్రచారం

**నక్కపల్లి,ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను సూపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని డిఎల్ పురం గ్రామంలో మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు నాయకత్వంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు టిడిపి ఎంపీటీసీ కొండ్రకాసులు, గింజల శ్రీనివాసరావు, స్కూల్ చైర్మన్ ధూళి హరిబాబు, గింజల తాతలు, వేగేసిన సూర్యనారాయణరాజు తదితరులు ఉన్నారు.

## గోకివాడ మాజీ సర్పంచి మృతి

**రాంబిల్లి, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలంలో గోకివాడ మాజీ సర్పంచి ద్వారపరెడ్డి అప్పారావు (86) అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున స్వగృహంలో మృతి చెందారు అని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు, సర్పంచిగా 27 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు సేవలు అందించిన ఆయన మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి, జిల్లా ఉత్తమ రైతుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయన అవార్డు అందుకున్నారు, ఆయనకు ముగ్గురు కుమారులు కుమార్తె ఉన్నారు, ఆదివారం జరిగిన ఆయన అంతిమ యాత్రలో పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## సీనియర్ నాయకులు లాలం వర్ధంతి

**రాంబిల్లి, ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం లాలం కోడూరు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు లాలం భాస్కర రావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు, ముందుగా కుమారుడు మండల కమిటీ అధ్యక్షుడు లాలం భరత్ మరియు జిల్లా పరిషత్తు మాజీ చైర్ పర్సన్ లాలం భవాని సమాధి వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు, తథ అనంతరం నాయకులు కార్యకర్తలు ఒకరి తర్వాత ఒకరు నివాళులు అర్పించారు.

## ముస్లిం గ్రామాల్లో మొహరం వేడుకలు

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



మండలంలోని పలు ముస్లిం గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో ముస్లింలు మొహరం వేడుకలను నిర్వహించారు. పెద్ద బోధిగలం గ్రామం తో పాటు అన్ని గ్రామాల్లో ముందుగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం గుమ్మటాలను గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగించారు. ఈ మేరకు మత పెద్దలు గ్రామానికి సమీపంలో ఉన్న కభరస్థాన్ వద్ద ప్రార్థన చేశారు.

## నిర్వాసితులకు అన్యాయం చేయవద్దు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని అమలాపురం పంచాయతీ శివారు పాటిమీద గ్రామంలో గల ఇల్లులను వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్నారు, ఇక్కడ ఇల్లులు కోల్పోతున్న కుటుంబాలలో అర్హత కలిగిన వారు కి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేకుండా నిర్వాసితుల కు అన్యాయం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు అన్నారు. నిర్వాసితుల కుటుంబాలలో యజమాని పేరు మీద కోల్పోతున్న ఇంటికి నష్టపరిహారం చెల్లించి వారు కుటుంబం లో గల అర్హత కలిగిన మనవడ్లుకు, మనవరాళ్లకు ప్యాకేజీ రాదని అధికారులు ఎండార్స్మెంట్ లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. 2013 భూ సేకరణ చట్టం లో కుటుంబ అనే నిర్వచనం ప్రకారం నివాసం కోల్పోతున్న కుటుంబాలలో పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరినీ బాధితులుగా గుర్తించి ప్యాకేజీ ఇవ్వాలని చాలా స్పష్టంగా పొంది పర్చారని, అయినా ఇక్కడ అధికారులు 2013 భూసేకరణ చట్టాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, చట్టాన్ని ధిక్కరించి నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. చట్టాలను ధిక్కరిస్తున్న అధికారులు పై న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గా ప్రసాద్, నానాజీ, కుమార్, బాబ్జీ, చిన్ని వారు ప్రసాద్,రామ గణేష్,హేమలత,చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపమాక క్షేత్రంలో తొలి ఏకాదశి పూజలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





ఉపమాక క్షేత్రం తొలి ఏకాదశి శోభతో కళకళలాడింది. అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఉపమాక ఆలయానికి త రలివచ్చారు. తెల్లవారుజామున కొండపై వున్న స్వామివారి నిజరూపానికి పంచామృతాభిషేకం చేసి, ధూప,దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించిన అనంతరం భక్తులను దర్శనాలకు అనుమతించారు. కింద ఆలయ ంలో క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయదేవేరులతో కూడిన స్వామివారికి అర్చకుల బృందం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులను స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో క్యూ లైన్లన్నీ కిటకిటలాడాయి. ఆ లయ ప్రధాన రాజగోపురం బయట కూడా భక్తులు క్యూ లైన్లలో వేచివున్నారు. భక్తుల గోత్రనామాలతో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు , భాగవతం సాయి గోపాలాచార్యులు పూజలు చేశారు.

## ఘనంగా గిరి ప్రదక్షిణ.. తరలి వచ్చిన భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తొలి ఏకాదశి పూజల అనంతరం ఆదివారం సాయంత్రం స్వామివారు కొలువైన గరుడాద్రి పర్వతం చుట్టూ భక్తుల గిరి ప్రదక్షిణ ఘనంగా జరిగింది. శ్రీనివాసా భజన భక్త సమాజం భక్తులు, నక్కపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన శ్రీ వారి సేవకులు, అనేక మంది



మహిళా భక్తులు తరలివచ్చారు. భజన గీతాలు, గోవిందనామస్మరణతో భక్తులంతా గిరి ప్రదక్షిణ చేశారు. ప్రతీ ఏటా తొలి ఏకాదశి రోజు గరుడాద్రి చుట్టూ తిరగడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కారణంగా ఉపమాక ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

## శేష పాన్పు అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం, జూలై 6, ప్రభాతవార్త**



చోడవరంలో నిర్వహిస్తున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా , తొమ్మిదో రోజు ఆదివారం స్వామివారు శేష పాన్పు అవతారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు జగన్నాథ పాండురంగ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా వాగ్దేవి పూజ

**చోడవరం, జూలై 6, ప్రభాతవార్త**



చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం వాగ్దేవి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సరస్వతి దేవికి 2500 మంది విద్యా ర్థులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అమ్మవారి ఫోటోతో కూడిన ఎక్సమ్ ప్యాడ్ పుస్తకాలు పెన్సిల్ స్టేషనరీ కిట్లు మిఠా యిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణా, స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. వారికి ఘనంగా స్వాగతం పలికారు.చోడవరం వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ అధ్యక్షుని అధికార పర్యటన సందర్భంగా స్థానిక వినాయకుని గుడి వద్ద రెండు సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు.అలాగే ఉచిత షుగర్ టెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గరుకు స్తంభాన్ని ప్రారంభించారు. శివాలయం విఘ్నేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉషోదయ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ క్లబ్ నిర్మిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరిస్తూ సభ్యులందరూ మరింత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అతన్నే వివిధ క్లబ్లో వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కలగర్ల శేషగిరి రావు, జిల్లా గవర్నర్ కే పూర్ణిమ,అధికారులు ఎస్ శ్రీను, వరహాలరావు,నర్సింగ్‌రావు వైస్ గవర్నర్ మల్లిక్,అనేక మంది ప్రముఖులు క్లబ్ పిఎస్‌టిలు, ఆర్సీలు జడ్సీలు, క్యాబినెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**నక్కపల్లి, ప్రభాతవార్త**



త్రాగుడుకు బానిసై తల్లి మందలించిందని భావించి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన.! పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం చింతాకుల సతీష్ (22) తల్లి మంగతో కలిసి మండలంలోని ఉపమాకలో సంవత్సరం నుంచి ఉంటున్నారు. మద్యానికి బానిసైన కుమారుడు సతీష్ స్థానిక ఎటిరో కంపెనీలో కాంట్రాక్టు దగ్గర వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. రోజు మద్యం తాగి వస్తున్నాడని తెలుసుకున్న తల్లి ఈనెల మూడో తేదీన మందలించింది తల్లి మందలించిందని కోపంతో మెడ పైకి వెళ్లి వాంతులు చేసుకుంటూ కేకలు వేయడంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి కింది పడి ఉన్నాడు. పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు తుని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందు శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు హెచ్ సి వెంకటరావు దర్యాప్తు చేస్తున్నారు.

## 24వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

**ఎలమంచిలి, జూలై 06, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 24వ వార్డులో రామారాయుడుపాలెం గ్రామంలోసుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గం ఆదేశాల మేరకు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 24వవార్డు టిడిపి అధ్యక్షులు గొర్లె వీరభద్రరావు(బాబురావు),కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఏకాదశి పవిత్ర ఉత్సవాలు

**అనకాపల్లి, జూలై 6, ప్రభాతవార్త**



దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని గుమ్మం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో తొలి ఏకాదశి ఆదివారం నుండి పవిత్ర ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు పులఖండం విజయబాబు పులఖండం గిరిబాబు ఆధ్వర్యంలో మొదటి రోజు ఆలయ మండపంలో సంకల్పం, దీక్షాధారణ, పంచగవ్య, ప్రాశన, మృత్సంగ్రహణం పూజలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో. ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి మురళీకృష్ణ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు గోలి మురళి, సీహెచ్ నూకరాజు, వేదుల సూర్య ప్రభ, కొణతాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరి

**మాకవరపాలెం జూలై 6, ప్రభాతవార్త**




పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా రాబిస్ వ్యాక్సిన్ తు. చ.తప్పకుండా వేయించాల పశువైద్యాధికారి మణిదీప్ తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం మాకవరపాలెం పశు వైద్యశాల ఆవరణలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచితంగా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మణిదీప్ కుక్కలను పెంచే యజమానులతో మాట్లాడుతూ పెంపుడు కుక్కల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మరి ముఖ్యంగా మనుషులతో కలిసి జీవించే కుక్కలకు వివిధ రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్త చర్యగా యజమానులు తమ కుక్కలకు తప్పనిసరిగా వ్యాక్సినేషన్ వేయించాలన్నారు. పెంపుడు కుక్కల యజమానులకు మరిన్ని సూచనలు అందజేసిన వైద్యాధికారి 60 పెంపుడు కుక్కలకు ఉచితముగా వ్యాక్సినేషన్ వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ జి.రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా సామూహిక ఏకాదశి వ్రతాలు

**మాకవరపాలెం జూలై 6, ప్రభాతవార్త**



మండల కేంద్రం మాకవరపాలెం ఎగువ కాలనీలో వేంచేసిన కృష్ణుని ఆలయం వద్ద తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. మరి ముఖ్యంగా 108 మంది దంపతులచే సామూహిక వ్రతాలు చేపట్టారు. వేద పండితులు మంత్రోచ్చరణ నడుమ తొలి ఏకాదశి పూజలు అత్యంత సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణాన్ని పూలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. దీంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభ పెల్లుబిక్కింది. తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని కృష్ణుని ఆలయ ప్రాంగణంలో కృష్ణుని వేషధారణలో పిల్లలు అలరించిన పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని తెల్లవారు జాము నుంచే కృష్ణుని ఆలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక వ్రతాలు ముగిసిన తదనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు భారీ స్థాయిలో తీర్థప్రసాదాలు అందజేశారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా కృష్ణుని ఆలయం వద్ద ఎగువ కాలనీవాసులు భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ వద్ద నిర్వాహకులు అందించిన సహకారానికి భక్తులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## గూడుపమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**నక్కపల్లి, జూలై 6, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మ ఆలయాన్ని ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆషాఢమాసం రెండో ఆదివారం కావడంతో అనేక ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని ఆలయానికి వచ్చారు. నక్కపల్లి సివిల్ సప్లయి గొడౌన్ ఇన్చార్జి శ్రీపాద సత్యభాస్కర ప్రసాద్, మంగ దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కరణం ఈశ్వరరావు, శానాపతి విజయ్ కుమార్, గూడుపురాజులు, సాదిరెడ్డి సత్తిబాబు తదితరులు అమ్మవారి శేషవస్త్రంతో గొడౌన్ ఇన్చార్జి ప్రసాద్ దంపతులను సత్కరించారు. పాయకరావుపేట నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి అల్లు మోహన్ అమ్మవారిని దర్శించుకున్నారు. నక్క పల్లి మండలం రమణయ్యపేట గ్రామానికి చెందిన పలువురు మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఆలయం సందడిగా మారింది. అనేక మంది భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద షెడ్ ఏర్పాటు

**- ముందుకొచ్చిన దాతలు.. అభినందించిన సంఘ సభ్యులు..!**

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



ఇచ్చిన మాటకు కట్టుబడిన ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు ముందుకొచ్చి స్థానిక ఎస్సీ కాలనీలో అనుకొని ఉన్న బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద ఉన్న ప్రదేశంలో ప్రత్యేక షెడ్డును ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సుమారు లక్ష రూపాయలు నిధులు కేటాయించి షెడ్ తో పాటు చుట్టూ ప్లాంటేషన్ చేయడానికి సిద్ధమయ్యారు. ఇచ్చిన మాట కట్టుబడి పూర్తి చేయడం పట్ల సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వీరితోపాటు గ్రామంలో ఇటువంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీపీ రత్నం, ఉపాధ్యక్షులు నానాజీలను వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు ,అల్లాడ కొండబాబు తో పాటు పలు వార్డు సభ్యులు అభినందించారు.

## నేడు దేవవరం గ్రామానికి హోం మంత్రి అనిత రాక

**నక్కపల్లి, ప్రభాతవార్త**

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవవరం గ్రామానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పర్యటించనున్నట్లు టిడిపి పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ లు సంయుక్తంగా ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ ముఖ్యులతోపాటు అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ ప్రజలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# సుపరిపాలనలో తొలిఅడుగుకు విశేష స్పందన


మంత్రి 'కొండపల్లి'

**విజయనగరం, జూలై 6,ప్రభాతవార్త ప్రతినిధి:** సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం విజయనగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో మీడియా సమీవేశం నిర్వహించారు. ఏడాది కాలంలోనే సంక్షేమం, అభివృద్ధి అనే రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలును ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని చెప్పారు.పెన్షన్ కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పెద్దఎత్తున అమలు చేస్తున్నామని, ఎన్నికల హామీలను నెరవేర్చేలా ముందుకు వెళ్తున్నామనీ ఆయన తెలిపారు. ఉద్యోగ కల్పనపై ప్రధానంగా దృష్టి పెట్టి అనేక కంపెనీలను తీసుకొస్తున్నామని, మంచి ఐటీ పాలసీని తీసుకువచ్చామనీ ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సుమారు రూ.4లక్షల కోట్ల పెట్టుబడులు ఉత్తరాంధ్రకు వస్తున్నాయన్నారు. ఇప్పటివరకు రూ.27 వేల కోట్ల రుణం డ్వాక్రా మహిళలకు ఇచ్చామనీ, అద్భుతమైన రుణప్రణాళికతో సెర్ప్ ముందుకు సాగుతుందని, ఎక్కువమంది ఎస్ హెచ్ జి మహిళలకు లబ్ధి చేకూర్చామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలకు పనికొచ్చే ప్రాజెక్టులను గత ప్రభుత్వం విస్మరించిందని ఫలితంగా ప్రజల జీవితాలలో అంధకారం నెలకొందని చెప్పారు. జిందాల్ భూముల్లో యం ఎస్ యం ఈ పార్కు అభివృద్ధి ప్రభుత్వ ప్రతిపాదనలో ఉందన్నారు. అయితే, ఆ పార్కులో ఏ పరిశ్రమలు వస్తాయన్నది ఇంకా స్పష్టత లేదనీ, పరిశ్రమల ఏర్పాటు చేస్తేనే... నీరు సరఫరాపై ఆలోచించాలనీ ఈ సందర్భంగా ఆయన క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం దానిపై ఎలాంటి చర్చ లేదనీ, జిందాల్ నిర్వాసిత రైతులకు ఇంకా ఏమైనా పెండింగ్ సమస్యలుంటే వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిష్కరిస్తుందనీ ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గత ఏడాది కాలంగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని చిలవలు,పలవులు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నంలో ఉన్నాయని ఆయన అన్నారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని బటన్ నొక్కుడు పేరుతో కాలయాపన చేశారని తెలిపారు. కూటమిప్రభుత్వంపై పదే పదే విమర్శలు చేసే వైకాపా నాయకులు గత ఐదేళ్లుగా ఈ విజయనగరం జిల్లాలో ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని నిలదీశారు. తాము చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేదు కనుక అధికారంలో ఉన్న మాపై పదేపదే బురద చల్లుతున్నారని విమర్శించారు. ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన బదులిస్తూ ఈ జిల్లాలో ఎవరి హయాంలో ఏం జరిగిందో ఈ జిల్లా అభివృద్ధికి ఎవరు పాటుపడ్డారో చర్చ జరగాలనీ, జిల్లా అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని వైకాపా నేత బొత్స సత్యనారాయణకు మంత్రి శ్రీనివాస్ సవాల్ విసిరారు. ఇకనైనా ప్రతిపక్షాలు చేస్తున్న అనవసర రాద్ధాంతాలను పరిగణనలోకి తీసుకోకుండా, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని జిల్లా ప్రజానీకానికి పిలుపునిచ్చారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## 'కూటమి' ప్రభుత్వంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, జూలై 6, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మునిసిపాలిటీలో 20వ వార్డు వెంగళరావు కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, సంపదరావు మురళీధర్,మాజీ వార్డ్ కౌన్సిలర్ రెడ్డి గౌరీ, తమ్మినేని విద్యాసాగర్, రెడ్డి రాంబాబు, మొదలవలస రమేష్, కింజరాపు సుప్రీయ,సిమ్మా మాధవి, బోయిన సునీత, గుడ్ల రాజ్యలక్ష్మి ,కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కోటబొమ్మాళి, జూలై 6, ప్రభాతవార్త:** జంతువుల నుంచి మనుషులకు సోకే ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలకుండా చేయటం చాలా ముఖ్యమని మండల పార్టీ అద్యక్షుడు బోయిన రమేష్ అన్నారు. ఆదివారం ఆయన ప్రపంచ జోనోసిన్ దినోత్సవం సందర్భంగా పశుసహాయ సంచాల కులు డాక్టర్ మందా లోకనాధంలతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటబొమ్మాళి పశువుల ఆసుపత్రిలో 76 పెంపుడు కుక్కలకు జూనోటిక్ వ్యాధి నివారణ టీకాలను వేశారు. పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్ కుమార్, సిబ్బంది ధర్మారావు ,మండల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి: జిల్లా అధ్యక్షుడు ఆచారి

**చీపురుపల్లి, జూలై 6, ప్రభాతవార్త:** విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి తన వంతు కృషి జరుపుతానని ప్రతి ఒక్కరూ సహకరించాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కిల్లంపల్లి ఆచారి అన్నారు. ఆదివారం చీపురుపల్లిలో గల విశ్వబ్రాహ్మణ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సంఘ ఎన్నికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ కులంలో పేదవారు ఎవరైనా ఉన్నారో వారికి సహాయ సహకారాలు అందించడానికి ఆర్థికంగా స్థిరపడిన వారు తీసుకోవాలని ఆయన కోరారు. నూతనంగా ఏర్పాటు అయిన సంఘ కమిటీతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. విశ్వబ్రాహ్మణ మండల సంఘ అధ్యక్షులుగా మారోజు చక్రధర్ ఉపాధ్యక్షుడిగా సర్వసిద్ధి భాస్కరరావు ,కార్యదర్శిగా పట్నాలు ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా బంగారు గోపి ,కోశాధికారిగా అను పోజు రాము గౌరవ సలహాదానిగా బోనుమతి ఆచారి తో పాటు తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

## స్వరరాగ సంగీతాలయ సర్టిఫికెట్ల అందజేత

**బొబ్బిలి, జూలై 6, ప్రభాతవార్త:** స్వరరాగ సంగీత సర్టిఫికెట్లు పంపిణీ ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కేకే రంగారావు చేతుల మీదుగా అంద చేశారు కర్ణాటక సంగీతం ప్రవేశ పరీక్షను ప్రభుత్వం ఆధ్వర్యంలో 2024 నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు జ్ఞాపకాలు ఎమ్మెల్యే చేతుల మీద నిర్వహించారు ప్రధమ స్నాతకోత్స వ కళాభారతి ఆడిటోరియం జరిగింది సంగీతాలయ నిర్వాహకులు వంగపండు సునీత ,మాటూర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు దేవులపల్లి సన్యాసిరావు కళాభారత అధ్యక్షుడు సిద్ధ సత్యనారాయణ వేణుగోపాల్ చెలికాన్ చెల్లారావు రౌతు రామ్మూర్తి విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా మూడు జిల్లాల నుంచి హాజరయ్యారు. విశాఖపట్నం విజయనగరం పట్టణాల నుండి స్థానిక విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు సభలో పాల్గొన్న అధ్యక్షులు దేవులపల్లి సన్యాసిరావు ముఖ్య అతిధులు శ్రీ కళాభారతి అధ్యక్షులు సిద్ధ సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు ఉపాధ్యక్షులు చెలికాని చెల్లారావు ప్రముఖ నాయకులు రౌతు రామ్మూర్తి చిన్న వయసు నుండి కర్ణాటక సంగీతం నేర్చుకోవడం అందులో ప్రతిభ సాధించడం ప్రశంసనీయమని అందుకు సహకరించి ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు.

## భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

**రామభద్రపురం, జూలై 6, ప్రభాతవార్త:** మండలం పరిధిలో గల కోటశిర్లం గ్రామం కాపురస్తుడు, తన భర్త బొప్పడాల ప్రభాకర్ (34)గత నెల ఇల్లు విడిచి వెళ్లిపోయినట్లు ఇవాల్టికీ ఇంటికి రాలేదని ఆయన భార్య బొప్పడాల కుమారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిందని ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## 'బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలతో పంటల అధిగ దిగుబడి"

**పాచిపెంట, జూలై 6, ప్రభాతవార్త:** బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలను నారు పోసుకుంటే భూమి ద్వారా వ్యాపించే విత్తనం ద్వారా వ్యాపించే శిలీంద్రాల నుండి తెగుళ్ల నుండి పంటకు రక్షణ కలుగుతుందనిఏపీ సిఎన్ ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం శ్రావణ్ కుమార్ అన్నారు . మండలంలో ఆదివారం పాంచాలి గ్రామంలో సామూహిక విత్తన శుద్ధి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజామృతంతో విత్తనాలను శుద్ధి చేయడం వలన తెగుళ్ళ నుండి రక్షణ పొందడమే కాకుండా విత్తన మొలక శాతం కూడా పెరుగుతుందని తెలిపారు. 100 లీటర్ల నీటికి ఐదు లీటర్ల ఆవు మూత్రం కలిపి దానిలో 10 కేజీల ఆవు పేడను ఒక గుడ్డ సంచిలో మునిగి ఉండేటట్లు ఒక రోజంతా ఉంచి మరుసటి రోజు ఆ ద్రావణానికి 250 గ్రాముల సున్నం కలిపి సరిపడినంత విత్తనానికి పిచికారీ చేసుకుంటూ ద్రావణాన్ని బాగా పట్టించి రెండు గంటలు ఆరబెట్టిన తర్వాత నారు పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ యుగంధర్ మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా తయారయ్యే బీజామృతం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని కేవలం 10 నిమిషాల శ్రమతో మన పంటలను రక్షించుకోవచ్చు అని కాబట్టి రైతులందరూ ఈ విధానాన్ని తప్పక పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. .ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ వైకాపా విభాగపు సంయుక్త కార్యదర్శిగా శ్రీరాములు నాయుడు

**గరివిడి, జూలై 6, ప్రభాతవార్త:** వైకాపా రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగపు కార్యదర్శి గా గరివిడి మండలం కాపు శంభాము గ్రామానికి చెందిన సీనియర్ వైకాపా నాయకులు లెంక శ్రీరాములు నాయుడు నియామకం అయ్యారు. ఈ మేరకు వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండి



నియామకం ఉత్తర్వులు జారీ అయ్యాయి.వైఎస్సార్ పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిటీ లో తనకు జాయింట్ సెక్రటరీ గా నియమించడం పట్ల వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కి శ్రీరాములు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. కాగా వైకాపా పంచాయతీ రాజ్ రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించడం పట్ల లెంక శ్రీరాములునాయుడు కి పలువురు గరివిడి మండల నాయకులు హర్షం వ్యక్తం చేసి,శుభాకాంక్షలు తెలిపారు/

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

**గజపతినగరం,జూలై 6, ప్రభాతవార్త:** జనసంఘ పార్టీ వ్యవస్థాపకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేటితోటి భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కె తౌడు ఇంటివద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, శ్యాం ప్రసాద్ ముఖర్జీ గొప్ప దేశ భక్తుడు అన్నారు. ఆక్రమిత కాశ్మీర్ కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## 'శ్యాంప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం'

**గజపతినగరం, జూలై 6, ప్రభాతవార్త:** డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు రెడ్డి పావని అన్నారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు స్వగృహంలో ఆదివారం శ్యాం పసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ,శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏడుకొండలు ,డి. దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జూనోసిస్ డే

**బలిజిపేట,జూలై 6,ప్రభాతవార్త:** మండలంలో గల పశు వైద్య కేంద్రాలలో 60 పెంపుడు కుక్కలకు పిచ్చి కుక్క వ్యాధి (రేబిస్ )రాకుండా నివారణకు ఉచితంగా టీకాలు వేశారు. మనుషుల నుండి పశు



పక్ష్యాదుల కు, పశు పక్ష్యాదుల నుండి మనుషులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పశువైద్యాధికారి గణేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## 'బొత్స' వ్యాఖ్యలు హాస్యాస్పదం: కిమిడి నాగార్జున

**చీపురుపల్లి,జూలై 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని విజయనగరం జిల్లా తెదేపా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎన్నికలు హామీలు అమలు చేయడం



లేదని బొత్స అనడం సిగ్గుచేటని అన్నారు. వైకాపా నాయకులు గ్రామాల్లోకి వెళ్తే అక్కడి ప్రజలే నిజాలేమిటో చెబుతారని సూచించారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులందరి బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమయ్యాయని.. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ వస్తున్నాయని ఆయన అన్నారు. దీపం 2 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు వస్తున్నాయని.. వాటికి సంబంధించిన డబ్బులు మహిళల ఖాతాలోనే నేరుగా జమ చేస్తున్నట్లు చెబుతారని ఆయన తెలిపారు. రైతులకు వద్దకు వెళ్లండి.. తెదేపా అధికారంలోకి రాగానే, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి తమ ఆస్తులకు రక్షణ కల్పించారని ఆనందంగా చెబుతారని అన్నారు. పట్టణాల్లోకి వెళ్తే.. వైకాపా హయాంలో ఆగిపోయిన అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం రాగానే ప్రారంభించి రూ.5 కే పేదవాడి కడుపు నింపుతున్నారని సంతోషంగా చెబుతారన్నారని అన్నారు.. వైకాపా వారు చేసిందేమీ లేక, ఏదో నెపంతో మళ్లీ ప్రజల వద్దకు వెళ్లిమోసగించాలని చూస్తున్నారని విమర్శించారు. "మీరు విమర్శలు చేసుకుంటూ వెళ్లండి. మేము అభివృద్ధి చేసుకుంటూ వెళ్తాం. మాకు వేరే భయం, ప్రచారం అవసరం లేదు. మీరే మాకు ప్రచార సాధకులు. మీరు ప్రజల వద్దకు వెళ్తే.. వారే తగు రీతిలో బదులిస్తారు" అని నాగార్జున అన్నారు.

## ఆగస్టు 17న 108 వృద్ధ దంపతులకు సామూహిక కనకాభిషేకం

**గరివిడి, జూలై 6, ప్రభాతవార్త:** వివాహమై 50 ఏళ్ళు పూర్తి చేసుకున్న ఆర్య వైశ్య వృద్ధదంపతులకు ఈ ఏడాది ఆగస్టు 17 న తిరుపతిలో తిరుపతి శ్రీ వాసవి ఆర్యవైశ్య సేవా సమాజం ఆధ్వర్యంలో సామూహిక కనకాభిషేకం జరుగుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు వివిఎస్ఎస్ఎన్ గుప్తా తెలిపారు. 108 మంది వృద్ధ దంపతులకు నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే ఔత్సాహిక దంపతులు ఈ నెల 20 వ తేదీ లోపు తమ దరఖాస్తులను తిరుపతి ఆర్యవైశ్య సంఘం చిరునామా కి పంపించాలని తెలిపారు. అలాగే మరింత సమాచారం కోసం 9247866246 నెంబర్ కి సంప్రదించాలని గుప్తా కోరారు.మానస సరోవరం గంగా,గోదావరి, కృష్ణ,కావేరి, యమునా,సరస్వతి తదితర జీవనదుల జలాలు తో వాసవి మాత ,గోమాత పూజ , వైదిక పురోహితులు తోపూజలు చేసి, సత్కరించనున్నామని ఆయన పేర్కొన్నారు.



## ఇంకెంత కాలం ఈ నిరసనలు... !

**శృంగవరపుకోట, జూలై 6, ప్రభాతవార్త:** సమస్యలు పరిష్కరించాలని ఇంకెంత కాలం ధర్నా నిరసనలు తెలియజేస్తామని జిందాల్ భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తంచేశారు.ఆదివారం మండలంలోని బొడ్డవరలో జిందాల్ భూనిర్వాసితులు జాతిపిత మహాత్మాగాంధీ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పలువురు రైతులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 18ఏళ్ళు కిందట బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేస్తామని జిందాల్ యాజమాన్యం మమ్మల్ని మోసం చేసిందని దౌర్జన్యంగా వేలాది ఎకరాల మాభూములను లాక్కొందని ఇప్పుడు పరిశ్రమను ఏర్పాటు చేయకుండా మాభూముల్లో జిందాల్ సంస్థ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు.మాసమస్యలను పరిష్కారించకుండా జిందాల్ యాజమాన్యం ప్రభుత్వంతో చేతులు కలిపి మాభూముల్లో ఇప్పుడు ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోందని ఇది ఎంత వరకు న్యాయమన్నారు.సమస్యలు పరిష్కరించాలని శాంతి యుతంగా నిరసనలు తెలుపుతుంటే పోలీసు బలగాలు పెట్టి ధర్నా నిరసన ప్రదర్శనలు అడ్డుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం గానీ జిందాల్ యాజమాన్యం గానీ మాసమస్యలు పరిష్కారించేవరకు నిరంతరం నిరసనలు కొనసాగిస్తామని రైతులు ముక్తకంఠంతో తెలిపారు.ఈకార్యక్రమంలో బొడ్డవర,అమ్మపాలెం,ముషిడిపల్లి గ్రామాలకు చెందిన పలువురు భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రివలస బస్‌స్టాప్ నిర్మాణానికికి నిధులు మంజూరు చేయండి సారూ..

**పాచిపెంట, జూలై 6, ప్రభాతవార్త:** పాచిపెంట మండలంలో గల కర్రివలస గ్రామం బస్ స్టాప్ జంక్షన్ లో ప్రయాణికులు నిరీక్షించడానికి బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు వద్ద ప్రయాణికులుపలు ఇబ్బందులకు గురయ్యారు. నిత్యము అనేక అవసరాల



నిమిత్తము కర్రివలస గ్రామం నుండి మండల కేంద్రానికి పాచిపెంట, ఇతర అవసరాలకు సాలూరు బొబ్బిలి ఇతర పట్నాలకు వెళ్లేందుకు జంక్షన్కు గ్రామస్తులు వచ్చి వర్షాకాలంలో తడుస్తూ ఎండాకాలంలో ఎండకు ప్రయాణికులు నిరీక్షించవలసి వస్తుందని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కర్రివలస బస్సు స్టాప్ వద్ద బస్సు సెంటర్ నిర్మాణపు నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

## 'కూటమి' ప్రభుత్వంతో ప్రజాసంక్షేమం : టిడిపి నేతలు

**కురుపాం, జూలై 6, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంతోటే అభివృద్ధి సాధ్యమవుతుందని అడహాక్ కమిటీ కన్వీనర్ కె వి కొండయ్య అన్నారు. ఆదివారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం ఆడహాక్ కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు . కూటమి ప్రభుత్వం పనితీరుపై



గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, కర్రి శ్రీను,త్రిపుర , రామక్రిష్ణ, నాగరాజు , సాయి,నగేష్, త్రినాథ, మురళి, గంగులు, మిన్న, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబు కృషి

**గజపతినగరం, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన మండలంలోని సీతారాంపురం, పిడిసిల, డోలపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, వైకుంఠం ప్రదీప్ కుమార్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బొబ్బిలి 5వ వార్డులో 'సుపరిపాలనలో తొలి అడుగు'

**బొబ్బిలి, జూలై 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బొబ్బిలి పట్టణం, 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. ంగారావు (బేబీ నాయన) వివరించారు. అనంతరం, బొబ్బిలి పట్టణం 3వ వార్డులో



తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన పిట్టా రమేష్ ఇటీవల అకాల మరణం చెందిన కారణంగా, ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ5,00,000/ల చెక్కును ఎమ్మెల్యే బేబీనాయన అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, వార్డు కౌన్సిలర్, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ తప్పనిసరి'

**వేపాడ, జూలై 6, ప్రభాతవార్త:** పెంపుడు జంతువులు, శునకాలకు రేబిస్ వ్యాధి రాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని మండల పశువైద్యాధికారిణి కె.గాయత్రి కోరారు. ప్రపంచ జూనోసిన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పశు వైద్య కేంద్రంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా యాంటీ



రాబిస్ వ్యాక్సిన్ అందిస్తున్నందున పెంపకం దారులంతా వారి కుక్కలకు వేంచుకోవాలని సూచించారు. .కుక్కల పెంపకం పట్ల వారికి పలు సూచనలు సలహాలు అందించారు. ఏ హెచ్ ఏ లు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## సాలూరులో రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ

**సాలూరు, జూలై 6, ప్రభాతవార్త:** సాలూరు పట్టణ ఆర్యవైశ్య ధర్మశాలలో ఆదివారం ఉదయం రాష్ట్రస్థాయి ఆంధ్ర చెస్ అసోసి యేషన్ పదివేక్షణలో కేవివి శర్మ ఆధ్వర్యంలో చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. అందులో భాగంగా 16 ఏళ్ల లోపు 80 మంది బాల బాలికలు ర్యాంకింగ్ చదరంగం పోటీలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త మండవిల్లి. వెంకటేశ్వరరావు అలాగే టీడీపీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది చిట్టీ చేతులు మీదు గా గెలుపొందిన



క్రీడాకారులకు మెడల్స్ షీల్డ్ బహుమతి తో సత్కరించారు. రాష్ట్ర చెస్ అధ్యక్షు లు ఎ.సురేష్, కార్యదర్శిజగదీశ్వరరావు,మార్టిన్ లూథర్,కందాల శ్రీనివాసరావు, తిరుమలేశ్వర్రావు,గణేష్ నాయుడు విజయవంతంగా నిర్వ హించారు. మాస్టారు మెయిద కృష్ణ, కోడూరు సాయి శ్రీనివాస్, విశ్వనాథ రామానుదాస్ ఇంకా బాల బాలికల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాధుని బహుదా యాత్ర

**లక్కవరపు కోట, జూలై 6, ప్రభాతవార్త:** మండలం లో శ్రీ సీతా రామాలయం ప్రాంగణంలో 9 రోజులు పాటు పూజలు అందుకున్న జగన్నాధుడు తిరుగు ప్రయాణం యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ గ్రామ పెద్దలు సంగం గోవింద శ్రీ నాదు పెదబాబు జామి అప్పలరాజు ఇటుకుల శ్రీను తదితరులు రదయాత్ర పాల్గొన్నారు యువత , మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని మేళ తాలాల మధ్య కోలాట ఆటలతో ఊరేగింపు నిర్వహించారు శ్రీ హరి శర్మ మాట్లాడుతు స్వామి వారు తన తల్లి అయినా గుండిచా దేవి ఆలయం లో 7 రోజులు సేద తీరి తిరిగి పూరి కి రథం పై దశమి రోజున బయలు దేరుతారని దీనినే బహుదా యాత్ర అని కూడా పిలుస్తారని అన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీరఘట్టం, జూలై 6, ప్రభాతవార్త:** జగన్నాథ స్వామి రథయాత్రలో భాగంగా పాలకొండ విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విజయ ఆసుపత్రి చైర్మన్ దూబ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి




విచ్చేసిన రోగులకు వైద్యులు చికిత్సలు అందించడంతోపాటు, ఉచితంగా వారికి అవసరమైన మందులను కూడా సరపరా చేశారు. ఆసుపత్రి చైర్మన్ పద్మావతి మాట్లాడుతూ పాలకొండ సీనియర్ టిడిపి నేత పల్లా కొండలరావు కోరిక మేరకు యాత్రకు పచ్చిన భక్తులకు ఉచిత వైద్యాన్ని అందించడం జరిగిందని అన్నారు.

7-7pg10exCR.qxd OK:7-7pg10exCR.qxd 1/1/02 6:12 AM Page 1



# రోహిత్, కోహ్లీ మ్యాచ్ పెండింగ్

## భారత్, బంగ్లా సిరీస్ వాయిదా
## భద్రతా కారణాల రీత్యా నిర్ణయం




**న్యూఢిల్లీ:** హిట్ మ్యాన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఆడాల్సిన మ్యాచ్‌లు పెండింగ్‌లో పడ్డాయి. దీంతో వీరు మళ్లీ క్రికెట్ గ్రౌండ్‌లోకి అడుగు పెట్టడానికి మరి కొన్ని రోజులు వేచి ఉండాల్సిందే. బంగ్లాదేశ్, భారత్ మధ్య ఆగస్టులో జరగాల్సిన వైట్‌బాల్ సిరీస్ వాయిదా పడింది. సిరీస్ ను వాయిదా వేయడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు, భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఈ వాయిదా నిర్ణయాన్ని తీసుకున్నాయి. షెడ్యూల్ ప్రకారం భారత్, బంగ్లాదేశ్ రెండు జట్ల మధ్య సిరీస్ ఆగస్టులో జరగాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో వచ్చే ఏడాది సెప్టెంబర్ కు వాయిదా వేశాయి. బంగ్లాదేశ్ టూర్ లో భారత్ 3 వన్డే మ్యాచ్‌లు, 3 టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుండి 31 వరకు చిట్టగాంగ్, ఢాకాలో ఈ సిరీస్ లు జరగాల్సి ఉంది. అయితే సిరీస్ ను వాయిదా వేస్తూ ఇరు దేశాల క్రికెట్ బోర్డులు ఒక అంగీకారానికి వచ్చాయి. అంతర్జాతీయ క్రికెట్ కమిట్ మెంట్స్, రెండు జట్ల షెడ్యూల్ సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, రెండు బోర్డుల మధ్య చర్చల అనంతరం వాయిదా నిర్ణయం తీసుకున్నామని భారత్ క్రికెట్ బోర్డు తాజాగా తెలిపింది. పర్యటనకు సంబంధించి సవరించిన తేదీలు, మ్యాచ్‌లను త్వరలోనే ప్రకటిస్తామంది. షెడ్యూల్ ప్రకారం భారత జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ వెళ్లాల్సి ఉంది. అయితే, బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ అశాంతి కారణంగా ఈ సిరీస్ వాయిదా పడినట్టు తెలుస్తుంది. భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో ఈ పర్యటనకు భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో సిరీస్‌ను ఇరు జట్ల బోర్డులు వాయిదా వేసినట్టు అధికారికంగా ప్రకటించాయి. ఈ సిరీస్ కొత్త షెడ్యూల్‌ను తగిన సమయంలో ప్రకటించనుంది. కాగా భారత్, బంగ్లా సిరీస్ వాయిదా పడటంతో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ క్రికెట్ గ్రౌండ్ లోకి రావడం మరింత ఆలస్యం కానుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. ఈ దిగ్గజ బ్యాటర్లు ఇద్దరూ ఒకేసారి టీ20లకు, టెస్టులకు రిటైర్ మెంట్ ప్రకటించేశారు. దీంతో వీరిద్దరినీ ఎప్పుడెప్పుడు వన్డేల్లో చూస్తామా అని అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ సిరీస్ రద్దు కావడంతో వారు కొంత నిరాశ చెందారు.



## వింబుల్డన్ పురుషుల డబుల్స్‌లో
# రిత్విక్, బాలాజీ నిష్క్రమణ
### భారత్ ఆశలు సజీవంగా ఉంచిన భాంబ్రీ

**న్యూఢిల్లీ:** వింబుల్డన్ టోర్నమెంట్‌లో భాగంగా పురుషుల డబుల్స్‌లో ప్లేయర్లు బొల్లేపల్లి రిత్విక్, ఎన్ శ్రీరామ్ బాలాజీ నిష్క్రమించగా, యుకీ భాంబ్రీ దూసుకుపోతున్నాడు. పురుషుల డబుల్స్ రౌండ్ ఆఫ్ 16లోకి ప్రవేశించడం ద్వారా యుకీ భాంబ్రీ 2025 వింబుల్డన్‌లో భారత ఆశలను సజీవంగా ఉంచుకున్నాడు. అమెరికన్ రాబర్ట్ గాల్లోవేతో కలిసి, భాంబ్రీ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ జంట పోర్చుగల్‌కు చెందిన నునో బోర్జెస్ మరియు అమెరికాకు చెందిన మార్కోస్ గిరోన్‌ను 6–3, 7–6(8) తేడాతో వరుస సెట్లలో ఓడించారు. ఆత్మవిశ్వాసంతో కూడిన నెట్ ప్లే మరియు దృఢమైన సర్వింగ్‌తో, భాంబ్రీ–గాల్లోవే రెండవ సెట్ టైబ్రేక్‌లో తమ పట్టును నిలుపుకుని మూడవ రౌండ్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకున్నారు. ఇంతలో, రిత్విక్–బాలాజీ ఇద్దరూ పురుషుల డబుల్స్ ఈవెంట్ యొక్క రెండవ రౌండ్లో ఉత్సాహంగా ప్రయత్నించినప్పటికీ ఓడిపోయారు. కోర్టు 6లో, బొల్లిపల్లి మరియు కొలంబియాకు చెందిన నికోలస్ బారియంటోస్ బ్రిటిష్ జంట జో సాలిస్‌బరీ మరియు నీల్ స్కుప్స్కిలను గరిష్ట స్థాయికి నెట్టి, రెండు సెట్ల హోరాహోరీ పోరులో 4–6, 6–7 (79) తేడాతో ఓడిపోయారు. రెండో సెట్ టైబ్రేక్ లో ఇండోకొలంబియన్ ద్వయం తీవ్రంగా పోరాడింది, సెట్ పాయింట్లను కూడా కలిగి ఉంది, కానీ మాజీ గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌లైన అనుభవజ్ఞులైన బ్రిటిష్ జట్టు కీలక సమయాల్లో తమ ధైర్యాన్ని నిలుపుకుని వరుస సెట్లలో విజయం సాధించింది. ఇంతలో, కోర్ట్ 14లో, బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా 4–6, 4–6 తేడాతో నాల్గవ సీడ్ అర్జెంటీనాకు చెందిన హురాసియో జెబాలోస్, స్పెయిన్‌కు చెందిన మార్సెల్ గ్రానోల్లర్స్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో భారత జోడీ యుకీ భాంబ్రీ మరియు చైనా జోడీ జియాంగ్ జిన్యు రౌండ్‌కు చేరుకున్నారు.

## మహిళల ఆసియా కప్ డూ ఆర్ డై పోరులో
# సంగీత సంచలనం




**న్యూఢిల్లీ:** చారిత్రాత్మక ఎఫ్‌సి మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో బ్రేస్ ఇండియా సంగీతా బాస్ఫోర్ అర్హత సాధించింది. భారత్ మహిళల ఫుట్‌బాల్ భవిష్యత్తును పునర్నిర్మించగల ఉత్కంఠభరితమైన విజయంలో సంగీతా రెండు గోల్స్ చేసింది. భారత మహిళా ఫుట్‌బాల్ జట్టు థాయిలాండ్‌ను డూ ఆర్ డై పోరులో 2–1 తేడాతో ఓడించి, క్వాలిఫయర్స్ మార్గంలో తొలిసారిగా మహిళల ఆసియా కప్ 2026కి అర్హత సాధించడంతో భారత ఫుట్‌బాల్‌లో ఒక మైలురాయి ఆవిష్కృతమైంది. సంగీతా బాస్ఫోర్ అద్భుతమైన బ్రేస్ గోల్స్ సాధించి బ్లూ టైగ్రెస్‌లను చరిత్రలో అత్యంత ముఖ్యమైన విజయాలలో ఒకదానికి తీసుకెళ్లింది. ఇంతకు ముందు ఎప్పుడూ థాయిలాండ్‌ను ఓడించని మరియు గతంలో ఖండాంతర ప్రదర్శనలో ఆతిథ్య లేదా ఆహ్వానితులుగా మాత్రమే పాల్గొన్న జట్టుకు, ఈ విజయం ఒక మలుపు తిరిగినట్లయింది. దీంతో భారత్ ఫుట్‌బాల్‌లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. జిరాపోర్న్ మోంగ్‌కోల్దీ మరియు సావోలక్ పెంగ్‌గం ఇద్దరూ భారత గోల్ కీపర్ ఎలాంగ్‌బామ్ పాంథోయ్‌ను పరీక్షి ంచడంతో, థాయిలాండ్‌కు తొలి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. కానీ భారత రక్షణ బలంగా ఉంది. ఆ తర్వాత, 29వ నిమిషంలో సంగీతా బాస్ఫోర్ థాయ్ బాక్స్ వెలుపల బంతిని సేకరించి, అద్భుతమైన షాట్ భారతదేశానికి 1–0 ఆధిక్యాన్ని ఇచ్చింది. థాయ్ గోల్ కీపర్ మరియు డిఫెండర్ కాంజనపోర్న్ సేంఖున్ చేసిన డ్రైవ్ సైడ్ నెట్‌ను తాకడంతో థాయిలాండ్ కూడా ఆధిక్యాన్ని సాధించింది. విరామ సమయానికి, స్కోరు 1–0తో కొనసాగింది. రెండవ అర్ధభాగం అధిక తీవ్రతతో ప్రారంభమైంది. 50వ నిమిషంలో, థాయిలాండ్ మిడ్‌ఫీల్డర్ చట్చవాన్ రోడ్‌థాంగ్ లాంగ్‌రేంజ్ భారత నెట్‌లోకి దూసుకెళ్లి స్కోరును 1–1తో సమం చేసింది. కొన్ని క్షణాల్లో థాయిలాండ్ ఆటను దాదాపుగా మలుపు తిప్పింది పాంథోయ్ అద్భుతంగా సేవ్ చేసి ముఖ్యమైన సమయంలో అండగా నిలిచాడు. కానీ జోరు మారుతున్నట్లు అనిపించగానే, భారతదేశం మళ్ళీ దెబ్బకొట్టింది. 68వ నిమిషంలో, నిర్మలా దేవి బాక్స్‌లోకి ఒక పదునైన కార్నర్‌ను అందించింది, మరియు సంగీతా బాస్ఫోర్ అత్యధికంగా లేచి రాత్రి తన రెండవ గోల్‌ను గోల్‌గా మార్చడంతో భారత్ ఆధిక్యంలోకి వచ్చింది.



## వరల్డ్ బాక్సింగ్ కప్‌లో..
# ఫైనల్‌కు హితేష్

**న్యూఢిల్లీ:** వరుసగా రెండో ప్రపంచ కప్ ఫైనల్‌కు భారత్ బాక్సర్ హితేష్ గులియా దూసుకెళ్లాడు. ఫలితంగా ప్రపంచ బాక్సింగ్ కప్–2025లో భారత్ ఖాతాలో 11 పతకాలు ఖాయమయ్యాయి. కిస్తాన్‌లోని అస్తానాలో జరిగిన ప్రపంచ బాక్సింగ్ కప్‌లో హితేష్ గులియా వరుసగా రెండోసారి ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఇప్పటికే మీనాక్షి (మహిళల 48 కిలోలు), సాక్షి (మహిళల 54 కిలోలు), పూజా రాణి (మహిళల 80 కిలోలు), జుగ్నూ (పురుషుల 85 కిలోలు) వారి వారి వెయిట్ కేటగిరీలలో ఫైనల్స్‌కు చేరుకున్న తర్వాత, హితేష్ (70 కిలోలు) తో పాటు, భారత బాక్సింగ్ బృందం కనీసం ఆరు స్వర్ణ పతకాల కోసం పోటీపడుతోంది. అభినాష్ జామ్వాల్ (పురుషుల 65 కిలోలు) ఫైనల్‌కు చేరుకునే ప్రయత్నంలో ఉండటంతో, అస్తానా నుండి భారత్‌కు 11 పతకాలు ఖాయం అయ్యాయి. 48 కిలోల సెమీఫైనల్లో టర్కీకి చెందిన నర్సెలెన్ యాల్గెట్టెకిన్‌ను 5–0 తేడాతో ఓడించి మీనాక్షి దూకుడు ప్రదర్శనతో భారత జట్టును ప్రారంభించింది. ఆ తర్వాత సాక్షి తన ప్రతిభను ప్రదర్శించింది. మరియు 54 కిలోల వెయిట్ కేటగిరీలో అదే తేడాతో ఫైనల్‌కు చేరుకుంది. ఫ్రాన్స్‌కు చెందిన మకాన్ ట్రోర్‌తో జరిగిన మొదటి రౌండ్ తర్వాత బ్రెజిల్ లెగ్ స్వర్ణ పతక విజేత హితేష్ గులియా ఇబ్బందుల్లో ఉన్నట్లు కనిపించాడు. ఆ తర్వాత ఒలింపియన్ పూజా రాణి 80 కిలోల విభాగంలో టర్కీకి చెందిన ఎలిఫ్ గునేరిని ఓడించి 3–2 తీర్పుతో ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు 80+ విభాగంలో నుపుర్ ఇప్పటికే తన ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది, దీనితో ఫైనల్స్‌లో నలుగురు భారత మహిళా బాక్సర్లు ఉన్నారు. సంజు (60 కిలోలు) కూడా సెమీఫైనలిస్ట్‌గా నిలిచింది. ఇంగ్లాండ్‌కు చెందిన టీగన్ స్కాట్‌ను జుగ్నూ 50 తేడాతో ఓడించాడు.

# కెనడా ఓపెన్‌లో శ్రీకాంత్ ఔట్

**న్యూఢిల్లీ:** కెనడా ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్ నుండి భారత్ ప్లేయర్ కిదాంబి శ్రీకాంత్ అనూహ్యంగా నిష్క్రమించాడు. పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్ తొలి గేమ్‌లో విజయం సాధించినప్పటికీ, మాజీ ప్రపంచ నంబర్ 1 జపాన్‌కు చెందిన మూడో సీడ్ కెంటా నిషిమోటో చేతిలో పరాజయం చెందాడు. ఈ టోర్నమెంట్‌లో నిషిమోట్‌తో జరిగిన మ్యాచ్‌లో 21–19, 14–21, 18–21 తేడాతో ఓడిపోయాడు. శ్రీకాంత్ తొలి గేమ్‌లో 5–8తో వెనుకబడి, పోటీకి అత్యుత్తమ ఆరంభాలు ఇవ్వలేదు. నిషిమోటో మొదటి గేమ్‌లో ఎక్కువ భాగం షాట్‌లకు ప్రాధాన్యత నిస్తూ రావడంతో 18–16తో ఆధిక్యంలో ఉన్నాడు. అయితే, ఎదురుదాడి చేసిన తరువాత ఆరు పాయింట్లలో ఐదు పాయింట్లను గెలుచుకుని జపాన్ షట్లర్‌ను ఆశ్చర్యపరిచాడు. యువ శంకర్ ముత్తుసామి తన కోచింగ్ కార్నర్‌లో ఉండగా 21–19తో కఠినమైన పోరాట ప్రారంభ గేమ్‌ను గెలుచుకున్నాడు. నిషిమోటో సులభంగా విజయం సాధించే పరిస్థితి ఎదురుకావడంతో శ్రీకాంత్ 2–7తో వెనుకబడ్డాడు. అయినా శ్రీకాంత్ నిరంతరం శ్రమిస్తూ 16–14 ఆధిక్యాన్ని తగ్గించగలిగాడు. దీంతో చివరి తొమ్మిది పాయింట్లలో ఏడింటిని గెలుచుకుని నిషిమోటో ఫైనల్‌కు చేరాడు.

# పసిడి కొనుగోలులో జాగ్రత్తలు మస్ట్..

**ముంబై, జులై 6:** భారతదేశంలో మొత్తం బంగారం డిమాండ్ 2024లో 802.8 టన్నులకు పెరిగింది. 2023లో 761 టన్నుల ఉంటే ఐదు శాతం పెరిగింది. బలమైన ఆభరణాల కొనుగోళ్లతో పాటు బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడి ఆసక్తి పెరుగుదల వల్ల ఈ స్థాయి కొనుగోళ్లు సాధ్యమయ్యాయి. అయితే చాలా మంది భారతీయులు సాంస్కృతిక బంగారం కొనుగోలును మంచి ఆర్థిక పెట్టుబడి అని భావిస్తారని నిపుణులు చెబుతున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో ముఖ్యంగా



వివాహాలు, పండుగల చుట్టూ బంగారం ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉంటుంది. అయితే బంగారం విలువను కలిగి ఉన్నప్పటికీ అది ఇతర ఆస్తుల మాదిరిగా రాబడిని ఇవ్వదని నిపుణులు పేర్కొన్నారు. డివిడెండ్ చెల్లించే స్టాక్‌లు, అద్దె సంపాదించే ఆస్తి లేదా వడ్డీని ఉత్పత్తి చేసే బాండ్ల మాదిరిగా కాకుండా బంగారం లాకర్‌లో ఉంటుందని వివరిస్తున్నారు.
ప్రజలు బంగారంలో తమ డబ్బులో 2030 శాతం వెంటనే మేకింగ్ ఛార్జీల వల్ల నష్టపోతున్నారని పెద్దగా పట్టించుకోరని నిపుణులు చెబుతున్నారు. మీరు ఆభరణాలను పెట్టుబడిగా భావించి కొనుగోలు చేస్తుంటే మీరు నష్టంతో ప్రారంభిస్తున్నారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని కోరుతు న్నారు. అలాగే ద్రవ్యతతో పాటు భద్రత కూడా ప్రధాన సమస్యగా మారుతుందని చెబుతున్నారు. స్వచ్ఛత తనిఖీలు, డీలర్ కోతల కారణంగా భౌతిక బంగారాన్ని నగదుగా మార్చడం కష్టం కావచ్చని చెబుతు న్నారు. కాబట్టి బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి గోల్డ్ ఈటీఎఫ్‌లు మంచి ఎంపికగా అని సూచిస్తున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌లు నిల్వ ఇబ్బందులతో పాటు ఛార్జీలు లేకుండా మీకు మంచి ధరను అంది స్తాయని సూచిస్తున్నారు. బంగారం అనేది మీ పెట్టు బడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావాలి కానీ మొత్తం ప్రణాళికలో భాగం కాకూడ దని సూచిస్తున్నారు. ఈక్విటీ లు, మ్యూచువల్ ఫండ్‌లు, ఎన్‌పీఎస్ వంటి పదవీ విరమణ పథకాలు మీ డబ్బు వృద్ధి చెందడానికి సహాయ పడతాయని కాబట్టి ఆ రంగంలో కూడా పెట్టుబడులను వైవిధ్యపర్చాలని సూచిస్తున్నారు. అయితే క్యూ1 చివరి రోజున బంగారం ధరలు బాగా పెరిగాయి. ఎంసీఎక్స్‌లో 10 గ్రాములకు రూ.550 పెరిగి రూ.96,014కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లు, భారతీయ ఈక్విటీల్లో క్షీ ణత తర్వాత ధర పుంజుకుంది. సెన్సెక్స్, నిఫ్టీ 121 పడిపోతే పెట్టుబడిదారులు వెంటనే బంగారం వైపు మొగ్గు చూపుతూ ఉంటారు. కాబట్టి బంగారం ధర విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పెట్రోల్ బంకుల్లో మోసాలెన్నో..

**న్యూఢిల్లీ, జులై 6:** పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల సామాన్యులకు పెను భారంగా మారాయి. భారీగా పెరిగిన ధరలతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ధరలతో ఒకవైపు జేబులు గుల్ల చేసుకుంటుంటే.. మరోవైపు కొన్ని పెట్రోల్ బంకుల వాళ్లు చేసే మోసాలకు కూడా బలవుతున్నారు. షార్ట్ ఫ్యూయలింగ్ అనేది ఒక సాధారణ మోసపూరిత పద్ధతి, ఇది కస్టమర్లు అప్రమత్తంగా లేకుంటే సులభంగా చేయవచ్చు. కస్టమర్ తమ వాహనానికి కొంత మొత్తానికి ఇంధనం నింపాలనుకున్నప్పుడు ఇది జరుగుతుంది. కానీ



ఇంధన కేంద్రంలోని అటెండెంట్ మీటర్‌ను రీసెట్ చేయనప్పుడు మీరు పూర్తి మొత్తాన్ని చెల్లించి తక్కువ ఇంధనాన్ని పొందుతారు. ఉదాహరణకు – మీరు రూ.1,000పెట్రోల్ కొట్టమన్నప్పుడు.. అటెండెంట్ మీటర్‌ను సున్నాకి రీసెట్ చేయకుండా ఇప్పటికే 200 వద్ద ఉన్నదాన్ని కొనసాగిస్తూ మీకు పెట్రోల్ కొట్టేశాడు. రూ.1000 నంబర్ రాగానే పెట్రోల్ కొట్టేయడం ఆపేస్తాడు. మీరు రూ.1000 ఇచ్చేసి వెళ్లి పోతారు. కానీ, నిజానికి అతను మీ వాహనంలో కేవలం రూ.800 పెట్రోల్ మాత్రమే నింపాడు. మిగతా రూ.200 అతను మిమ్మల్ని జీరో రీ సెట్ చేయకుండా మోసం చేశాడు. అందుకే కచ్చితంగా రీడింగ్‌పై పెట్రోల్ కొట్టే ముందు జీరో ఉందో లేదో చూసుకోండి. కొన్నిసార్లు ఇంధన పంపిణీ యంత్రాలలో ఎంటర్ చేసిన దాని కంటే తక్కువ పెట్రోల్, డీజిల్ వచ్చేలా ముందే ఎలక్ట్రానిక్ చిప్‌ను అమర్చుతారు. కానీ మీటర్ పూర్తి మొత్తాన్ని చూపుతుంది. 2020లో తెలంగాణలో ఇలాంటి సంఘటన వెలుగులోకి వచ్చాయి. అక్కడ పెట్రోల్ పంపులకు చిప్‌లను ఏర్పాటు చేసి, ప్రతి 1,000 ఎంఎల్ పెట్రోల్/డీజిల్‌కు 970ఎంఎల్ ఇంధనాన్ని పంపిణీ చేస్తున్నారు. పెట్రోల్ పరిమాణం గురించి మీకు అనుమానం ఉంటే, మీరు ఐదులీటర్ల పరిమాణ పరీక్ష కోసం అడగవచ్చు. పెట్రోల్‌పంపులు 5లీటర్ కొలతను కలిగి ఉంటాయి. ఈ రోజుల్లో కొన్ని పెట్రోల్ పంపులు మీ వాహనాన్ని సాధారణఇంధనానికి బదులుగా సింథటిక్ ఆయిల్‌తో నింపే కొత్త ఉపాయాన్ని ఉపయోగించడం ప్రారంభించాయి.

# వాణిజ్యం

# వయో వృద్ధులకు 'ఆధార్' ఉంటే రూ.5లక్షల బీమా

**న్యూఢిల్లీ, జులై 6:** భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ సౌలభ్యాన్ని పెంచే దిశగా ఒక ముఖ్యమైన చర్యలో భాగంగా ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్‌ఆరోగ్య యోజన పథకాన్ని ప్రకటించింది. 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు వారి ఆదాయంతో సంబంధం లేకుండా బీమా పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. సుమారు 4.5 కోట్ల కుటుంబాలకు సమగ్ర ఆరోగ్య కవరేజీని అందించడంతో దాదాపు 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్ల కుటుంబానికి రూ.5 లక్షల ఆరోగ్య బీమా కవర్ ద్వారా ప్రయోజనం పొందవచ్చు. లబ్ధిదారులు ఆయుష్మాన్ భారత్ సీనియర్ సిటిజన్ పథకానికి ప్రత్యేక వెబ్‌సైట్ పోర్టల్, ఆయుష్మాన్ యాప్ ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడీ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్. సీనియర్ సిటిజన్లు ఆయుష్మాన్ కార్డు కోసం అధికారిక జాతీయ ఆరోగ్య అథారిటీ వెబ్‌సైట్ లేదా ఆయుష్మాన్ యాప్ ద్వారా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా ఎన్‌హెచ్‌ఏ బెనిఫిషియరీ పోర్టల్‌ని సందర్శించాలి. మీ ఫోన్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చాను ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. 70 సంవత్సరాల అంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్ల కోసం అని ఉన్న బ్యానర్‌పై క్లిక్ చేయాలి. మీ రాష్ట్రం, జిల్లా, ఆధార్ నంబర్‌ను అందించాలి. కేవైసీ ధ్రువీకరణ కోసం ఆధార్ ఓటీపీను ఉపయోగించాలి. అనంతరం ఇటీవలి ఫోటోను అప్‌లోడ్ చేయాలి. ఆమోదం పొందిన తర్వాత ఆయుష్మాన్ వయ వందన కార్డ్‌ను 15 నిమిషాల్లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొబైల్ అప్లికేషన్ ప్రాసెస్, మీ మొబైల్‌లో ఆయుష్మాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మొబైల్ నంబర్‌ను నమోదు చేసి, క్యాప్చా ఎంటర్ చేసి ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్ సమాచారం, డిక్లరేషన్‌ను అందించాలి. అంటే ఇటీవలి ఫోటోగ్రాఫ్‌ను అప్‌లోడ్ చేయాలి. లబ్ధిదారుడు, కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలి. ఆపై ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. రిజిస్ట్రేషన్ విజయవంతమైన తర్వాత వెంటనే కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసి ఓటీపీ ధ్రువీకరణకు సమ్మతి ఇవ్వాలి.
కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్), మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం (ఈసీహెచ్‌ఎస్) లేదా ఆయుష్మాన్ సీఏపీఎఫ్ వంటి ఇతర ప్రజారోగ్య బీమా పథకాలలో ప్రస్తుతం చేరిన సీనియర్ సిటిజన్లు తమ ప్రస్తుత పథకాన్ని కొనసాగించడాన్ని ఎంచుకోవచ్చు లేదా ఏబీపీఎంజేఏవైకు మారవచ్చు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ లేదా ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ స్కీమ్ పరిధిలోకి వచ్చే సీనియర్ సిటిజన్లు కూడా ఏబీ పీఎంజేఏవై కింద ప్రయోజనాలకు అర్హులు.




# ఎస్‌బిఐ క్రెడిట్ కార్డు హోల్డర్లకు అలర్ట్

**ముంబై, జులై 6:** ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు హోల్డర్స్‌కు ఆ బ్యాంకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. జులై 15, 2025 నుంచి ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన నిబంధనలు మారతాయని స్పష్టం చేసింది. ఈ మార్పులు మీరు మీ బిల్లులు చెల్లించే విధానాలతో పాటు మీరు పొందే ప్రయోజనాలను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం, చాలా మంది కార్డుదారులు ఆలస్య ఛార్జీలను నివారించడానికి వారి బిల్లులో కొద్ది మినిమమ్ డ్యూను చెల్లిస్తున్నారు. అయితే జులై 15 నుంచి కనీస మొత్తం బకాయి (ఎంఏడీ) లెక్కించే విధానం మారుతుంది.




మీ ఎంఏడీలో 100 శాతం జీఎస్టీ, ఈఎంఐ మొత్తాలు,ఛార్జీలు, ఫైనాన్స్ ఛార్జీలు ఏదైనా ఓవర్‌లిమిట్ మొత్తం, మిగిలిన బ్యాలెన్స్‌లో 2 శాతం ఉంటాయి. ఇప్పటి నుంచి మీరు చెల్లించే మొత్తం మొదట జీఎస్టీ, తరువాత ఈఎంఐ, తరువాత ఛార్జీలు, వడ్డీ, చివరగా రిటైల్ షాపింగ్ లేదా నగదు ఉపసంహరణ వంటి మీ ప్రధాన ఖర్చులకు సర్దుబాటు చేస్తారు. కాబట్టి మీరు చెల్లించని ఛార్జీలు లేదా ఫైనాన్స్ ఛార్జీలు ఉంటే, మీ చెల్లింపు మొదట వాటిని క్లియర్ చేస్తుంది. మీరు మొత్తంలో కొంత భాగాన్ని మాత్రమే చెల్లిస్తే మీ ఇతరఖర్చులపై వడ్డీ పెరుగుతూనే ఉంటుంది. అలాగే ఉచిత విమాన ప్రమాద బీమాను తమ కార్డులపై ఆస్వాదించిన కస్టమర్లకు మరో పెద్ద మార్పు వచ్చింది. అనేక ఎస్‌బీఐ క్రెడిట్ కార్డులు గతంలో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉచిత విమాన ప్రమాద బీమా కవర్‌ను అందించేవి.

# అవగాహనతోనే మంచి రాబడి

**ముంబై, జులై 6:** మ్యూచువల్ ఫండ్స్ అనేవి వివిధ పెట్టుబడిదారుల నుంచి డబ్బును సమీకరించి స్టాక్‌లు, బాండ్లు లేదా ఇతర మనీ మార్కెట్ సాధనాలకు సంబంధించిన విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను సృష్టిస్తాయి. ఈ నిధులను ఫండ్ మేనేజర్లు చురుగ్గా లేదా నిష్క్రియాత్మకంగా నిర్వహిస్తారు. వీటిని ట్రేడింగ్ రోజు చివరిలో ఫండ్‌కు సంబంధించిన నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ) అని పిలిచే ధరకు కొనుగోలు చేస్తారు లేదా విక్రయిస్తారు. పెట్టుబడిదారులు మ్యూచువల్ ఫండ్ ద్వారా వారికి కేటాయించిన యూనిట్లను కలిగి ఉంటారు. అంతర్లీన ఆస్తులపై యాజమాన్యం కలిగి ఉండరు. అయితే స్టాక్స్ విషయానికి వచ్చేసరికి దీనిని ఈక్విటీ అని కూడా పిలుస్తారు. అంటే కంపెనీలో ఒక భాగాన్ని సొంతం చేసుకోవడం. ఇవి కంపెనీ ఆదాయాలు, నష్టాలపై దామాషా ప్రకారం మీకు హక్కును ఇస్తాయి. ఒక కంపెనీ బాగా పనిచేస్తే మీ పెట్టుబడి త్వరగా పెరుగుతుంది. కానీ అది పేలవంగా పనిచేస్తే, మీరు డబ్బును కోల్పోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్/స్టాక్స్ ఈ రెండింటి మధ్య నిర్ణయం తీసుకునేటప్పుడు వాటి తేడాలను అర్థం చేసుకోవడంతో పాటు మీ పెట్టుబడి లక్ష్యాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా అవసరం. వైవిధ్యీకరణ. మ్యూచువల్ ఫండ్స్ తక్షణ వైవిధ్యీకరణను అందిస్తాయి. ఎందుకంటే మీరు స్టాక్‌లు, బాండ్‌లు లేదా ఇతర ఆస్తులకు సంబంధించిన వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టవచ్చు. కానీ స్టాక్‌లతో వైవిధ్యీకరణను సాధించడానికి మీరు బహుళ కంపెనీల్లో (సాధారణంగా 1520 స్టాక్‌లు) పెట్టుబడి పెట్టాలి. మ్యూచువల్ ఫండ్లలో రిస్క్ ఉంటుంది. కానీ ఇది నేరుగా స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం కంటే తక్కువ. ఫండ్ల రాబడి పనితీరు, మార్కెట్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. మరోవైపు వ్యక్తిగత స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడంవల్ల ఎక్కువరిస్క్ ఉంటుంది. కానీ అవి అధిక రాబడిని కూడా అందిస్తాయి. ఖర్చు, పన్ను ప్రయోజనాలు మ్యూచువల్ ఫండ్స్ ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈక్విటీలింక్డ్ సేవింగ్స్ స్కీమ్ వంటి కొన్ని నిధులు సెక్షన్ 80 సీ తగ్గింపులకు అర్హత పొందుతాయి. కానీ వ్యక్తిగత స్టాక్స్ హామీ ఇవ్వబడిన రాబడి లేని బహుళ కంపెనీలలో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.